
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:212 హైదరాబాద్, మంగళవారం, 25 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

# సొల్లు మాటలు వద్దు..

## ఆధారాలతో చూపించండి

నిజామాబాద్, ఫిబ్రవరి 24: నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు.

స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు.

"బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలేదు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నాం. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో



కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుంచి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది. వారు రాగానే బొక్కలో వేస్తాం. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. కాగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారు. ఉన్న ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టలేని బోడి పార్టీ ఉప ఎన్నికల్లో తడాఖా చూపిస్తారట. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంలో కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు. మాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

నిజామాబాద్: దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. 9 మాసాల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. భగవంతుడు అందరికీ ఉన్నారన్నారు. బీజేపీ కేంద్ర మంత్రులు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలని మహేష్ కుమార్ కోరారు.

# క్షమించండి.. అందుకే లేటుగా వచ్చా: ప్రధాని మోదీ

భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ (%చీుతీవఅనతీు వీశీఅఱ%) అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ ( రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు.



"10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను" అని మోదీ మాట్లాడారు.

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. "జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయి" అని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# కేసీఆర్‌పై కొండా సురేఖ సెటైరికల్ ట్వీట్





హైదరాబాద్, ఫిబ్రవరి 24: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై పలు వ్యాఖ్యలు చేశారు మంత్రి సురేఖ. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. ఎక్స్ వేదికగా కేసీఆర్‌పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇంతకీ మంత్రి సురేఖ చేసిన కామెంట్స్ ఏంటి.. కేసీఆర్‌పై విసిరిన పంచ్ డైలాగ్స్ ఏంటో చూద్దాం.


దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు మంత్రి సురేఖ. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

# వ్యవసాయరంగానికి ఏఐ దన్ను..

## సత్యనాదెళ్ల వీడియోపై మస్క్ కామెంట్

కృత్రిమ మేధ(ఏఐ)- 21వ శతాబ్దపు సాంకేతిక అద్భుతమని చెప్పొచ్చు. విద్య, వైద్యం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు దోహదం చేస్తోంది. మహారాష్ట్రలో బారామతి రైతులు ఏఐను ఉపయోగించుకొని, మంచి దిగుబడులు సాధించిన వీడియోను





మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల షేర్ చేశారు. "వ్యవసాయ రంగంలో కూడా ఏఐ అద్భుతమైన ప్రభావం చూపిస్తోందని చెప్పేందుకు అద్భుతమైన ఉదాహరణ ఇదే" అని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఏఐ అన్నింటిని మెరుగుపరుస్తుందని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ దీనిపై కామెంట్ చేశారు (%ఆఖ్ఝ చీుసవశ్రీశ్రీఖ-వీబంని).

%రైతులు తమ వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని, ఉత్పాదకతను పెంపొందించుకోవడంలో కృత్రిమ మేధ ఎలా ఉపయోగపడుతుందో ఆ వీడియోలో వివరించారు. ఈ సందర్భంగా బారామతికి చెందిన ఒక రైతు సాధించిన విజయాలను ప్రస్తావించారు. పంట దిగుబడిలో గణనీయమైన మార్పు వచ్చిందని, రసాయనాల వినియోగం తగ్గించడం, తక్కువ నీటిని సమర్థవంతంగా వాడటం వంటి ప్రయోజనాలను ఆ రైతు పొందినట్లు చెప్పారు. ఆ ప్రాంతానికి సంబంధించిన ఉష్ణోగ్రతలు, భూసార సమాచారాన్ని విశ్లేషించి, ఏఐతో సమ్మిళితం చేసి, స్థానిక భాషలోనే సమాచారాన్ని ఇవ్వడం ద్వారా రైతులకు మెరుగైన సమాచారం అందుతుంది.

# తెలంగాణలో మద్యం దుకాణాలు క్లోజ్..

హైదరాబాద్, ఫిబ్రవరి 24: తెలంగాణలోమందు బాబులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది సర్కార్. ఈనెలలో ఏకంగా మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. ఇందుకు ఎమ్మెల్సీ ఎన్నికలే కారణం. రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ప్రచారాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈనెల 27న తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు మరో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని సర్కార్ నిర్ణయించింది.

ఈనెల 25 నుంచి 27 వరకు వైన్ షాప్స్ క్లోజ్ అవుతాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వైన్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా మూసివేయనున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ సిటీ శివారులు మద్యం షాపులు పూర్తి బంద్ అవనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.

కఠిన చర్యలు తప్పవు..తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, అదే




స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ రెండింటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మద్యం షాపులను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో మద్యం షాపులు మూతపడతాయి. యాదాద్రి జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు.బరిలో వీరే..ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతున్న వరంగల్-ఖమ్మం - నల్లగొండ నియోజకవర్గంలో గెలుపు కోసం అభ్యర్థుల్లో పోటాపోటీ నెలకొంది. మొత్తం 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 100 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినప్పటికీ ఉపసంహరణ తర్వాత 56 మంది బరిలో నిలిచారు. అలాగే టీచర్ స్థానంలో 15 మంది పోటీలో ఉన్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## 300 రోజులుగా ఐఎస్ఎస్ లోనే

ఎనిమిది రోజుల కోసం వెళ్లి, దాదాపు 300 రోజులు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు సునీత విలియమ్స్. అయితే ఆమెను ఇంతకాలం అంతరిక్షంలోనే ఉంచడానికి కారణం.. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ రాజకీయాలే అంటూ ఇటీవల ట్రంప్ సంచలన కామెంట్ చేసారు. ఇక, తగుతునమ్మా అని.. ఆ కామెంట్లను ఎలన్ మస్క్ సమర్థించారు. అయితే, మస్క్ తీరుపై మాజీ ఆస్ట్రోనాట్ మోగెన్సెన్ తీవ్రంగా మండిపడ్డారు. అబద్ధాలు చెప్పొదంటూ హెచ్చరించారు. ప్లాన్ చేసింది ఎనిమిది రోజులే కానీ? ఇప్పుడు, దాదాపు 300 రోజులు అంతరిక్షంలో చిక్కుకుపోవాల్సి వచ్చింది సునీతా విలియమ్స్. సాంకేతిక సమస్యల మధ్య భూమికి తిరిగి రావాల్సిన స్టార్‌లైనర్ మొరాయిస్తుందంటూ? పరిష్కారం కోసం నాసా నెలల తరబడి ప్రయత్నాలు చేసింది. చివరికి, మొండిగా నమ్మిన బోయింగ్‌ను కాదని.. మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ నుండి రెస్క్యూ ఫ్లైట్‌ని పంపిస్తామని నాడు బైడెన్ ప్రభుత్వం చెబుతూ వచ్చింది. అప్పుడనీ.. ఇప్పుడనీ.. గతేడాది జూన్ నుండీ ఇప్పటి వరకూ సాగదీసి, లాగదీసి.. రాబోయే మార్చి నెలలో భూమికి తిరిగి వస్తారని ఇటీవలే ప్రకటించారుస్పేస్ ఎక్స్ అభివృద్ధి చేసిన డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ మార్చి 12వ తేదీన ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్తుంది. మార్చి 19వ తేదీన వ్యోమగాములతో తిరిగి భూమిని చేరుతుందని ప్రకటించారు. ఇక, 8 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ మార్చి 19న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భూమ్మీద కాలుమోపనున్నారు. అయితే, గత నవంబర్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములకు సంబంధించి ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అందులో సునీతా విలియమ్స్ ఎప్పుడూ లేనంత సన్నగా కనిపించారు. వెయిట్ లాస్ అడ్వర్టైజ్‌మెంట్‌లో చూపించినట్లు 'అప్పుడు అలా, ఇప్పుడు ఇలా' అన్నవిధంగా సునీతా విలియమ్స్ ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ఈ ఫోటోలో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్లుగా, నీరసంగా ఉన్నట్లు, బుగ్గలు లోపలికి వెళ్లినట్లుగా కనిపించారు. ఈ ఫోటో ఇంటర్నెట్‌లో అందర్నీ ఆందోళనకు గురి చేసింది. ఆమె పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లనే ఆమె బలహీనంగా కనిపిస్తున్నారని అమెరికాకు చెందిన సియాటిల్ నివాసి, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ వినయ్ గుప్తా కామెంట్ చేశారు. దీంతో సునీతా విలియమ్స్ ఆరోగ్య పరిస్థితిపై పెద్ద ఎత్తున చర్చ రాజుకుంది. అంతరిక్ష కేంద్రంలో ఎక్కువ రోజులపాటు ఉండటం వల్ల సునీత విలియమ్స్ ఆరోగ్యం క్షీణిస్తుందని, దీనికి అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా వైఫల్యమే కారణమంటూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వినిపించాయి. అయితే, పలు సందర్భాల్లో మాలో తాము సేఫ్‌గా ఉన్నట్లు ఇద్దరు వ్యోమోగాములు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో? సునీతా విలియమ్స్ అత్యధిక సమయం స్పేస్‌వాక్ చేసిన మహిళా వ్యోమగామిగా రికార్డు కూడా నెలకొల్పారు. ఆమె 62 గంటల 6 నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. వ్యోమనౌకలో సాంకేతిక సమస్య వచ్చినప్పుడు దాంట్లో నుంచి బయటకొచ్చి కొన్ని రిపేర్లు కూడా చేశారు. 6.5 గంటల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. సునీత తొమ్మిదో స్పేస్ వాక్ కాగా.. విల్‌మోర్‌కు ఐదోది. మొత్తం 62.6 గంటల పాటు ఈ విన్యాసంలో సునీత పాల్గొన్నారు. దీంతో గతంలో నాసా వ్యోమగామి పెగ్గీ విట్సన్ పేరిట 60.21 గంటల పాటున్న స్పేస్‌వాక్ రికార్డును సునీత అధిగమించారు. రిపేరింగ్ టైమ్‌లో మా నుంచి బయకొచ్చి, రేడియో ఫ్రీక్వెన్సీ గ్రూప్ యాంటినా వ్యవస్థ సహా ప్రైమరీ ఆబ్జెక్టివ్‌లను పూర్తిచేశారు. అక్కడి ఉపరితలంపై నమూనాలను ల్యాబ్ విశ్లేషణ కోసం సేకరించారు. ఏది ఏమైనప్పటికీ.. ఆరు నెలల కంటే వ్యోమగాములు అంతరిక్షంలో ఎక్కువకాలం ఉంటే వారి ఎముకల సాంద్రత తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అందుకే, ఇన్ని రోజుల తర్వాత తిరిగి భూమి పైకి వస్తున్నప్పటికీ.. వచ్చాక తలెత్తే సమస్యలపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. దాన్ని ఊహించుకుంటేనే భయమేస్తోందిని కూడా వ్యోమోగాములు అన్నారు. గ్రావిటీలో చాలా ఇబ్బంది ఉంటుందనీ? వీళ్లు 8 నెలలుగా గాలిలో తేలిన వీళ్లు.. భూమిపైకి రాగానే కూర్చోలేరు.. పడుకోలేరు.. నిలబడలేరు.. నడవలేరని అంటున్నారు. ఒక పిన్నీసుని కూడా ఎత్తడానికి చాలా ఒత్తిడి ఉంటుందనీ.. అదేదో డంబెల్ మోసినట్లు ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటి వరకూ తేలుతూనే గడిపారు కాబట్టీ గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలోకి వస్తే ఎన్నో సమస్యలు ఎదురవుతాయనీ.. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోవడానికి చాలా టైమ్ పట్టే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యంగా శరీరమంతా ఏదో భారంగా అనిపిస్తుంది. రక్తనాళాలు, గుండె పనితీరులో కూడా ఇబ్బంది ఉంటుందనీ.. ఒక్కోసారి, గుండె ఆగిపోయే పరిస్థితి వస్తుందని వైద్యులు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో వాళ్లు కొత్తగా నడకను నేర్చుకోవాల్సి ఉంటుందనీ.. చాలా పనుల్లో చిన్నపిల్లల్లా నేర్చుకోవాలని చెబుతున్నారు. ఇక, వీళ్లద్దరూ భూమికి చేరుకున్న తర్వాత? పరిణామాలు ఎలా ఉంటాయన్నది చూడాలి.

# ఏపీకి టెస్లా కంపెనీ

విజయవాడ, ఫిబ్రవరి 24, ప్రపంచ ప్రఖ్యాత గాంచిన టెస్లా కంపెనీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో టెస్లా కంపెనీ ఎలాన్ మస్క్ తో సమావేశమయినప్పుడు భారత్ కు వచ్చేందుకు అంగీకారం కుదిరింది. అయితే న్యూ ఢిల్లీ, ముంబయిలో టెస్లా కంపెనీ కార్యాలయాలను ప్రారంభించడమే కాకుండా అందుకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించేందుకు టెస్లా కంపెనీ సిద్ధమయింది. ఢిల్లీతో పాటు ముంబయిలో తొలుత షోరూంలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే టెస్లా కంపెనీ వాహనాల తయారీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటు చేస్తుంది చెప్పలేదు. అందుకోసం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి అయితే ఎలాన్ మస్క్ మదిలో ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడంపై సానుకూలతగా ఉన్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలతో పాటు ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ కార్ల ఉత్పత్తిని తయారు చేస్తూ గణనీయమైన ప్రగతిని సాధించింది. అనంతపురం జిల్లాలో ఉన్న ఈ పరిశ్రమ కు దగ్గరలోనే బెంగళూరు ఉండటంతో కార్ల రవాణా కూడా సులువుగా మారనుంది. అనేకచోట్లకు కార్గో విమానాల ద్వారా పంపేందుకు సులువుగా మారింది. దీంతో పాటు చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీని కూడా పరిశీలనలో ఉందంటున్నారు. ఇది తమిళనాడుకు దగ్గరగా ఉండటం, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, సముద్రం ద్వారా కార్లను పంపే సౌకర్యం ఉండటంతో దీనిని కూడా పరిశీలస్తున్నారని తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే చంద్రబాబు ఈ విషయంలో రెండడుగులు ముందుకు వేసి టెస్లా కంపెనీని ఏపీకి తెచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నిస్తున్నారు. పొలిటికల్ లాబీయింగ్ తో పాటు తనకున్నఅనుభవాన్నిజోడించి టెస్లా కంపెనీని ఏపీకి తీసుకు వచ్చి ప్రత్యర్థుల నోళ్లను మూయించాలని భావిస్తున్నారు. గత ఏడాది అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్ కూడా టెస్లా సీఎఫ్ఓవైభవ్ తనేజాకు ఏపీలో సానుకూలపరిస్థితులు వివరించారు. ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తో సంబంధాలున్న వారందరితో పెద్దయెత్తున లాబీయింగ్ చేయించేందుకు సిద్ధపడుతున్నారు. స్లా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ప్లాంట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తున్నట్లు ఎకనమిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి బోర్డు ఆంధ్రప్రదేశ్‌ను టెస్లాకు అనువైన గమ్యస్థానంగా మార్చుతున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పోర్టుల అనుసంధానం, భూమి లభ్యత.. టెస్లా ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగపడతాయని ఏపీ ప్రభుత్వం తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు 2024 అక్టోబర్‌లోనే టెస్లా కంపెనీతో ఏపీ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. అప్పట్లో అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ టెస్లా సీఎఫ్‌వో వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. ఈ విషయంపై చర్చించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎలాన్ మస్క్ భేటీతో ప్లాంట్ ఏర్పాటు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మరోవైపు టెస్లా కంపెనీని ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ఆఫర్ చేసినట్లు తెలిసింది. అవసరమైన భూమిని సైతం అందించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే టెస్లా కంపెనీ తొలుత కార్ల దిగుమతిపైనే ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఆ తర్వాతే పూర్తి స్థాయి తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మరి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ ఏ మేరకు వర్కవుట్ అవుతుంది.. టెస్లా కంపెనీ ఏపీకి వస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఏపీలో ఇప్పటికే కియా కార్ల పరిశ్రమ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అనంతపురం జిల్లాలో కియా కార్ల ప్లాంట్ ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ నుంచి ఇప్పటికే కార్ల ఉత్పత్తి, అమ్మకాలు కూడా జరుగుతున్నాయి. నిజంగా ఏపీ టెస్లాకు వస్తే మాత్రం చంద్రబాబు అధికారం చేపట్టిన తొలి ఏడాది పెట్టుబడుల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించినట్లే. ఈ విషయం నేషనల్ మీడియాలో కూడా రావడంతో ఇతర రాష్ట్రాల సీఎంలు అప్రమత్తమయ్యారు

# అసెంబ్లీకి దూరమేనా..

విజయవాడ, ఫిబ్రవరి 24, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని ఖచ్చితంగా చెబుతున్నారు. ఆయనతో పాటు పది మంది ఎమ్మెల్యేలు కూడా సభకు హాజరు అయ్యే ఛాన్స్ లేదు. గెలిచిన పదకొండు మంది ఎమ్మెల్యేల్లో కొత్తగా గెలిచిన వారు కూడా ఉన్నారు. వారికి కూడా తాము సభకు వెళ్లి తమ నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నించాలని ఉంటుంది. జగన్ హుకుం కారణంగా వారు అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ అధినేతగా ఆయన సభకు దూరంగా ఉండవచ్చు. అంతే తప్ప మొత్తం వైసీపీ ఎమ్మెల్యేలను ఆపే హక్కు ఎక్కడిది అని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెంబరు వల్లనే తాము ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ దానిని పట్టుకుని వేలాడితే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నిస్తున్నారు. సభకు వెళ్లాలి. అవమానాలు భరించాలి. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు దాదాపు మూడున్నరేళ్ల పాటు సభకు రాలేదా? అని ప్రశ్నిస్తున్నారు. అవమానాలు భరించాలని, అప్పుడే మరింత సానుభూతి పెరుగుతుందని చెబుతున్నప్పటికీ జగన్ తన చెవులకు ఎక్కించుకోవడం లేదని వైసీపీ నేతలే చెబుతున్నారు. అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ శాసనమండలి విషయంలో మాత్రం అలాంటి షరతులు ఉంచలేదు. అక్కడ తమ పార్టీ బలం ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్సీలు సభకు హాజరవుతున్నారు. అవమానకరమైన మాటలు వినాల్సి వస్తుంద సెటైర్లు చెవిన పడతాయి. జగన్ కు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ ఇచ్చిన సమయంలో ప్రజా సమస్యలను ప్రస్తావించవచ్చు. అదే సమయంలో అధికార పార్టీపై కూడా విమర్శలు చేయవచ్చు. అంతే తప్ప తనకు అధికారం ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేస్తే ఎవరికి నష్టం అని నిలదీస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లినా సభలో వేసే ప్రశ్నలు రికార్డవుతాయి. అవి పదికాలం పాటు గుర్తిండిపోతాయి. సభకు వెళ్లినంత మాత్రాన జగన్ గౌరవానికి భంగం కలిగించేందుకు ఎవరూ ప్రయత్నించరు. ఒకవేళ ప్రయత్నించినా వారిని ప్రజలు చీత్కరించుకుంటారు. గత శాసనసభలో అలా వ్యవహరించిన వారిని ప్రజలు ఓడించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి.. టీడీపీ కూటమి ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చింది. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి కీలక అంశాలున్నాయి. వీటిపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు వచ్చిన అవకాశాన్ని చేజేతులా జగన్ చేజార్చుకుంటున్నారని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. బయట ఎంత మొత్తుకున్నా, మీడియా సమావేశాలు పెట్టి విమర్శలు చేసినా ఫలితం లేదు. ప్రజా సమస్యలకు రెస్పాన్స్ రావాలంటే సభకు వెళ్లాలని పలువురు వైసీపీ సీనియర్ నేతలు కూడా చెబుతున్నప్పటికీ జగన్ మాత్రం పట్టించుకోవడం లేదు. బెంగళూరులో కూర్చుని శాసనసభ సమావేశాలు ప్రత్యక్ష ప్రసారాలను చూస్తారేమో. మరి జగన్ ఇకనైనా ఆలోచనను మార్చుకుని సభకు రావాలని వైసీపీ క్యాడర్ కూడా కోరుతుంది.

# ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య భీమా

విజయవాడ, ఫిబ్రవరి 24, ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ పథకానికి ప్రభుత్వం స్వస్తి చెప్పేందుకు సిద్ధమయింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఖజానాకు భారంగా మారడంతో ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు గతంలోనే చంద్రబాబు అధికారులతో జరిగిన సమావేశంలో ప్రస్తావించారు. అందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తే ఖజానాపై భారం తగ్గుందని, తద్వారా బీమా కంపెనీలు ఇచ్చే సొమ్ముతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించవచ్చని చంద్రబాబు భావించారు. ఈ మేరకు ఆయన ఆరోగ్య బీమా అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ప్రారంభమైన ఆరోగ్య శ్రీ పథకం బాగా పాపులర్ అయింది. అయితే దానివల్ల కార్పొరేట్ ఆసుపత్రులకు ఏటా వందల కోట్ల రూపాయలు చెల్లించాల్సి రావడంతో ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటయిన కూటమి ప్రభుత్వానికి ఆరోగ్య శ్రీ తెల్లఏనుగులా తయారైంది. ప్రజల్లో బాగా పాపులర్ అయిన ఈ పథకాన్ని తొలగించాలా? వద్దా? అన్న దానిపై చాలా వరకూ సమాలోచనలు జరిపి ఏ రకంగానైనా ప్రజారోగ్యాన్నికాపాడుకోవాడానికి మరొక కొత్త పథకంతో ముందుకు వస్తే తప్ప ఈ భారం నుంచి బయటపడలేమని చంద్రబాబు భావించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా అధికారులు సిద్ధం చేశారు. అంతా ఓకే అయితే ఏప్రిల్ నెల నుంచి ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య బీమా పథకం అమలులోకి వచ్చే అవకాశముంది. అయితే బీమా కంపెనీలు క్లెయిమ్ ల విషయంలో ఆలస్యం చేయకుండా కూడా ముందుగానే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది. కేవలం ఆరు గంటల్లోనే క్లెయిమ్ అయ్యేలా బీమా కంపెనీలకు చంద్రబాబు క్లియర్ కట్ గా ఆదేశించారు. అయితే ఏపీని రెండు యూనిట్లుగా



విభజించాలని నిర్ణయించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా వరకూ ఒక యూనిట్ గా, గుంటూరు నుంచి మిగిలిన జిల్లాలను మరొక యూనిట్ గా గుర్తించనున్నారు. ఈ రెండు యూనిట్లకు వేర్వేరుగా టెండర్లు పిలిచి బీమా కంపెనీలను ఆహ్వానిస్తారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కింద ఏడాదికి 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలను అందిస్తున్నట్లుగానే ఈ ఉచిత బీమాతో కూడా ఏడాదికి ఇరవై ఐదు లక్షల వరకూ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఆదాయంతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత బీమా వర్తింప చేసేలా చర్యలు తీసుకునే అవకాశముంది. ఏడాదికి రెండున్నర లక్షల మేరకేఉచితంంగా వైద్య సేవలు అందుతాయి. ఆపైన అవసరమైతే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందించాలని నిర్ణయించారు. మరి బీమా కంపెనీలు ఈ కొత్త విధానంలో ప్రజలను ఏ మేరకు సంతృప్తి పరుస్తాయి? ఇబ్బంది పెడతాయన్నది చూడాల్సి ఉంది. దీనికి సంబంధించి చంద్రబాబు అధికారికంగా నిర్ణయం తీసుకుంటే ఏప్రిల్ నుంచి కొత్త ఉచిత బీమా పథకం ఏపీలో అమలు కానుంది.

## ఇలా వచ్చి... అలా వెళ్లిన జగన్

విజయవాడ, ఫిబ్రవరి 23 ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభించిన వెంటనే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు వైసీపీ సభ్యులు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోడియం వద్ద కాసేపు ఆందోళన చేసిన వైసీపీ సభ్యులు గవర్నర్ ప్రసంగాన్ని బాయ్ కాట్ చేశారు. 10 నిమిషాల పాటు నిరసన తెలుపుతూ నినాదాలు చేసిన వైసీపీ సభ్యులు సభ నుంచి వెళ్లిపోయారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయని, ప్రజలు కూటమికి అధికారం అప్పగించారని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం చేస్తూనే అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరోవైపు వైసీపీ అధినేత వైఎస్ జగన్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి గవర్నర్ ప్రసంగాన్ని బాయ్ కాట్ చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్షనేత హోదా ఇవ్వాలని ఆ పార్టీ సభ్యులు డిమాండ్ చేశారు. పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతిపక్ష హోదా కోసం నినదించారు. కొద్దిసేపు గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగులుతూ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేశారు. తమ పార్టీకి జరిగిన అన్యాయాన్ని అంతా చూస్తున్నారంటూ వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ.. సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. అయితే జగన్ మళ్లీ సమావేశాలకు హాజరవుతారో లేదోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒక్కరోజే అసెంబ్లీకి హాజరు కావాలని భావించారని, ఎలాగూ ప్రతిపక్ష హోదా ఇవ్వరు, మరోవైపు వరుసగా 60 రోజులు సభకు రాకపోతే వేటు పడుతుందన్న అ

# వికసిత భారత్ లక్ష్యంగా అడుగులు

## బడ్జెట్ ప్రసంగంలో గవర్నర్ నజీర్

విజయవాడ, ఫిబ్రవరి 23

ఏపీలో గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఇబ్బందులు పడ్డారని, అందుకే కూటమికి విజయం అందించారని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. సోమవారం ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం, సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగనుంది. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీర్చుతున్నాం. మెగా డీఎస్సీతో టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు సంతకం చేశాం. రాష్ట్రంలో పాలన గాడిన పెడుతున్నామని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గవర్నర్ ప్రసంగం అనంతరం సభ రేపటికి వాయిదా పడింది. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, భారత ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు ఎన్డీయే కూటమికి ఘనం విజయాన్ని అందించారు. గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగంతో విపత్కర పరిస్థితి తలెత్తింది. గత ఐదేళ్లలో (2019-24) జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చింది. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడింది, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోయాం, అధిక రుణ స్థాయి మరియు అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం, రూ.1.35 లక్షల కోట్ల మేర అప్పులున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, సూపర్ సిక్స్ నేర్చడానికి కృషి చేస్తోంది. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000లకు పెంచడం, 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్సిని ప్రకటించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేసి స్థానిక పాలనను బలోపేతం చేశాం. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. భారీ పెట్టుబడుల కోసం గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీ, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బిపిసిఎల్, టిసిఎస్ వంటి పలు అంతర్జాతీయ దిగ్గజాలను ఆకర్షిస్తున్నాం. ఇప్పటి వరకు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాం. 2024-25 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఏపీ ఆర్థిక వ్యవస్థ గత సంవత్సరం రూ.14.22 లక్షల కోట్ల నుంచి రూ.16 లక్షల కోట్లకు విస్తరించింది. ఇది 12.94% నామమాత్రపు వృద్ధి రేటు. గత ఏడాది తలసరి ఆదాయం రూ.2.37 లక్షల నుంచి రూ.2.68 లక్షలకు పెరిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాలు 15.86 శాతం, పరిశ్రమలు 6.71 శాతం, సేవల రంగం 11.70 శాతం చొప్పున వృద్ధి చెందాయి.

భారత శక్తి



# రాజాలింగం చుట్టూ రాజకీయాలు

కరీంనగర్, ఫిబ్రవరి 24

రాష్ట్రంలో ఒక్క హత్య అనేక అనుమానాలకు తావిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారంటూ కోర్టును ఆశ్రయించిన రాజ లింగ మూర్తి.. నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యారు. అదే కేసీఆర్ పై పిటిషన్ వేయకపోతే.. ఈ వ్యక్తి హత్య ఇంతగా సంచలనం అయ్యేది కాదు. కానీ.. కీలకమైన కేసు వేసిన వ్యక్తి కావడం.. హత్య తర్వాత కేసును నీరు గార్చేందుకు పెద్ద తలలంతా ఏకం కావడం అనేక అనుమానాలకు కారణం అవుతుంది. రేణిగుట్ల కుటుంబాన్ని అడ్డుగా పెట్టుకుని అనేక శక్తులు ఏకమయ్యాయని భూపాలపల్లిలో గట్టిగానే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా సాక్షాదారాలను ధ్వంసం చేసి రెండు గంటల్లో క్లోజ్ చేసేలా ఉండాలని బహిరంగానే ఓ నేత మాట్లాడడంతో కేసులో పెద్దల ప్రమేయంపై అనుమానాలు బలపడుతున్నాయి.

ఈ కేసులో ఓ సామాజిక వర్గం వారంతా కలిసి హత్యకు కుట్రలు చేశారా అనే విమర్శలూ బలపడుతున్నాయి. ఆ ప్రాంతంలోని అనేక భూముల రిజిస్ట్రేషన్లకు అడ్డుగా వస్తున్నాయనే కారణంగా.. అందరి కళ్లలో అనందం కోసమే ఈ పని చేశామంటూ వ్యాఖ్యానించడం సంచలనం రేపుతోంది. హత్య తర్వాతా నెమ్మదిగా ఒక్కో విషయం వెలుగులోకి వస్తున్నాయి. వాటిలో.. తొలుత 6 గుంటల భూమి కోసం హత్య జరిగిందని అంతా భావించారు. కానీ.. రోజుల గడుస్తున్న కొద్దీ.. ఈ హత్యకు 50 కోట్ల ప్రభుత్వ భూమి కారణం అనే వార్తలు సంచలనం రేపుతున్నాయి. దీంతో.. ఈ కేసును తవ్వేకొద్దీ ఇంకా ఎన్ని భయంకర నిజాలు భయటపడనున్నాయో.? లోకల్ పోలీసులు కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేయించాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ కేసు విచారణ నిస్పక్షపాతంగా సాగితే తప్పా.. ఈ నిజాలు భయటపడే అవకాశాలే లేవని అంటున్నారు. జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందే కత్తులతో దాడి చేస్తే , స్ట్రీట్ లైట్స్ వెలగకుండా ఉంటాయా అని ప్రశ్నిస్తున్నారు. పైగా నిందితులు లొంగిపోయి.. 18 గంటలైన ఇప్పటి వరకు కత్తిని గుర్తించలేకపోవడాన్ని బట్టి గతంలో అధికారంలోని గట్టి నాయకుల హస్తం ఉందని అనుమానిస్తున్నారు. పోలీసులకు తెలిసే ఇదంతా జరిగిందనే అరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రతి హెడ్ క్వాటర్ ముందు గార్డ్ ఉంటారు. భూపాలపల్లి లాంటి మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం అయిన ఎస్పీ ఆఫీస్ ముందు మాత్రం ఆ రోజు గార్డు ఎందుకు లేదని అనేక మంది ప్రశ్నిస్తున్నారు. భూపాలపల్లిలోని 106 ఎకరాల భూముల్ని అటవీ శాఖ అధికారులు సుప్రీం కోర్టు వరకు వెళ్లి కాపాడుకున్నారు. దాని విలువ రూ. 350 కోట్లుగా ఉంటుంది. కాగా.. ఈ భూమి పక్కన గ్యాబ్ ల్యాండ్ ( ఇరు గ్రామల మధ్య మిగులు భూమి) ఉండగా.. దానిని తమకే ఇవ్వాలంటూ ముత్యంరావు అనే భూస్వామి కుటుంబం లాబీయింగ్ చేస్తుంది. మంథనికి చెందిన వెంకట ముత్యం రావు కుటుంబానికి భూపాలపల్లి, జంగేడ్ ప్రాంతంలో 1400 ఎకరాల భూమి ఉండేది. సిలింగ్ లో ప్రభుత్వం ఆ భూములన్నింటినీ స్వాధీనం చేసుకుంది. అందులో భూపాల పల్లిలో 19 ఎకరాలను ప్రభుత్వం అధికంగా తీసుకుందని ఆ భూమి ప్రధాన రోడ్డుకు వచ్చేలా ఇవ్వాలని.. ముత్యంరావు వారసుడు గొనే వెంకట వంశీ కృష్ణ రావు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు. కొంపల్లి రెవెన్యూ పరిధిలోని ఫారెస్ట్ భూములకు, భూపాలపల్లిలోని సర్వే నెంబర్ 324 లోని భూములకు మధ్య భూమి కావడం. ఈ గ్యాబ్ ల్యాండ్ ప్రభుత్వానికి చెందాల్సింది చెందకుండా ప్రయివేట్ వారికి రిజిస్టర్ చేయడంపై రాజలింగ మూర్తి ఫైట్ చేశారు. ఫారెస్ట్ భూమిని ఎలా ఇస్తారని ఫారెస్ట్ అధికారులు అడ్డం తిరిగారు. దీని పైనే మృతుడు అధికారుల పైన కూడా పిర్యాదు చేశారు. ఇరు పార్టీల మధ్య కేసులు పెట్టుకున్నారు. రాజలింగం పైన రౌడీ షీట్ ఓపెన్ చేయించడంలో వంశీ కృష్ణ కేసులే కీలకంగా మారాయి. తాజాగా కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత మళ్లీ ఫైల్ లో కదలికలు వచ్చాయి. దీన్ని అడ్డుకునేందుకు రాజలింగం ఫైట్ కొనసాగించారు. ఇదే భూపాలపల్లిలో ధరణి వచ్చిన తర్వాత 800 ఎకరాలు ఓ ముస్లిం కుటుంబం పేరు మీద నమోదవుతుంది. ఇలా భూస్వాములు వారసత్వం అంటూ ప్రభుత్వం స్వాదీనం చేసుకున్న తర్వాత రాజకీయ నేతల అండదండలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలో ఈ దందా కామన్ గా మారిపోయింది. ఎవరైన ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇక్కడ కామన్ అంటున్నారు. ఇప్పుడు ఏకంగా హత్యకు గురవ్వడంతో ఈ భాగోతాలన్ని భయటపడుతున్నాయి.

=======================లీలీలీ

# రుషికొండ భవనాలను ఏం చేయాలి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 24,

ఎన్నికలకు ముందు..ఆ తర్వాత..ఆ సౌధం చుట్టే చర్చ. భవిష్యత్ అవసరాల కోసం కట్టామని వైసీపీ..కాదు జగన్ కోసమే ప్యాలెస్ నిర్మించారని టీడీపీ..మాటకు మాటతో రచ్చ నడుస్తూనే ఉంది. విశాఖ సాగర తీరాన ఉన్న రుషికొండ భవనాలు ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ అవుతున్నాయి. ఢిల్లీలో శీష్ మహల్‌ను మ్యూజియం చేస్తామని బీజేపీ సర్కార్ చెప్పడంతో..ఏపీలో రుషికొండ నిర్మాణాలను ఏం చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది.? ప్రభుత్వమే వాడుకుంటుందా.? రిసార్టుల కోసం రెంట్‌కు ఇస్తారా.? కూటమి ప్రభుత్వం ఎందుకు ఓ నిర్ణయానికి రాలేకపోతోందా.?అందమైన సాగర తీరం. దానిని ఆనుకుని ఉన్న కొండ. ఆ గుట్టను తవ్వి కట్టిన భవనాలు. ఆ నిర్మాణాల చుట్టూ వివాదం. ఏపీ ఎన్నికల ముందు నుంచి ఇప్పటివరకు ఆ రచ్చ నడుస్తానే ఉంది. వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాలు..ప్రతీసారి ఏదో ఒక సందర్భంలో హాట్ టాపిక్ అవుతున్నాయి. ఆ భవనాలను దేని కోసం వాడుతారోనన్న ఆసక్తి అంతకంతకు పెరుగుతోంది. మొన్నటివరకు వివాదాస్పదంగా ఉన్న..ఆ ప్యాలెస్ కథ ఇప్పుడు ఇంకా ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. ఢిల్లీలో శీష్ మహల్ వార్తల్లో నిలుస్తున్న వేళ.. విశాఖలో ఉన్న రుషికొండ భవనాలపై కూడా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రకృతిని ధ్వంసం చేసి, పర్యావరణాన్ని డ్యామేజ్ చేసి..వైసీపీ సర్కార్ ఆ భవనాలను కట్టిందని టీడీపీ ముందు నుంచి విమర్శిస్తూ వస్తోంది. అలా ఎన్నికలకు ముందు నుంచి ఇప్పటివరకు రుషికొండ భవంతుల చుట్టూ ఇప్పటికీ వివాదం కొనసాగుతోంది. రాష్ట్రపతి, ప్రధానితో పాటు ప్రముఖులు వచ్చినప్పుడు అతిథి గృహాలుగా వాడేందుకు కట్టామని కొందరు వైసీపీ నేతలు చెప్పుకుంటూ వచ్చారు. మరికొందరు జగన్ కోసమే నిర్మించాం, అయితే తప్పేంటన్నట్లుగా మాట్లాడారు. ఇలా కేరాఫ్ కాంట్రవర్సీగా ఉన్న రుషికొండ భవనాలు..వైసీపీని తీవ్రంగా డ్యామేజ్ చేశాయన్న చర్చ ఉంది. ఉత్తరాంధ్రలో పార్టీ ఓటమికి ఆ భవనాలు ఓ కారణమని ఆ పార్టీ నేతలే చెప్తున్న పరిస్థితి. ఎవరు కట్టుమన్నారు..చెప్తే వినలేదని కూడా పలువురు నేతలు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. అలా రచ్చకు దారి తీసిన రుషికొండ భవనాలపై ఇప్పెడెలా ముందుకెళ్లాలనే దానిపై కూటమి సర్కార్ కొన్నాళ్లుగా తర్జనభర్జన పడుతోంది. ప్రభుత్వ అవసరాలకే వాడుకుందామా లేక ప్రైవేటుకు ఇద్దామా అనేదానిపై ఇంటర్నల్‌గా చర్చలు జరుపుతూనే ఉందట. అయితే ఈ భవనాలను వాడితే ఓ బాధ..వాడకపోతే మరో బాధ అన్నట్లుగా ఉందట పరిస్థితిఇప్పటికే ఖాళీగా ఉన్న ఈ భవనాల నిర్వహణకు ప్రతి నెలా లక్షల్లో ఖర్చవుతోంది. నిర్వహణ సామర్థ్యం, నైపుణ్యం ఉన్న సిబ్బంది లేరు. వీటిని రిసార్టులుగా మార్చాలన్నా అక్కడి



నిర్మాణాలు అందుకు తగ్గట్లు లేవు. దీంతో వచ్చే ఆదాయం కన్నా నిర్వహణ భారం ఎక్కువవుతుందని భావిస్తున్నారు. అందుకే రుషికొండ భవనాలను ఏం చేయాలనే దానిపై ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. రుషికొండపై 9.88 ఎకరాల్లో 7 భవనాలు నిర్మించారు. అత్యాధునిక సౌకర్యాలతో కట్టిన ఈ భవనాల నిర్వహణకే ప్రతీ రోజు లక్ష వరకు ఖర్చు అవుతుందని ఇంజినీరింగ్ నిపుణుల అంచనా వేస్తున్నారు. ఈ భవనాలను పూర్తి స్థాయిలో వాడటం మొదలుపెడితే 100 మంది వరకు సిబ్బంది అవసరమట. మరో 50 మంది షిఫ్టుల్లో పని చేయాల్సి ఉంటుందని..ఇప్పటికే కొన్ని వస్తువులు పాడైనట్లు చెబుతున్నారు. ఇక రుషికొండ భవనాలకు కరెంట్ బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నాయట. ప్రతి నెలా సగటున 6 లక్షలపైనే బిల్లు వచ్చిందట. ఇప్పటివరకు కోటి రూపాయలకు పైగా విద్యుత్ బిల్లు బకాయి ఉన్నట్లు చెబుతున్నారు. ఖాళీగా ఉన్న భవనాలకే ప్రతి నెలా 40 వేల నుంచి 60 వేల యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందని అంటున్నారు. అదే పూర్తి స్థాయిలో వాడటం మొదలుపెడితే కరెంట్ యూసేజ్ రెండింతలు అవుతుందని అంచనా. భవనాల దగ్గర 10వేల 4 చదరపు మీటర్లలో 58 రకాల మొక్కలు నాటారు. వీటిలో చాలావరకు విదేశాల నుంచి తెచ్చినవే. వాటి నిర్వహణ సరిగ్గా లేక చాలా మొక్కలు ఎండిపోయాయి. అయితే విలువైన ప్రభుత్వ ఆస్తిని నిరుపయోగంగా ఉంచడం సరికాదని పలువురు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో సీఎం కేజ్రీవాల్ హయాంలో నిర్మించిన శీష్‌మహల్ చర్చకు వచ్చింది. అక్కడి బీజేపీ ప్రభుత్వం శీష్‌మహల్‌ను మ్యూజియంగా మారుస్తామంటోంది. ఏపీలో పవర్‌లో ఉన్న ఎన్డీయే సర్కార్ కూడా అలాంటి నిర్ణయమే తీసుకుంటుందా అన్న చర్చ మొదలైంది. రుషికొండను ప్రభుత్వ అవసరాల కోసం వాడుకుంటారా లేక ప్రైవేటుకు ఇస్తారా అన్నది ఇంకా తేలడం లేదు. శీష్‌మహల్ విషయంలో అక్కడి బీజేపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం ప్రకటించడంతో..ఏపీలో కూటమి సర్కార్ కూడా రుషికొండ భవనాలపై ఏదో ఒకటి తేల్చాలని భావిస్తోందట. కూటమి ప్రభుత్వం రుషికొండ భవనాలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

వరంగల్, ఫిబ్రవరి 24,

తెలంగాణలో రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న కొందరు కేటుగాళ్లు వాటిని బీర్ల తయారీ కంపెనీలకు పంపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని నేరుగా పంపితే, సోదాల్లో దొరికిపోతామని తెలివిగా వాటిని నూకలుగా మార్చుతున్నారు. అనంతరం తెలంగాణ సహా మహారాష్ట్ర, కర్ణాటకలోని బీర్ల తయారీ సంస్థలకు పంపిస్తున్నారు. దొడ్డు బియ్యంలో గంజి శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే, అది మిగతా పదార్థాలతో కలిసి త్వరగా పులుస్తుంది. దొడ్డు బియ్యం తక్కువ ధరకు కూడా దొరుకుతుండడంతో బెవరేజస్ సంస్థలు ఈ బియ్యాన్ని అధికంగా కొంటున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లోని రేషన్ బియ్యాన్ని రాత్రి సమయంలో నూకలుగా చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 225 ఇటువంటి కేసులు గత ఏడాది నమోదయ్యాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ ప్రతి ఏడాది దాదాపు 150 కేసులు నమోదవుతున్నాయి. ఇటువంటి పనులకు పాల్పడుతున్న వారిలో దళారులుగా ఉన్నవారిలో అత్యధికులు రౌడీషీటర్లే. మరోవైపు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోనూ ఇటువంటి తతంగమే నడుస్తోంది. బీర్ల కంపెనీలకు తరలించడం కోసం.. కొందరు దొడ్డు బియ్యాన్ని ఎలా సేకరిస్తున్నారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. రేషన్ నుంచి దొడ్డు బియ్యం అవసరం లేదని కొందరు లబ్ధిదారులు అనుకుంటారు. వారి నుంచి కిలోకు రూ.10 చొప్పున చెల్లించి కొంటున్నారు. వాటిని మిల్లర్లకు కిలోకు రూ.15 నుంచి రూ.18 చొప్పున అమ్ముతున్నారు. వాటిని మిల్లర్లు నూకలుగా చేయించి బెవరేజస్ కంపెనీలకు రూ.25 నుంచి రూ.35 మధ్య అమ్ముకుంటున్నారు

# ప్రసన్న హరికృష్ణకు తమ మద్దతు

పెద్దపల్లి ప్రతినిధి: ట్టమద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణకు తమ మద్దతు తెలుపుతున్నట్లు ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని తెలిపారు. గత ఐదు నెలలుగా మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, మంథనిలోని గురువులతో సమావేశాలు నిర్వహించి, అందరి అభిప్రాయాలతో తమ మద్దతు ప్రసన్న హరికృష్ణకేనని నిర్ణయించామన్నారు. ప్రైవేట్ గురువులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరి కృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ కుమార్ అన్నారు. ఈనెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ, ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజయ్ కుమార్ కోరారు.

# అసెంబ్లీ నుంచి వైసీపీ వాకౌట్

విజయవాడఏపీ శాసనసభ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఆదే సమయంలో సభలో వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. “అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని గుర్తించండి. ప్రజల గొంతుక వినిపించాలంటే ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే” అంటూ నిరసనకు దిగారు. తరువాత గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రతిపక్షంగా గుర్తించాలని గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ సభ్యుల నినాదాలు చేసారు. జగన్మోహన్ రెడ్డి, వైసీపీ సభ్యులుదాదాపు పదకొండు నిమిషాల పాటు అసెంబ్లీలో నినాదాలు చేసి వెళ్లిపోయారు.

# గవర్నర్ కు ఘన స్వాగతం

తాడేపల్లిబడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అంతకుముందు అసెంబ్లీకి చేరుకున్న గవర్నర్కు సభాపతి అయ్యన్నపాత్రుడు, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు, , సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

# వైసీపీ లో నెంబర్ 2 ఎవరు...

విజయనగరం, ఫిబ్రవరి24, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 ఎవరు? విజయసాయిరెడ్డి స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు? పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇప్పటికీ అదే పరంపర కొనసాగుతోంది. రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులకు రాజీనామా చేశారు. పార్టీలో నెంబర్ 2 అంటూ గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి సైతం రాజీనామా చేశారు. ఏ రాజకీయ పార్టీలో చేరలేదు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. అయితే విజయసాయిరెడ్డి తర్వాత ఆ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పావులు కదిపిన నేత ఎవరు అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. వాస్తవానికి నెంబర్ 2 అంటూ విజయ సాయి రెడ్డితర్వాత చాలామంది ఉండేవారు. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రముఖంగా వ్యవహరించేవారు. పార్టీతో పాటు ప్రభుత్వంలో చాలా యాక్టివ్ గా పని చేసేవారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఒకానొక దశలో విజయసాయిరెడ్డిని సైడ్ చేసి నెంబర్ 2 స్థానాన్ని ఆక్రమించుకున్నారు సజ్జల రామకృష్ణారెడ్డి. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం సజ్జల యాక్టివ్ తగ్గించారు. జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిస్తున్న మునుపటిలా యాక్టివ్ గా లేరు. దీంతో నెంబర్ 2 స్థానం అనేది ఖాళీగా ఉండిపోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి సీనియర్ ఉన్న ఆయన కుమారుడు మిధున్ రెడ్డి ఢిల్లీ వ్యవహారాలు చూస్తున్నారు. కేవలం తెర వెనుక వ్యూహాలను మాత్రమే పెద్దిరెడ్డి రచించగలరు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 అంటే గుర్తుకొస్తున్నారు బొత్స సత్యనారాయణ. ఆయన మాజీ మంత్రి, ఆపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ గా ఉన్నారు. ఆపై విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అయ్యారు. క్యాబినెట్ హోదాతో సమానమైన శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు. తరచూ మీడియా ముందుకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. బొత్స సత్యనారాయణ తో సమకాలీకులైన నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కానీ వారు ఎవరు ముందుకు రావడం లేదు.

ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులతో పాటు కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్మోహన్ రెడ్డి భద్రతపై కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతోంది. దీనిపై తాజాగా గవర్నర్కు ఫిర్యాదు చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బృందం. దానికి సారధ్యం వహించారు బొత్స సత్యనారాయణ. మీడియా ముందుకు వచ్చి కూడా మాట్లాడారు. విశాఖలో ప్రత్యేక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీంతో పార్టీలో ఇప్పుడు నెంబర్ 2 పాత్రలో బొత్స సత్యనారాయణ ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం బొత్సకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

=========================

# మరింత ఆలస్యం కానున్న శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు

నల్గొండ, ఫిబ్రవరి 24,

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు. ఆరు నియోజకవర్గాల్లో 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు.. 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు.. నాలుగు దశాబ్దాల కాలంగా ముందుకు సాగడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంతో సుమారు ఐదేళ్ల తర్వాత టన్నెల్ పనులు ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. అంతలోనే అనుకోని ప్రమాదం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని. అందుకే టన్నెల్ ద్వారా నీటిని తరలించాని నిర్ణయించారు. ఆయకట్టుకు సాగునీటిని మళ్లించేందుకు నిర్మిస్తున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం దేశంలోనే అతి పెద్దది. ఈ టన్నెల్ నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట దగ్గర మొదలై.. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి దగ్గర పూర్తవుతుంది. శ్రీశైలం నీటిమట్టం 826 అడుగుల నుంచి నీటిని మళ్లించేలా.. నాలుగువేల క్యూసెక్కుల సామర్థ్యంతో 43.93 కిలో మీటర్ల దూరం టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వుతున్నారు. దీనిద్వారా వచ్చిన నీటిని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నింపాలి. శ్రీశైలం వైపు నుంచి చేపట్టిన ఇన్‌లైట్ సొరంగం 13.97 కిలోమీటర్ల తవ్వకం పని పూర్తయింది. నీళ్లు బయటకు వచ్చే ఔట్‌లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. దూరం తవ్వారు. మొత్తమ్మీద మరో 9.6 కి.మీ. మేర సొరంగం ఇంకా తవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్‌లో భాగంగా డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని తరలించేందుకు.. 7.130 కిలోమీటర్ల మేర మరో సొరంగం కూడా చేపట్టారు. ఈ రెండో సొరంగమార్గం ఇప్పటికే తవ్వకం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్మ వరకు ఉంది. టీబీఎంతో చేపట్టిన ఈ ప్రధాన సొరంగం పనులే పూర్తి కావాల్సి ఉంది. త్వరలోనే ఇవి పూర్తవుతాయని భావిస్తున్న తరుణంలో జరిగిన ఈ ప్రమాదం.. ప్రాజెక్టను మరింత ఆలస్యం చేస్తోంది.

భయంకరమైన ప్రాజెక్టన్న కేసీఆర్

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్‌లో జరిగిన ప్రమాదం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాజకీయాల్లో అగ్గి రాజేస్తోంది. శనివారం (ఫిబ్రవరి 22న) ఉదయం ఎనిమిదిన్నర సమయంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఒక్కసారిగా పైకప్పు కుప్పకూలింది. నాగర్ కర్నూల్ జిల్లా దోమలకుంట సమీపంలో 14 కిలోమీటర్ల తర్వాత మూడు మీటర్ల మేర పైకప్పు కూలటంతో ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో టన్నెల్‌లో 35 మంది కార్మికులుండగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. చాలా మంది కార్మికులు టెన్నెల్ నుంచి బయటకు వచ్చేయగా.. ఇప్పటికి కూడా అందులోనే కొంత మంది ఉండిపోయారు. వారి కోసం రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆర్మీ రంగంలోకి దిగి కార్మికులకు కాపాడేందుకు కృషి చేస్తున్నారు.

ఉంటే.. మరోవైపు రాజకీయంగా టన్నెల్ ఓ చర్చకు దారి తీసింది. ఈ ప్రమాదానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే భాధ్యత వహించాలని బీఆర్ఎస్ నేతలు వాదిస్తుంటే.. కేసీఆర్ సర్కారు చేసిన నిర్లక్ష్యం వల్లే ఈరోజు ప్రమాదానికి గురైందంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై కేసీఆర్ మాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే.. ఆ వీడియో 2016లోది కావటం గమనార్హం. తెలంగాణలో బీఆర్ఎస్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన సమయంలో.. గత పాలకులు చేపట్టిన ప్రాజెక్టులు, వాటివల్ల తెలంగాణకు జరిగే నష్టాల గురించి అసెంబ్లీలో ఆనాడు సీఎంగా ఉన్న కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎల్‌బీసీ ప్రాజెక్టు గురించి కూడా వివరించారు. అయితే.. ఎస్ఎల్‌బీసీ తవ్వుతున్న క్రమంలో శ్రీశైలం నిండినప్పుడల్లా టన్నెల్‌లోకి నీళ్లు వచ్చి మునిగిపోతుంటుందని.. మళ్లీ వాటిని క్లియర్ చేయాల్సి వస్తుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ కావటంతో.. అడవిలోకి జనాలు వెళ్లొద్దు.. వెళ్తే అభ్యంతరం వ్యక్తం చేస్తుంటారు.. ఎవరో ఒకరు కోర్టుకెక్కుతారన్నారు. పర్యావరణ సంఘాలు వస్తాయి.. ఇది పర్యావరణ వ్యతిరేకమంటాయి. టన్నెల్‌లోకి గాలి, వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేద్దామంటే కూడా చేయటానికి వీలు లేకుండా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ రెండు చివర్ల నుంచి వచ్చే గాలి పీల్చుకుంటూనే లోపల కార్మికులు టన్నెల్ తవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇలా ఎవరైనా పెడతారా అని ప్రశ్నించారు. నీళ్లు ఇచ్చే విధానం ఇదేనా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ గురించి ఎప్పటి నుంచి వింటున్నాం.. ఇంకెన్ని ఏళ్లకు కంప్లీట్ కావాలి.. ఇది ఎవరి పాపం.. తెలంగాణ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలంటూ కేసీఆర్ ప్రశ్నించారు======ఇది బోర్ చేసుకుంటూ వెనుక నుంచి లైనింగ్ చేసుకుంటూ వెళ్తారని.. దాన్ని ఒకవేళ వెనక్కి లాగేద్దామంటే లాగలేమని.. ఒకవేళ లాగాలంటే వెనుక చేసిన లైనింగ్ అంతా కూల్చేయాల్సిందేనని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాన్ని కొనసాగించటం తప్ప.. గత్యంతరం లేని భయంకరమైన పరిస్థితిలో కూరుకుపోయిన మరో ప్రాజెక్టు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు అని కేసీఆర్.. ఆనాడే అసెంబ్లీలో వివరించారు. కాగా.. ఇప్పుడు టెన్నెల్‌లో ప్రమాదం జరగటంతో.. ఈ వీడియోను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. అయితే.. 2004లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ాఒఃఅ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కాగా.. ఆ టన్నెల్ పనులు ఆలస్యంగా జరగటంతో 2016 వరకు కూడా కాకపోగా.. అప్పుడే అది ఒక డేంజరస్ ప్రాజెక్ట్ అని కేసీఆర్ తెలిపారు. ఇక.. అప్పటి నుంచి ఆ పనులు జరగకపోవటంతో.. మళ్లీ ఇటీవలే పనులు మొదలు పెట్టారు. పనులు మొదలుపెట్టిన నాలుగు రోజులకే టన్నెల్ పైకప్పు కూలటంతో.. రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## సర్వేకు సమ్మర్ ఎఫెక్ట్...

హైదరాబాద్, ఫిబ్రవరి 23, (

తెలంగాణలో జరుగుతున్న కులగణన సర్వేకు పెద్దగా రెస్పాన్స్ ఉండటం లేదు. ఎన్యుమరేటర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఉదయం నుంచి ఎండల తీవ్రత ఉండటంతో మొదటి విడత మాదిరిగా ఈ రీసర్వేలో మాత్రం ఎన్యుమరేటర్లు రీసర్వే చేయలేకపోతున్నారు. తెలంగాణలో ఈ నెల 16వ తేదీ నుంచి కులగణన సర్వే ప్రారంభమయింది. అయితే రీసర్వే లోనూ జనం అంతగా పాల్గొనడం లేదు. ప్రజలు ఎవరూ కులగణన సర్వేలో ఆసక్తి కనపర్చడం లేదు.గతంలో జరిగిన సర్వేలో పాల్గొనని వారి కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈ సర్వేను నిర్వహించినా ప్రయోజనం ఎంత మాత్రం ఉంటుందన్నది అనేది సందేహంగానే కనపడుతుంది. ఇప్పటికి సర్వే ప్రారంభమై ఆరు రోజులవుతున్నా పెద్దగా సర్వే చేయలేదని సమచారం. హైదరాబాద్ నగరంలోనే తమ వివరాలను చెప్పేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మొన్నటి సర్వేలోనూ హైదరాబాద్ లోనే ఎక్కువ మంది సర్వేకు దూరంగా ఉన్నారు. అందులో వివరాలు తమ ఆస్తుల సంగతి బయటపడతాయని భావించి భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నెల 28వ తేదీ వరకూ కులగణన సర్వే జరుగుతుంది. తెలంగాణలో తొలి దశ సర్వే జరిగినప్పుడు తాళం లేని ఇళ్లు 3.56 లక్షల ఇళ్లు ఉన్నాయని గుర్తించారు. ఈ గృహాలకు చెందిన యజమానులు తిరిగి రీసర్వేలో పాల్గొనాలని ప్రభుత్వం మరో అవకాశమిచ్చింది. వి. కులగణన సర్వే ఆధారంగానే సంక్షేమ పథకాలను అందించే అవకాశాలన్నాయని తెలిసినా ప్రజలు ఆసక్తి కనపర్చడం లేద.ఇప్పటికి ఆరు రోజులవుతున్నా ఇంకా లక్ష ఇళ్ల సర్వే కూడా పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో మిగిలిన లక్షల్లో సర్వే పూర్తి అవుతుందన్న నమ్మకం లేదు. రీ సర్వేలోనూ పూర్తి స్థాయి సర్వే జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. తమ ఇళ్లకు రాని ఎన్యుమరేటర్లు రావాలంటే ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా కేటాయించింది. కులగణన సర్వే లో పాల్గొనని వారు టోల్ ఫ్రీ 040,21111111 నెంబరుకు కాల్ చేయాలని కోరింది. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాల్లోని వార్డు కార్యాలయాల్లో కులగణన సర్వే వివరాలను అందించ వచ్చని ప్రభుత్వం తెలిపింది. కానీ రెస్పాన్స్ అంతగా లేదు

## భానుడి ఉగ్రరూపం...

హైదరాబాద్, ఫిబ్రవరి 23

తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ ఏడాది చాలా త్వరగా ఎండా కాలం సీజన్ మె?దలైంది. జనవరి చివరి వారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక ఫిబ్రవరి నుంచి పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయటపట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో హైదరాబాద్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు.రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి 1 నుంచి తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని అంటున్నారు. రానున్న 5 రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నా.. ఆ తర్వాత మాత్రం భానుడి భగభగలు తప్పవని అంటున్నారు. ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.1 డిగ్రీలు, నిర్మల్ జిల్లా గింగాపూర్‌లో 38.1 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్‌లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది.ఇక ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. శుక్రవారం రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 16,293 మెగావాట్లు నమోదైనట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఫిబ్రవరి నెలలో ఇది నాలుగోసారని చెప్పారు. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా.. ఫిబ్రవరి 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. మళ్లీ ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదైనట్లు చెప్పారు.తాజాగా శుక్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేదని.. ఈసారి మాత్రం ముందే నమోదైనట్లు చెప్పారు. ఇక ఎండలకు బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఉదయం 11 తర్వాత బయటకు వెళ్లేకపోవటమే మంచిదని సూచిస్తున్నారు. చల్లని ప్రదేశాల్లో ఉండాలని.. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

## అనంతపురం జిల్లా కోర్టు సంచలన తీర్పు

### ఐదుగురు యువకులకు యావజ్జీవ కారాగార శిక్ష

అనంతపురం అనంతపురం జిల్లాలో సంచలనం రేపిన యువకుని హత్య కేసులో జిల్లా కోర్ట్ సంచలన తీర్పు వెలువరించింది. నార్పలకు చెందిన పవన్ కుమార్ ను 2022 ఏప్రిల్ 12వ తేదిన దారుణహత్య గురయ్యాడు. ఈ హత్య చేసింది పవన్ కుమార్ స్నేహితులేనని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. పవన్ కుమార్, షాజిద్ మంచి స్నేహితులు. అయితే వారి మధ్య విబేధాలు రావడంతో షాజిత్ అతని స్నేహితులు పవన్ ను చంపుతామని బెదిరించారు. 2022 ఏప్రిల్ 12వ తేది మధ్యాహ్నం నార్పలలో వీరి మధ్య గొడవ జరిగింది. దీనిని మనసులో పెట్టుకుని సాజిత్ అతని స్నేహితులు అదే రోజు రాత్రి స్టీల్ రాడ్, రెండు కట్టెలు తీసుకొని దారుణంగా కొట్టి చంపారు. పవన్ ను చంపే సమయంలో వారు వీడియో కూడా తీసుకున్నారు. ఇందులో నాగేంద్ర తన సెల్లో రికార్డ్ చేసి సుధాకర్ సెల్ కు ఫార్వర్డ్ చేశాడు. అ

# ధిక్కారానికి ఏపీపీఎస్సీ....

విజయవాడ, ఫిబ్రవరి 24,

ఏపీపీఎస్సీ ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ. కానీ ఏపీ ప్రభుత్వంలో అంతర్భాగమే. ఇప్పుడు అదే ప్రభుత్వం ఆదేశాలను ఏపీపీఎస్సీ పట్టించుకోకపోవడం ఏమిటి? నిజంగా ఏపీపీఎస్సీ పారదర్శకంగా వ్యవహరించిందా? ఎన్నికల కోడ్ లో భాగంగానే ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోలేదా? తీవ్ర ఉత్కంఠ నడుమ ఈరోజు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జరుగుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర విధానాన్ని సరి చేయాల్సి ఉన్నందున.. కొద్దిరోజులపాటు పరీక్ష వాయిదా వేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఏపీపీఎస్సీ బోర్డుకు లేఖ రాశారు. అయితే ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో పట్టభద్రులకు ప్రయోజనం కల్పించే విధంగా నిర్ణయం తీసుకోలేమని ఏపీపీఎస్సీ కార్యదర్శి తేల్చి చెప్పారు. దీంతో పరీక్షలు వాయిదా పడకుండా యధావిధిగా జరుగుతున్నాయి.అయితే సాక్షాత్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి లేఖ రాస్తే ఏపీపీఎస్సీ స్పందించకపోవడం ఏమిటని.. తమ నిర్ణయం మార్చుకోకపోవడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఒకటి ప్రభుత్వ ఆదేశాలను లోపయికారిగా అమలు చేసే ఉద్దేశమైనా ఉండాలి.. లేకుంటే ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా ఏపీపీఎస్సీ స్వతంత్రంగా నిర్ణయం తీసుకునైన ఉండాలి. అయితే దీనిని ప్రచార అస్త్రంగా వాడుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. నేరుగా వైసీపీ నేతలు విమర్శించడంతోపాటు సోషల్ మీడియా వేదికగా ఎన్నెన్నో ఆరోపణలు చేస్తున్నారు. అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 2 అభ్యర్థులు ఆందోళనను కొనసాగించారు. ఒకానొక దశలో అభ్యర్థులపై పోలీసులు ప్రతాపం చూపారు. ఇంకో వైపు చూస్తే నాలుగు రాష్ట్రాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడ నిరుద్యోగుల నుంచి ఇబ్బందికర పరిస్థితులు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ తరుణంలోనే సీఎం చంద్రబాబు స్పందించారు. నేరుగా లేఖ రాశారు. కానీ ఏపీపీఎస్సీ మాత్రం ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయం ప్రకటించలేదు. సీఎం కోరిన విధంగా పరీక్ష వాయిదా వేయలేదు.ఒకవేళ సీఎం చంద్రబాబు కోరిన విధంగా నిర్ణయం తీసుకోకుంటే మాత్రం.. ఎన్నికల కోడ్ తర్వాత ఏపీపీఎస్సీ బోర్డుపై చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన అనుమానం ఉంది. ఇప్పటికీ ఏపీపీఎస్సీ బోర్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మనుషులు ఉన్నారన్నది ప్రధాన అనుమానం. అందుకే తాజా పరిణామాల నేపథ్యంలో.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఏపీపీఎస్సీ ప్రక్షాళన దిశగా అడుగులు వేసే పరిస్థితి కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

దటీజ్ అనురాధ

ఏపీపీఎస్సీ ఛైర్మన్ అనూరాధ పై ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రభుత్వం ఆదేశాలను సయితం పట్టించుకోకుండా నిబంధనల మేరకు నడచుకోవడంతో ఆమె తీరుపై సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రశంసలు తెలుపుతున్నారు. ఏపీపీఎస్సీ స్వతంత్ర సంస్థ. ప్రభుత్వంతో సంబంధం లేదు. అయితే అది బయటకు మాత్రమే. అయితే పాలకవర్గాన్ని నియమించేది ప్రభుత్వమే కాబట్టి సర్కార్ చెప్పినట్లు నడుచుకునే ఛైర్మన్ లను గతంలో చాలా మందిని చూశాం. కానీ అనూరాధ మాత్రం తన విధినిర్వహణలో నిబంధనలను ఏ మాత్రం అతిక్రమించకుండా ఆమె వ్యవహరిస్తున్న తీరు అందరిని మెచ్చుకునేలా చేస్తుంది. ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలుంటాయి. కానీ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ ఏపీపీఎస్సీకి అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాలను ఎంపిక చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది. గ్రూప్ 2 ఎగ్జామ్స్ మెయిన్స్ పరీక్ష కు సంబంధించి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. హాల్ టిక్కెట్లు కూడా పంపింది. పరీక్ష కేంద్రాలను కూడా ఖరారు చేసింది. అయితే రోస్టర్ విధానంలో మార్పులు చేయాలని ప్రభుత్వం ఈ పరీక్షను వాయిదా వేయాలని ఏపీపీఎస్సీకి లేఖ రాయాలని కోరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొందరు మనుషులను ఏపీపీఎస్సీకి పంపి పరీక్షను వాయిదా వేయాలని కోరారని చెబుతున్నారు. కానీ ఏపీపీఎస్సీ ఛైర్మన్ అనూరాధ మాత్రం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, ముందుగా ప్రకటించిన విధంగానే పరీక్షలు జరుగుతాయని ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున పరీక్షలను వాయిదా వేస్తే దాని ప్రభావం ఎన్నికలపై పడుతుందని భావించి తాము వాయిదావేయలేమని ప్రభుత్వానికి లేఖ రాయడం నిజంగా సంచలనమే. అనూరాధ ఐపీఎస్ అధికారి. మాజీ పోలీసు అధికారి సురేంద్ర బాబు సతీమణి. మంచి అధికారిగా పేరుంది. అలాంటి అనూరాధ పరీక్షను వాయిదా వేయకుండా తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి ఇప్పటికే న్యాయస్థానంలో కేసులు నడుస్తున్నాయి. అనేక మంది అభ్యర్థులు పరీక్షలను వాయిదా వేయాలంటూ ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. ఆందోళనకు కూడా దిగారు. అందుకే ప్రభుత్వం చివరి నిమిషంలో వాయిదా వేయాలంటూ ఏపీపీఎస్సీని కోరింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, రోస్టర్ విధానాన్ని సవరించాల్సి ఉన్నందున వాయిదా వేయాలని కోరినా అనూరాధ మాత్రం నిబంధనల మేరకే నడుచుకున్నారన్న ప్రశంసలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి

# పవన్ ఎక్కడా అని ప్రశ్నలు

నెల్లూరు, ఫిబ్రవరి 24, ఏపీ వ్యాప్తంగా గ్రూప్ 2 అభ్యర్థుల ఆందోళనలు కొనసాగాయి. రాష్ట్ర విధానంలో తప్పులు సరిచేయకుండా పరీక్షలు నిర్వహించడంపై అభ్యర్థులు ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. అదే సమయంలో అభ్యర్థుల ఆందోళనను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించింది. ఏపీపీఎస్సీకి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కానీ ఆ లేఖకు ఏపీపీఎస్సీ నుంచి తగిన స్పందన రాలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. గ్రాడ్యుయేట్స్ కు ప్రయోజనం కల్పించే నిర్ణయాన్ని తీసుకోలేమని ఏపీపీఎస్సీ కార్యదర్శి తేల్చి చెప్పినట్లు సమాచారం. అయితే సీఎం చంద్రబాబు లేఖ రాసిన స్పందించకపోవడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రోస్టర్ విధానంతో తమకు నష్టం జరుగుతుందని.. ఎటువంటి పోస్టులు తమకు దక్కే అవకాశం లేదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. నోటిఫికేషన్ లో రోస్టర్ మార్చిన తర్వాతే ప్రధాన పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు ఆందోళన బాట పట్టారు. అయితే ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం ఉద్రిక్తంగా మారింది. దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది.మరోవైపు దీనిపై స్పందించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ. గ్రూప్ 2 అభ్యర్థుల వ్యవహారంపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ గందరగోళానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు వాయిదా వేయిస్తున్నామంటూ చెప్పి.. మరోవైపు తమ చేతుల్లో లేదని చెప్పడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అన్నారు. నిన్న అభ్యర్థుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లు విద్యాశాఖ మంత్రి ట్వీట్ చేశారని.. ఇప్పుడు మళ్లీ ఇలా అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడ అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇప్పటికే



చంద్రబాబు తో వాటి లోకేష్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిలిపి వేసేందుకు ప్రయత్నం చేశారని.. కానీ జగన్ సర్కార్ చేసిన తప్పిదంతో వీలు కాలేదని టిడిపి కూటమి శ్రేణులు సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అవుతున్నాయి. అయితే ఇటువంటి క్లిష్ట సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంతవరకు ఈ అంశంపై స్పందించలేదు. దీంతో డిప్యూటీ సీఎం ఎక్కడ అని ప్రశ్నించేవారు ఎక్కువవుతున్నారు. సోషల్ మీడియాలో సైతం ఆయన పైనే ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.2023 డిసెంబర్లో గ్రూప్ 2 పరీక్ష నోటిఫికేషన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విడుదలైంది. కానీ అప్పట్లో రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడారని.. రోస్టర్ విధానం పెట్టిందే జగన్మోహన్ రెడ్డి అని టిడిపి కూటమి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. దీనికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రియాక్ట్ అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనే ఏపీపీఎస్సీ ఉంటుంది కదా.. ఒక రాష్ట్రానికి సీఎం లేఖ రాస్తే ఏపీపీఎస్సీ స్పందించకపోవడం ఏంటనేది అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. అదే సమయంలో ఏపీపీఎస్సీ బోర్డులో వైయస్సార్ కాంగ్రెస్ మనుషులు ఉన్నారని టిడిపి శ్రేణులు అనుమానిస్తున్నాయి. ఇటువంటి గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ ఎలా స్పందిస్తారు అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.

==============================

# నానో టెక్నాలజీతో విమాన రాజగోపురం

నల్గొండ, ఫిబ్రవరి 23,

ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు.యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు.ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్ఠించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు.

16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మీ, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి.మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు ప్రారంభించారు. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.

# రెస్క్యూ ఆపరేషన్ కు ఇబ్బందులు

నల్గొండ, ఫిబ్రవరి 23

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్. మంత్రులతో మాట్లాడారు సీఎం. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులను అప్రమత్తం చేశారు.మరోవైపు సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు రెండో రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆర్మీ, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు విశ్వప్రయత్నాలు చేశాయి. అయినా ఫలితం లేకపోయింది. టీబీఎం మెషిన్ సమీపం వరకు వెళ్లారు. బాధితుల పేర్లు పెట్టి పిలిచినా ఎలాంటి సమాచారం లేదు. టన్నెల్ లోపల అంతా బురదమయంగా మారింది.టీబీఎం యంత్రంపై భాగం కుంగిపోయింది. దీంతో ఇతర పరికరాలు అడ్డంగా మారడంతో ముందుకెళ్లలేని పరిస్థితి అక్కడ తలెత్తింది. ఉమ్మడి కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ–ఎస్ఎల్‌బీసీ సొరంగంలో శనివారం ఉదయం పైకప్పు కూలింది. ఘటన సమయంలో లోపల 8 మంది చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు రాష్ట్రప్రభుత్వంతోపాటు సైన్యం పని చేస్తోంది.శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ ఘటన వద్ద సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతూ ఉన్నాయి. 14వ కిలోమీటరు వద్ద సొరంగంలో చిక్కుకున్నకార్మికులను కాపాడటం రెస్క్యూ బృందాలకు అత్యంత సవాల్‌గా మారింది. పైగా టన్నెల్‌లోకి నీరు వచ్చింది. దీంతో లోపలంతా బురద మారింది. ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లటం సిబ్బంది ఇబ్బందికరంగా మారింది.నెమ్మదిగా కష్టపడి టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు వెళ్లాయి రెస్క్యూ బృందాలు. అక్కడ ఎక్కువ స్థాయిలో బురద ఉండడం గమనించారు. బోరింగ్ మెషిన్‌కు అవతలి వైపు కార్మికులు ఉన్నారు. బృందాలు మైక్‌తో గట్టిగా కేకలు వేసినా అటువైపు నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నది ఎన్‌డీఆర్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ మాట. టన్నెల్ లోపల పేరుకుపోయిన బురద నీటిని తొలగించేందుకు సహాయక బృందాలు నిమగ్నమయ్యాయి. ప్రధానంగా లోకోమోటివ్ ట్రైన్, కన్వేయర్ బెల్ట్‌లను ఉపయోగించి సొరంగం లోపల 13.5 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించారు. 11 నుంచి 13 కిలో మీటర్ల మధ్య ప్రాంతం నీటితో నిండి ఉందన్నారు. ప్రస్తుతం నీటిని తొలగించే ప్రక్రియలో చేపట్టినట్టు అధికారులు తెలిపారు. అది పూర్తయిన తర్వాత రెస్క్యూ కార్యకలాపాలను ప్రారంభిస్తామని తెలియజేశారు.టన్నెల్ లోపల నీటిని భారీ మోటార్లు పెట్టి శ్రీశైలం జలాశయంలోకి ఎత్తి పోస్తున్నాయి సహాయక బృందాలు. ఇందుకోసం ఐదు హైకెపాసిటీ పంపులను వినియోగించారు. లోపల విద్యుత్ సరఫరా లేని చోట కూలిపోయిన ఇనుప రెయిలింగ్, రాడ్లను తొలగించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎక్కువ కాంతి వెదజల్లే లైట్లను సొరంగంలోకి తీసుకెళ్లారు.అడ్డంగా ఉన్న ఇనుప కడ్డీలను తొలగిస్తే ఘటన జరిగిన ప్రాంతానికి సహాయక బృందాలు వెళ్లడానికి వీలవుతుందని చెబుతున్నారు ఇంజినీరింగ్ అధికారులు. సొరంగంలో విద్యుత్, సమాచార వ్యవస్థల వైర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదంతా అడవీ ప్రాంతం కావడంతో కనీసం మొబైల్ సిగ్నల్స్ అందుబాటులోకి రాలేదు. దీంతో సహాయక టీమ్‌లు హై ఫ్రీక్వెన్సీ పరికరాలతో ప్రత్యేకంగా యాంటెనాలు రెడీ చేశారు. సమాచార వ్యవస్థ కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ ప్రత్యేకంగా ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసింది

# బాలీవుడ్ కు లైఫ్ ఇచ్చిన చావా

ముంబై, ఫిబ్రవరి 24, బాలీవుడ్ లో ఇటీవలే భారీ అంచనాల నడుమ విడుదలైన 'చావా' చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద సృష్టిస్తున్న ప్రకంపనలు సృష్టిస్తున్నాయి, పుష్ప 2 తర్వాత బాలీవుడ్ బాక్సాఫీస్ మరోసారి వెలిగిపోతుంది. ఛావా సినిమాకు కలెక్షన్ల వర్షం కురుస్తుంది. విక్కీ కౌశల్ హీరోగా లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన వసూళ్లు సాధిస్తుంది. 3 రోజుల్లోనే 100 కోట్ల క్లబ్బులో చేరిపోయింది ఛావా. ఈ దూకుడు చూస్తుంటే 400 కోట్లు ఈజీనే అనిపిస్తుంది.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరోచిత గాథను డైరెక్టర్ లక్ష్మణ్ అద్భుతంగా చూపించడంతో ఈ సినిమాకి నార్త్ ఇండియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా హీరో విక్కీ కౌశల్ అద్భుత నటన ప్రేక్షకుల చేత కన్నీళ్లు పెట్టించేలా చేసింది. కచ్చితంగా ఈ సినిమాతో ఆయన నేషనల్ అవార్డుని అందుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదని చూసిన ప్రతీ ఒక్కరు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మొదటి వారంలో 247 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, రెండవ వారం లోనూ అదే తరహా జోరుని కనబరుస్తూ ముందుకు దూసుకుపోతుంది. 9వ రోజు ఈ చిత్రానికి కేవలం బుక్ మై షో యాప్ నుండి 9 లక్షల టిక్కెట్లు అమ్ముడుపోయాయి. కేవలం 'పుష్ప 2' కి తప్ప ఈ రేంజ్ టికెట్ సేల్స్ ఇప్పటి వరకు ఏ సినిమాకి జరగలేదు.. ఇప్పుడు సీన్ చూస్తుంటే పుష్పని కూడా చావా క్రాస్ చేస్తుందని టాక్ నడుస్తోంది.బాక్స్ ఆఫీస్ వసూళ్లు అయితే 9వ రోజు దాదాపుగా 44 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లు వచ్చాయట. ఇది సాధారణమైన విషయం కాదు. ఇక పదవ రోజు అయితే బుక్ మై షో యాప్ లో దాదాపుగా 10 లక్షల టిక్కెట్లు అమ్ముడుపోయాయని టాక్. ఇండియా వెర్సస్ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ఉన్నప్పటికి ఈ రేంజ్ వసూళ్లు అంటే ఆడియన్స్ లో ఈ సినిమాకి ఉన్నటువంటి మౌత్ టాక్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. అక్కడి ట్రేడ్ పండితులు అందిస్తున్న ముందస్తు సమాచారం ప్రకారం ఈ సినిమాకి పదవ రోజు 60 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయట. మొత్తం మీద 9 రోజులకు 293 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, పది రోజులకు గాను 353 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లను రాబడుతుందని అంటున్నారు.ఇప్పట్లో ఈ సినిమా వసూళ్లు తగ్గేలా కనిపించడం లేదు. వచ్చే వారం తో ఈ సినిమా 500 కోట్ల రూపాయిల క్లబ్ లోకి చేరనుంది. అయితే ఈ సినిమా తెలుగు వెర్షన్ రిలీజ్ కి డిమాండ్ మామూలు రేంజ్ లో లేదు. మన ఆడియన్స్ మేకర్స్ ని ట్యాగ్ చేసి, కచ్చితంగా ఈ సినిమాని తెలుగు లో రిలీజ్ చేయాలనీ ప్రతీ రోజు ట్విట్టర్ లో డిమాండ్ చేస్తూనే ఉన్నారు. గతేడాది స్త్రీ 2 తర్వాత మరే హిందీ సినిమాకు వందల కోట్ల వసూళ్లు రాలేదు. బాలీవుడ్ మళ్లీ గాడి తప్పుతుందా అనుకుంటున్న సమయంలో ఛావాకు వస్తున్న వసూళ్లు చూసి ఊపిరి పీల్చుకుంటున్నారు దర్శక నిర్మాతలు. ఈ ఊపు రాబోయే సినిమాలకు ఉపయోగపడితే అదృష్టమే. త్వరలోనే సికిందర్‌తో రాబోతున్నారు సల్మాన్ ఖాన్. తెలుగు లో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారని, ఈ చిత్రానికి తెలుగు వెర్షన్ లో జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెప్తాడని, రాజమౌళి ప్రొమోషన్స్ లో పాల్గొంటాడని, ఇలా ఎన్నో రకాల రూమర్స్ ఉన్నాయి. వీటికి సంబంధించి అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఒకవేళ తెలుగు లో రిలీజ్ చేస్తే ఫుల్ లో రన్ మరో వంద కోట్ల రూపాయిల గ్రాస్ అదనంగా రావొచ్చు.

# కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దు సంగీత దర్శకుడు మణిశర్మ

హైదరాబాద్

కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవడం, ఆనందంగా ఉన్నప్పుడు పొంగిపోవడం చేయకూడదని ప్రతి ఒక్కరు స్థితప్రజ్ఞత అలవాటు చేసుకోవాలని ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ అన్నారు. ఫిలింనగర్ లోని గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఫైవ్ ఫింగర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగీత దర్శకుడు మణిశర్మ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవడంతోపాటు ఎంచుకున్న లక్ష్యాలను చేదిస్తూ ముందుకు సాగాలని, ఆ ప్రయాణంలో ఒక్కోసారి ఓటమి ఎదురైనా కూడా నిరుత్సాహపడకుండా మళ్ళీ మళ్ళీ ప్రయత్నించి విజయాన్ని సాధించాలని అన్నారు. బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులతోపాటు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల కోసం ఫైవ్ ఫింగర్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు వేణు కళ్యాణ్ పరీక్ష సందర్భంగా విద్యార్థులు భయపడవద్దని మానసికంగా దృఢంగా ఉండాలని మన కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫిలింనగర్ లోని వివిధ పాఠశాలలు చెందిన 600 మంది పిల్లలకు పరీక్ష స్టేషనరీ వస్తువులు ఉచితంగా అందజేశారు.

# కరంజి రోడ్డు నిర్మాణంలో జాప్యం

## ఎన్నికలను బహిష్కరించిన పట్టభద్రులు

ఆదిలాబాద్‌భీంపూర్ మండలం కరంజి రోడ్డు నిర్మాణంలో జాప్యంపై నిరసన మొదలయింది. ప్రజా ప్రతినిధుల నిర్లక్షన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలు బహిష్కరించాలని తీర్మానం చేసారు. రోడ్డు మంజూరై దశబ్దంన్నర కాలం గడుస్తున్నా నిర్మాణంలో జాప్యాన్ని పట్టభద్రులు ఎండగట్టారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యేవరకు అన్ని ఎన్నికలు బహిష్కరిస్తామని స్పష్టం చేసారు.

# వీణారెడ్డి ఎవరు...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24, (న్యూస్ పల్స్)

భారత్‌లో ఎన్నికల సమయంలో ఓటింగ్ శాతం పెంచేందుకు అంటూ బైడెన్ గవర్నమెంట్ 21 మిలియన్ డాలర్లు అంటే దాదాపుగా రూ.180 కోట్లు కేటాయించింది. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యూఎస్ఏఐడీ) కింద ప్రతీ సారి ఎన్నికలు జరిగినప్పుడు ఈ నగదు ఇస్తూ ఉంటారు. అయితే ఈ సాయాన్ని ఈ సారి మేము ఎందుకు ఇవ్వాలని భారత్ దగ్గర బోలెడు డబ్బు ఉందని చెప్పి ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. అయితే అసలు ఈ డబ్బులతో ఇండియాలో ఏం చేశారన్నది రకరకాల చర్చలను దారి తీస్తోంది. ఇప్పుడు అది మోడీని ఓడించడానికి బైడెన్ ప్రభుత్వం చేసిన పనిగా గుర్తించారు. భారత్ లో ఎవరినో గెలిపించేందుకు బైడెన్ ప్రయత్నం చేసిందని ఆయన అంటున్నారు.ఇపుడు ఇదే అంశం అధికార బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య పరస్పర విమర్శలు కొనసాగుతున్నాయి. భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు యూఎస్ఏఐడీ అందజేసే సాయాన్ని నిలిపివేస్తున్నట్లు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని అమెరికా గవర్నమెంట్ ఎఫిషియెన్సీ విభాగం (డోజ్) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సాయం నిలివేతను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమర్ధించారు. అంతేకాదు, భారత ఎన్నికల్లో జో బైడెన్ జోక్యం చేసుకున్నారని ఆయన పరోక్షంగా ఆరోపించడం సంచలనంగా మారింది.డబ్బులను కేటాయించడంతో పాటు యూఎస్ ఎయిడ్ తరపున ఎన్నికల్లో పని చేసేందుకు వీణా రెడ్డి అనే మహిళను బైడెన్ గవర్నమెంట్ ఇండియాకు పంపింది. ఇక్కడ ఆమె ఎన్నికల టైంలో చురుగ్గా వ్యవహరించారు. 2021లో భారత్‌కు వచ్చి 2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి అమెరికా వెళ్లారని అధికార బీజేపీకి చెందిన ఎంపీ మహేశ్ జత్మలానీ ఆరోపించారు. ఆ సమయంలో వీణా రెడ్డి పాత్రపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ట్విట్టర్ లో పోస్ట్ పెట్టారు. దీంతో వీణారెడ్డి పేరు ప్రస్తుతం వార్తల్లో నిలిచింది.వీణారెడ్డి భారతీయ అమెరికన్.. యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్ఏఐడీ) ఇండియా-భూటాన్ మిషన్‌కు ఆమె 2021-24 సమయంలో డైరెక్టర్‌గా వ్యవహరించారు. భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు అమెరికా సాయం చేయడంలో తాను కీలకంగా వ్యవహరించినట్లు ప్రచారం జరుగుతోంది. భారత్ ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్టు ట్రంప్ ఆరోపించారని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని ఎంపీ జత్మలానీ కోరారు.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. 2012లో ఎన్నికల కమిషన్, యూఎస్ఏఐడీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది ఓటింగ్ పెంచడానికి అని చెబుతున్నప్పటికీ బీజేపీ మాత్రం ఏదో కుట్ర ఉందని అనుమానాలు వ్యక్తం చేస్తుంది. ఇప్పుడు వీణారెడ్డి దేశంలో ఉన్న సమయంలో ఏం చేసిందో దర్యాప్తు చేయాలన్న డిమాండ్ ఈ కారణంగానే చేస్తోంది. వీణారెడ్డి ని యూఎస్ ఎయిడ్ కోసం నియమించినప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించిన ట్వీట్ కూడా వైరల్ గా మారింది .

# భారత్ పై ట్రంప్ పన్నుల భారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24, (న్యూస్ పల్స్)

భారత్ నుంచి అధికంగా ఎగుమతులు జరిగే దేశాల్లో అమెరికా మొదటి స్థానంలో ఉంటుంది. వ్యవసాయ రంగం నుంచి మొదలుకుని ఫార్మా రంగం వరకు.. అనేక రంగాల్లో మన ఉత్పత్తులు అమెరికా మార్కెట్లోకి అడుగు పెడుతున్నాయి. అక్కడ నుంచి మన దేశానికి పెద్ద ఎత్తున ఉత్పత్తులు వస్తున్నాయి. కానీ.. మన పంపించే ఉత్పత్తులపై అమెరికా నామమాత్రపు సుంకాలు విధిస్తుంటే.. భారత్ మాత్రం భారీగా సుంకాలు, టారీఫ్ లు విధిస్తోంది. ఈ విషయమై.. ఇప్పటికే అనేక సార్లు అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్న ట్రంప్.. ప్రతికార పన్నుల విధానాన్ని అమలు చేస్తానంటూ ప్రతీన బూనాడు. అదే జరిగితే.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగిపోతాయని అంచనా వేస్తున్నారు. ఈ టారిఫ్ ల విలువ ఎంతో తెలుసా.. ఏకంగా రూ.61 వేల కోట్లు. అవును.. ఈ మేరకు మన దేశీయ పరిశ్రమలు అదనంగా అమెరికాకు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.ఇటీవల మోదీ పర్యటనలోనూ ప్రతీకార ట్యాక్స్ లు ఉంటాయని తెలిపిన ట్రంప్.. ఏప్రిల్ మొదటి తారీఖున నూతన ట్యాక్సులపై క్లారిటీ ఇస్తానని ప్రకటించారు. దాంతో.. ఏం జరుగునుంది, ఏ విభాగాల్లో ట్యాక్సులు పెరగనున్నాయనే ఆందోళన దేశీయ ఎగుమతిదారుల్లో నెలకొని ఉంది. ఇప్పటి వరకు ఇరు దేశాల మధ్య ఉన్న వాణిజ్య అంతరం, ఇతర ట్యాక్స్ విధించే అవకాశాలున్న ఉత్పత్తుల జాబితాలోని వస్తువుల ఎగుమతుల పరిమాణాన్ని పరిశీలిస్తే.. ఏటా 7 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.61,000 కోట్లు.. మన నుంచి ట్రంప్ వసూలు చేసే అవకాశాలున్నాయంటున్నారు. అయితే.. ట్రంప్ నూతన ట్యాక్సులు ప్రకటించాకే.. పూర్తి స్థాయి క్లారిటీ వస్తుందని అంటున్నారు. అప్పుడే.. మన ఎగుమతులపై ఎలాంటి ప్రభావం ఉండనుందో అంచనాలు రాగలుగుతామని ప్రభుత్వ అధికారులు అంటున్నారుఅమెరికా-భారత్ మధ్య వాణిజ్యంలో.. భారతే పై చెయ్యిలో ఉంది. మన దేశం నుంచే అత్యధిక ఎగుమతులు జరుగుతున్నాయి. గతేడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యాన్ని పరిశీలిస్తే.. భారత్ నుంచి 74 బిలియన్ డాలర్ల మేర ఉత్పత్తులు అమెరికాలోకి వెళితే.. అక్కడి నుంచి మన దగ్గరకు 42 బిలియన్ డాలర్ల మేర మాత్రమే దిగుమతులు జరిగాయి. అదే తీరుగా.. ట్రంప్ ఆరోపిస్తున్న పన్నుల విధానాన్ని పరిశీలిస్తే.. మన దేశం అమెరికా ఉత్పత్తులపై సరాసరి 11 శాతం టారిఫ్ వసులూ చేస్తుండగా, అమెరికాలోమాత్రం 2.8 శాతమే కావడం గమనార్హం. రెండు దేశాల మధ్య టారిఫ్ వ్యత్యాసం 8.2% అధికం గా ఉండడమే ట్రంప్ ఆగ్రహానికి కారణం.



ఇక విభాగాల వారీగా పరిశీలిస్తే.. భారత్ నుంచి వివిధ రసాయనాలు, లోహ ఉత్పత్తులు, ఆర్నమెంట్లు, ఆటోమొబైల్, ఫార్మా, ప్రాసెసింగ్ ఫుడ్ రంగాలపై ఎక్కువగా ప్రభావం పడనుంది. కాగా.. అభరణాల విభాగంలో.. ముత్యాలు, రత్నాభరణాలు వంటివే అత్యధికంగా.. 8.5 బి. డాలర్ల మేర ఉత్పత్తులు అమెరికాకు పంపించాము. ఆ తర్వాత అత్యధికంగా ఫార్మా 8 బి.డా, పెట్రో రసాయన ఉత్పత్తులు 4 బి.డా మేర ఎగుమతి అయ్యాయి. ఇక.. అమెరికా నుంచి మన దేశానికి వచ్చిన ఉత్పత్తుల్లో చెక్క ఉత్పత్తులు, మెషినరీ ఐటమ్స్ పై 7%, పాదరక్షలు, రవాణా సామగ్రిపై 15-20% శాతం పన్నులు వసూలు చేసిన భారత్.. ఆహార వస్తువులపై 68% శాతం టారిఫ్ లను రాబట్టింది. దేశీయ ఆహార పరిశ్రమను రక్షించుకునేందుకు ఇలా.. భారీ సుంకాల్ని అమలు చేస్తున్నట్లు చెబుతున్నారు. కానీ.. ఇరువైపుల నుంచి చూసినప్పుడు ఇది ఆమోదయోగ్యం కాదు అంటున్నారు.. అమెరికన్ అధికారులు.ఇక.. ఈ రంగాల కంటే వ్యవసాయ ఉత్పత్తులు, మోటార్ సైకిళ్లపై విధిస్తున్న పన్నులపై ట్రంప్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. అత్యంత ప్రాధాన్య దేశం (ఎమ్ఎఫ్ఎన్) కింద మన వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికా కేవలం 5% టారిఫ్ నే వసూలు చేస్తోంది. కానీ.. మనదేశం మాత్రం అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులపై ఏకంగా 39% పన్నులు రాబడుతోంది. అలాగే.. అమెరికా మోటార్ సైకిళ్లపై అయితే 100% సుంకం అమలు చేస్తూ.. దిగుమతుల్ని నియంత్రించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సందర్భంలో.. మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే మోటార్ సైకిళ్లపై అమెరికా 2.4% టారిఫ్ మాత్రమే విధిస్తున్నట్లు వాషింగ్టన్ స్పష్టం చేస్తోంది. ఇలా.. అనేక రకాల వివాదాలున్న నేపథ్యంలో.. ట్రంప్ ప్రతీకార టారిఫ్ లను విధిస్తే.. మన ఎగుమతిదారులకు మరింత భారం తప్పదు అంటున్నారు. ఈ పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం మేలని అంటున్నారు.

# అక్కడ కెసిఆర్.. ఇక్కడ జగన్.

హైదరాబాద్, ఫిబ్రవరి 24,

రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్షాలు అలెర్ట్ అవుతున్నాయి. విపక్ష నేతలు బయటకు రావడం ప్రారంభించారు. అధికార పార్టీతో తేల్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయారు కేసీఆర్. అయితే ఓటమి తర్వాత ఆయన పెద్దగా యాక్టివ్ గా లేరు. సుమారు 14 నెలల అనంతరం ఆయన పార్టీ కార్యాలయానికి వచ్చారు. సమీక్షలు మొదలుపెట్టారు. ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి జనం బాట పడుతున్నారు. పార్టీ నేతల పరామర్శతో పాటు గుంటూరు మిర్చి యార్డు రైతులను పరామర్శించారు. ఉగాది నుంచి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని చూస్తున్నారు. అయితే ఆ ఇద్దరు నేతలు ఆరు నెలల వ్యవధిలోనే అధికారాన్ని కోల్పోవడం విశేషం.వరుసగా రెండుసార్లు తెలంగాణలో అధికారంలోకి వచ్చారు కెసిఆర్. 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో విజయం సాధించింది కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్. 2018లో సైతం రెండోసారి అధికారంలోకి రాగలిగింది. 2023 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీ గెలిచింది. 14 నెలల అనంతరం కెసిఆర్ పార్టీ కార్యాలయానికి వచ్చారు. పార్టీ నేతలతో మాట్లాడారు. వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు, ప్రభుత్వ వైఫల్యాలతో ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని.. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమని తేల్చి చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా మూడున్నర ఏళ్ల కాలం ఉంది. తప్పులు సరిదిద్దుకునేందుకు సమయం కూడా ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం బలహీనం కావడం, తెలంగాణ కాంగ్రెస్ లో సైతం వర్గాలు నడుస్తుండడంతో కెసిఆర్ మరింత యాక్టివ్



అవుతున్నారు.ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి చాలా రకాలుగా యాక్టివ్ అవుతున్నారు. పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్తున్నారు. అయితే వారి స్థానంలో కొత్త నియామకాలు చేపడుతున్నారు. పార్టీ నేతలపై దాడులతో పాటు కేసులను ప్రశ్నిస్తున్నారు. ఉగాది నుంచి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని తేల్చి చెబుతున్నారు. అయితే ఇక్కడ కూడా టిడిపి కూటమికి నాలుగేళ్ల సమయం ఉంది. ఆపై అపర చాణిక్యుడు చంద్రబాబు ఉన్నారు. అంత ఈజీ కాదని తెలిసినా జగన్మోహన్ రెడ్డి మాత్రం పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ధైర్యం పెంచే ప్రయత్నం చేస్తున్నారు.అయితే ఒకేసారి స్నేహితులిద్దరూ తెరపైకి రావడం చర్చకు దారితీస్తోంది. వీరిద్దరూ పరస్పర రాజకీయ ప్రయోజనాలు చేసుకున్న వారే. కానీ ఇద్దరు తమ సొంత రాష్ట్రాల్లో ఓడిపోయారు. భారీ అంచనాలతో రంగంలోకి దిగి చతికిల పడ్డారు. అయితే ఇప్పుడు ఒకేసారి ఇద్దరు క్రియాశీలకం కావడం మాత్రం చర్చకు దారితీస్తోంది. ఒక ప్రత్యేక వ్యూహంతోనే ఇద్దరు ఒకేసారి జర్నీ ప్రారంభించినట్లు అర్థమవుతోంది. చూడాలి వారి వ్యూహం ఎంతవరకు ఫలిస్తుందో.

# ఆలయాలకు ర్యాంకులు..

విజయవాడ, ఫిబ్రవరి 24

కాణిపాకం వరసిద్ధి వినాయకుడి ఆలయం భక్తుల నుంచి మంచి మార్కులు కొట్టేసింది. ఆలయాల గురించి భక్తుల్లో ఉన్న అభిప్రాయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా తీసుకుంటోందివసతులు, దర్శనం త్వరగా జరగడం, ప్రసాదం రుచి వంటి అంశాలపై భక్తుల నుంచి ఏపీ ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయాలు సేకరించింది. ఈ మేరకు పలు ఆలయాలకు ర్యాంకులు ఇచ్చింది. ఇందులో కాణిపాకం ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో శ్రీకాళహస్తి, తృతీయ స్థానంలో ద్వారకా తిరుమల, ఆ తర్వాతి స్థానంలో విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం, శ్రీశైలం, అన్నవరం ఆలయాలు ఉన్నాయి..ఈ గత నెల 20 నుంచి ప్రతి వారం సగటున 30,000 మంది భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకుని పలు వివరాలు తెలిపింది. భక్తుల నుంచి వసతులు, దర్శనం త్వరగా జరగడం, ప్రసాదం రుచి గురించి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పింది. ఆయా అంశాల్లో ప్రతి ప్రశ్నకు సంబంధించి ఆయా ఆలయాలకు వేర్వేరు ర్యాంకులు వచ్చాయి.మూడింటికి కలిపి చూస్తే కాణిపాకం ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో శ్రీకాళహస్తి, తృతీయ స్థానంలో ద్వారకా తిరుమల, ఆ తర్వాతి స్థానాల్లో విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం, శ్రీశైలం, అన్నవరం ఆలయాలు ఉన్నాయి.ఆ మూడు అంశాల్లో భక్తుల నుంచి కాణిపాకం వరసిద్ధి వినాయకుని ఆలయం గురించి మంచి అభిప్రాయాలు రావడంతో ఆ ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవడంలో భాగంగా దేవాలయాల్లో అందిన మౌలిక వసతులు, వాష్‌రూమ్స్, రవాణా వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు.ఏడు ఆలయాల్లో కలిపి దర్శనాల సమయంపై 78 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతతో పాటు రుచిపై 84 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆలయాల్లో భక్తులు నుంచి సంతృప్తి స్థాయి 95 శాతం ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకుఆంధ్రప్రదేశ్ సర్కారు ఆదేశించింది.

# బీజేపీ అభ్యర్దులను గెలిపించాలి

ఆదిలాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని ప్రముఖులు, మేధావుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రార్థిస్తున్నాను. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు గతంలో అద్వాని ఆధ్వర్యంలో జరిగిన రాతయాత్ర లో ఆ రోజు ఆదిలాబాద్ జిల్లా ప్రజలు చూపిన చొరవ బ్రహ్మ రథం పట్టిన తీరును మర్చిపోలేను. గత ఎన్నికల్లో 4ఎమ్మెల్యే స్థానలను ఓ ఎంపీ స్థానాన్ని కట్టబెట్టి మరోసారి బీజేపీకి అండగా నిలబడి బీజేపీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. పస్తుతం జరుగుతున్నా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా చాలా ప్రాధాన్యత ఉన్న ఎన్నికలు ఈ ఎన్నికల్లో మీరు ఖచ్చితంగా బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు అండగా నిలబడాలని అన్నారు.

# రంగంలోకి నేవీ, ఎన్డీఆర్ఎఫ్

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 23

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది.నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో ాఃఅ టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హోల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హోల్ టెక్నిక్ ద్వారా బొగ్గు? గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు.

# సొరంగంలో నడిచి? రెస్క్యూ టీంకు భరోసగా నిలిచి?

నాగర్ కర్నూలు

13.9 కిలోమీటర్లలో సొరంగంలో 13.8 కిలోమీటర్లు ప్రయాణించి మంత్రి జూపల్లి కృష్ణారావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అందులో 6.8 కిలో మీటర్లు లోకో ట్రైన్ లో ప్రయాణించి అక్కడి నుంచి కన్వేయర్ బెల్ట్ పై ఏడు కిలోమీటర్ల కాలినడకన వెళ్లారు. రెస్క్యూ టీంకు అండగా నిలబడి, వారికి భరోసా కల్పించారు. 70 ఎడ్ల వయసులో మంత్రి జూపల్లి చేసిన సాహసాన్ని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సహాయక చర్యల్లో స్వయంగా పాలుపంచుకుని ప్రజాప్రతినిధిగా బాధ్యతాయుతమైన పాత్ర పోషించారని అభినందనలు కురిపించారు. రెండు రోజులు క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలను మంత్రి జూపల్లి పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు సహాయక చర్యల పురోగతిని తెలుసుకుంటున్నారు.

# యూరియా కోసం రైతులు మండుటెండల్లో తంటాలు పడుతుంటే..

– మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ మొన్న మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేస్తే, నేడు జగిత్యాలలో రైతులు పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు క్యూలో పెట్టిన పరిస్థితి వుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని రైతుల కన్నీళ్ల కడగండ్లను పునరావృతం చేస్తున్నది కాంగ్రెస్ సర్కారు. బీఆర్ఎస్ పాలనలో రైతే రాజుగా ఉన్న తెలంగాణలో రైతన్నను నట్టేట ముంచి, నడి రోడ్డు మీదకు తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుంది. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. యూరియా కోసం రైతులు మండుటెండల్లో తంటాలు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దుర్మార్గం. రైతు డిక్లరేషన్ అని దగా చేసి, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో మోసం చేసారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కంట నీరు పెట్టిస్తున్నరు.

# 37 కిలోమీటర్లు..24 స్టేషన్లు

## మెట్రో అప్ డేట్ డిటైల్స్...

హైదరాబాద్, ఫిబ్రవరి 23, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై కీలక ప్రకటన వచ్చేసింది. ఇన్ని రోజులు ప్రతిపాదనలు, డీపీఆర్ అంటూ రకరకాల ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఇప్పుడు మాత్రం హైదరాబాద్ మెట్రోరైలు సంస్థే అధికారికంగా ప్రకటించింది. స్టేషన్లు, విస్తరణ ప్రాంతాలు అన్నింటినీ మ్యాప్స్‌తోపాటు ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. మెట్రో రైలు మార్గాన్ని శంషాబాద్ ఎయిపోర్టు వరకు విస్తరించాలని ఎప్పటి నుంచే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వాలు ప్రకటించడమే తప్ప అధికారిక ప్రకటన రాలేదు. తొలిసారి హైదరాబాద్ మెట్రో సంస్థ దీనిపై స్పష్టమైన ప్రకటన చేసింది. రెండో దశ మెట్రో నాగోల్ నుంచి రాజీవ్ గాంధీ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు విస్తరించబోతున్నట్టు తెలిపారు. దాదాపు 37 కిలోమీటర్లు ఉండే ఈ రూట్‌లో 24 స్టేషన్లు రానున్నాయి. మెట్రో సంస్థ చెప్పినట్టు ఆ స్టేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ రూట్‌ను ప్రత్యేకంగా ఉంచోతున్నట్టు స్పష్టమవుతోంది. అందుకే స్టార్టింగ్ పాయింట్ కనెక్టింగ్ పాయింట్స్‌కు ఎయిర్‌పోర్టు అని ప్రత్యేకంగా మార్కింగ్ చేశారు. నాగోల్(ఎయిర్ పోర్టు), నాగోల్ ఎక్స్ రోడ్డు, అల్కాపురి, కామినేని హస్పిటల్, ఎల్బీనగర్(ఎయిర్ పోర్ట్), బైరమాల్‌గూడ, మైత్రీనగర్, కర్మాన్‌ఘాట్, చంపాపేట్, ఓవైసీ హస్పిటల్, డీఆర్డీఓ, కంచాన్ బాగ్, బాలాపూర్ రోడ్డు, చాంద్రాయన్ గుట్ట, బండ్లగుడ రోడ్, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, ఆరాంఘర్, న్యూ హైకోర్టు, గగన్ పహడ్, శాతంరాయి, సిద్దాంతి, శంషాబాద్, కార్గో, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ లను ప్రత్యేక స్టేషన్‌లుగా చేయనున్నారు. ప్రస్తుతం సర్వీస్ అందిస్తున్న మెట్రో కేవలం 69 కిలోమీటర్లు మాత్రమే. ఇప్పుడు దాదాపు 161.4 కిలోమీటర్ల మేరకు విస్తరంచబోతున్నారు. దీంతో మొత్తం కలిసి 230 కిలోమీటర్లకుపైగా ప్రాంతానికి మెట్రో సర్వీస్లు అందుతాయి. ఇప్పటి వరకు ఢిల్లీ మెట్రో మాత్రమే ఎక్కువ దూరం సర్వీస్లు అందిస్తోంది. రెండో దశ పూర్తి అయితే ఢిల్లీ స్థాయికి హైదరాబాద్ మెట్రో చేరుకుంటుంది. హైదరాబాద్ ఏ మూల నుంచి ఏ మూలైనా వెళ్లేలా రెండో దశ మెట్రో విస్తరణ చేపడుతోంది ప్రభుత్వం. ఆ ప్లాన్‌తోనే డీపీఆర్ రెడీ చేసి కేంద్రానికి పంపించారు. కేవలం ఎయిర్ పోర్టు వరకే కాకుండా కొత్త నిర్మిస్తున్న ఫోర్త్ సిటీ వరకు కూడా సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఫోర్త్ సిటీ వరకు నిర్మించే కొత్త రూట్‌ను ఔటర్ రింగు రోడ్డు పై నుంచి తుక్కుగూడ, కొంగరకలాన్, రంగారెడ్డి కలెక్టరేట్ మీర్‌ఖాన్‌పేట వరకు కొత్తగా మెట్రో రూట్ నిర్మించనున్నారు. ఈ నిర్మాణంతోపాటు ఇప్పుడు ఉన్న రూట్‌లను పొడగించనబోతున్నారు. అంటే ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు ఉన్న కారిడార్-1 కేవలం 29 కిలోమీటర్లే ఉంది. దీన్ని మరో ఇరవై కిలోమీటర్లకు విస్తరిస్తారు. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు దాదాపు 13 కిలోమీటర్లు విస్తరిస్తారు. అటు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఏడు కిలోమీటర్లు విస్తరిస్తారు. ఇలా ఈ కారిడార్ -1ను యాభై కిలోమీటర్ల వరకు విస్తరిస్తారు. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మధ్య ఉన్న రెండో కారిడార్ ప్రస్తుత నిడివి 11 కిలోమీటర్లే. దీన్ని దాదాపు 30 కిలోమీటర్ల వరకు పొడిగిస్తారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్లు విస్తరిస్తారు. జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 22 కిలోమీటర్లు పొడిగిస్తారు. ఇదే రూట్‌లో అంటే ప్యారడైజ్ వద్ద ఉన్న స్టేషన్ నుంచి బోయిన్‌పల్లి, సుచిత్ర, మేడ్చల్ వరకు 23 కిలోమీటర్లు విస్తరిస్తూ కొత్త రూట్ వేస్తారు. మూడో కారిడార్ నాగోల్ నుంచి రాయదుర్గం వరకు ఉంది. 29 కిలోమీటర్లు ఉన్న ఈ కారిడార్‌ను కూడా ముప్పైకిపైగా కిలోమీటర్లు విస్తరిస్తారు. నాగోల్ రూట్‌ను శంషాబాద్‌వరకు పొడిగించడమే కాకుండా అక్కడ ఎల్బీనగర్‌కు అనుసంధానిస్తారు. అటు రాయదుర్గం మెట్రోస్టేషన్ నుంచి కోకాపేట నియోపోలీస్ లేఅవుట్ వరకు కొత్త రూట్ నిర్మిస్తారు. ఇలా హైదరాబాద్‌లో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికి చేరుకోవాలన్నా తక్కువ టైంలోనే చేరుకునేలా మెట్రో రూట్ సిద్ధం చేసి కేంద్రానికి పంపించారు. అక్కడి నుంచి అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించబోతున్నారు.

# సూళ్లూరుపేట వద్ద మార్నింగ్ స్టార్ బస్సుకు ప్రమాదం.. 17 మందికి గాయాలు

తిరుపతి

సూళ్లూరుపేట జాతీయ రహదారిపై ఎంఆర్ గ్రాండ్ హోటల్ వద్ద సోమవారం తెల్లవారుజామున 1:30 గంటలకు మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. పాండిచ్చేరి నుండి విజయవాడ వెళ్తున్న ఈ బస్సులో 34 మంది ప్రయాణికులు ఉన్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. ప్రమాదంలో 17 మంది గాయపడగా, వారిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తరలిస్తున్నట్లు సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ తెలిపారు. ఎస్సై బ్రహ్మనాయుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# తుంగతుర్తి కాంగ్రెస్ లో ముదిరిన వర్గపోరు

నల్గొండతుంగతుర్తి కాంగ్రెస్ లో వర్గపోరు రోజుకింత ముదురుతుందే తప్ప సమసిపోవడం లేదు. కొత్త, పాత లీడర్ల ఆధిపత్యం తో రోజుకో రకంగా పంచాయతి రగులుతూనే ఉంది. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామ బిక్కేరు వాగులో చెక్ డ్యామ్ వద్ద గోదావరి జలాలకు పూజలు చేసేందుకు రాగా ఎమ్మెల్యే ముందే కాంగ్రెస్ లోని కొత్త, పాత రెండు గ్రూపులు గొడవకు దిగారు. టిఆర్ఎస్ నుంచి వచ్చిన లీడర్లు, కార్యకర్తలకే ముందల సామెల్ ప్రాధాన్యత ఇస్తున్నారని, తమను ఏమాత్రం పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పాత లీడర్లు ప్రశ్నించారు. 30 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని గత ఎన్నికల్లో ఖర్చు పెట్టుకొని సామేలును ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని, ఇప్పుడు తమను కాకుండా కొందరికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫోటోలు ఎవరివి లేకుండా ఎమ్మెల్యే సామెల్ ఒక్కరి ఫోటోనే ఎలా పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఇరు వర్గాల నాయకులు, కార్యకర్తలు పరస్పరం దూషించుకుంటూ వాగివాదానికి దిగారు. అదంతా తనకేమి పట్టనట్టుగా గోదావరి జలాలకు పూజలు చేసి ఎమ్మెల్యే సామెల్ అక్కడి నుండి వెళ్లిపోయారు..

# స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచన పోరాటయోధుడు కాటం లక్ష్మీనారాయణ

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచన పోరాటయోధుడు కాటం లక్ష్మీనారాయణ రంగారెడ్డి జిల్లా శంషాబాదులో లక్ష్మయ్య, సత్తెమ్మ దంపతులకు 1924 వ సంవత్సరంలో సెప్టెంబరు 19న జన్మించాడు. ఇతని తాత కాటం నారాయణ స్థానిక జమీందారుల అకృత్యాలను ఎదిరించిన దైర్యవంతుడు. తాత పేరుతో పాటు దైర్య సాహసాలు కూడ మనమనికి వచ్చాయి.

1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు ప్రారంభించగా నైజాము పోలీసులు లాటీలు ఝుళిపించారు. అక్కడే కాటం లక్ష్మినారాయణ సత్యాగ్రహానికి మద్దతుగా నినాదాలు



చేయగా పోలీసులు బూర్గుల రామ కృష్ణారావుని, లక్ష్మినారాయణని అరెస్ట్ చేశారు. అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది. అప్పటి నుండి లక్ష్మినారాయణ బూర్గుల రామకృష్ణా రావుని గురువుగా బావించాడు.

పోలీసులు లక్ష్మినారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచారు. ఆ జైల్లో స్థానిక నాయకులెందరో వున్నారు. అక్కడే వారి అనుభవాలను తెలుసుకున్నాడు. అతనికి జైలు జీవితం చాల మంచి పాఠాలను నేర్పింది. బయటకు వచ్చిన లక్ష్మినారాయణ న్యాయవిద్య పూర్తి చేసి బూర్గుల వారి వద్దనే జూనియర్ లాయర్ గా చేరారు. వారికి చేదోడు వాదోడుగా వుంటూ, అన్ని కార్య కలాపలాలలో క్రియా శీలక పాత్ర పోషించాడు.

లక్ష్మి నారాయణ రాజకీయ కార్యకలాపాలే గాక ఆనాటి సామాజికి సమస్యలలో కూడ పాలు పంచుకున్నాడు. నిజాం ప్రభుత్య ఆజ్ఞలను దిక్కరించి హింది పాఠశాలను స్థాపించాడు. ఖాది వ్యాప్తి, దళిత జనోద్ధరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాడు. ఆచార్య రంగా ప్రేరణతో 1945 లో లక్ష్మినారాయణ హైదరాబాదు యువ జన కాంగ్రేసు స్థాపించి తాను ప్రదాన కార్యదర్శిగా పని చేశారు.

భారత దేశానికి స్వాతంత్రం వచ్చింది, కాని నైజాము స్టేటులో విముక్తి లబించలెదు. బూర్గుల వారు, కాటం వారు ఈ విషయాన్ని ప్రపంచ నాయకుల దృష్టికి తీసుకురావాలని వారి సహకారాన్ని కోరాలని 1947 ఆగస్టు 15 న బూర్గులవారి తో కలిసి మద్రాసు చేరి రష్యా, అమెరికా, ఫ్రాన్సు వంటి దేశాలకు టెలిగ్రాములు ఇచ్చారు. కాని వారు తిరిగి హైదరాబాదులో అడుగు పెట్టగానే నైజాము పోలీసులు వారి అరెస్టు చేశారు.

కొండా వెంకట రంగారెడ్డికి లక్ష్మినారాయణ అంటే చాల ఇస్టం. అతను జైల్లో వున్నప్పుడు లక్ష్మినారాయణకు కుటుంబ పోషణకు నెలకు పదిహేను రూపాయలనిచ్చే వారట. ఇలా లక్ష్మినారాయణకు ఆనాటి ప్రముఖు లందరితో మంచి పరిచయాలుండేవి. 1947 మే నెల 11 న పెళ్లి చేసుకొన్న లక్ష్మినరాయణ నాలుగు నెలలకె మళ్లీ అరెస్ట్ అయాడు. ఇలా లక్ష్మి నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం, అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యం అయింది.

నైజాము స్టేట్ భారతదేశంలో విలీనం తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పడి నప్పుడు., లక్ష్మినారాయణ రాజకీయ పదవులకు పాకు లాడ లేదు. ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో ''జనత'' పేరుతో ఒక పత్రికను ప్రారంబించాడు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయబుల్లా ఖాన్ తో కలిసి పత్రికా రంగంలో పని చేసిన అనుభవం అతనికి బాగ ఉపకరించింది.

రైతుల సమస్యల పరిష్కారానికి 1952 లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు.

"తెలుగు భూమి" అనే మరొ పత్రికను 1969 లో ప్రారంబించారు.

1969 నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సమైక్య వాదిగా తన గళాన్ని వినిపించారు.

ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి ఉపాధ్యక్షులయారు.

1968 లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇవ్వగా బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగా సాక్షాత్తు ప్రదాన మంత్రి ఇందిరా గాంది కూడ తరలి వచ్చారు. లక్ష్మి నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి.

స్వాతంత్ర ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మినారాయణ. స్వతంత్ర భారత్ లో ఈ అవకాశాన్ని అందరు వినియోగించు కుంటున్నా.... నైజాము స్టేటు లోని యోధులకు ఆ అవకాశం రాలేదు. వీరికి కూడ ఆ అవకాశం రావాలని లక్ష్మినారాయణ కేంద్ర ప్రభుత్వం తో చర్చలు జరిపారు. కేంద్రం దానికి అంగీకరించ లేదు. దాంతో లక్ష్మినారాయణ "తెలంగాణ సమర యోధుని సత్యాగ్రహం" అని రాసిన ఒక అట్టను మెడలో తగిలించు కొని ప్రధాని ఇంటి ముందు నిరాహార దీక్ష చేసారు. ఈ విషయాన్ని ఢిల్లీ పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. దాంతొ ఇందిరా గాంధి లక్ష్మినారాయణ ను పిలిపించి కారణం అడగగా......, దానికి లక్ష్మి నారాయణ " సంస్థానాలలో స్వాతంత్ర యోధులను మీరు గుర్తించక పోవడాన్ని మేము అవమానంగా భావిస్తున్నాము. బ్రిటిష్ ఆంధ్ర స్వాతంత్ర యోధులు ఒక బ్రిటిష్ వారితోనె పోరాడారు. కాని సంస్థాన లోని యోధులు అటు సంస్థానాధీశులతోను, ఇటు బ్రిటిష్ వారితోను పోరాడారు. ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రజలే కాదు పలు సంస్థానాల ప్రజలు భారతీయులు అవునా? కాదా? ముందు ఇది తేల్చండి? " అని సూటిగా, దైర్యంగా ఇందిరా గాంధిని ప్రశ్నించిన యోధుడు లక్ష్మి నారాయణ. దాంతో సంస్థానాల లోని స్వాతంత్ర యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభించింది. ఇది ఈ యోధుడు సాధించిన అతి పెద్ద ఘన కార్యం.

హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్దతుల్లో గ్రంథస్థం చేయించారు.

ఆ విధంగా వచ్చిందే మాణిక్య రావు గారి 844 పేజీల హైదరబాదు స్వాతంత్ర సమర చరిత్ర. ఇది ఇప్పటికీ ప్రామిణిక గ్రంథం. దాన్ని అప్పటి భారత రాష్ట్ర పతి జైల్ సింగ్ చేత ఆవిష్కరింప జేసారు. పి.వి.నరసింహ రావు, టి. అంజయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి, భవనం వెంకట్రామ రెడ్డి, ఈ నలుగురు ముఖ్య మంత్రులతో ఒక పెద్ద సభను నిర్వహించారు. ఇతను నిర్వహించిన సభలకు ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, పీఠాధిపతులు, స్వాతంత్ర సమర యోధులు, దలైలామ వంటి వారు కూడ పాల్గొనే వారు.

తన స్వంతానికి ఏ మాత్రం పాటు పడక కేవలం ప్రజలకు, విలువల కొరకు ఎంతటి వారినైన ఎదిరించి ధైర్యం గా నిర్మొహమాటంగా నిలబడటం కాటం లక్ష్మినారాయణ వ్యక్తిత్యం లోని ప్రధాన గుణం.

ఆ మహా యోధుడు 2010 వ సంవత్సరం పిబ్రవరి 25 నాడు తను కొలిచే శ్రీ కృష్ణునిలో ఐక్యమైపోయారు.

# ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై ఉన్నతాధికారుల సమీక్ష

హైదరాబాద్

నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట ఎస్ఎల్బిసి వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలపై నిర్వహించిన రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# ఇలా చేరి... అలా బయిటకు...

హైదరాబాద్, ఫిబ్రవరి 23, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఇమడలేకపోతున్నారు. బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన కోనేరు కోనప్ప.. కొన్ని నెలలకే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇక నుంచి స్వతంత్రంగా ఉంటానని ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతకు ప్రకటించలేదు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్నకు మద్దతుగా ఉంటానని ప్రకటించారు. గతేడాది మార్చి 6న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కోనప్ప ఆ పార్టీలో ఇమడలేకపోయారు. కాంగ్రెస్ లో అంతర్గత రాజకీయాలు ఎక్కువగా ఉండటం.. తనను పట్టించుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సిర్పూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే నంబర్ 1 నియోజకవర్గం. కేవలం నంబర్లోనే కాదు.. రాజకీయంగా కూడా అదే స్థాయిలో కొనసాగుతుంటుంది. ఎప్పుడూ ఏదో వ్యవహారంతో రాష్ట్రస్థాయిలో నిలుస్తుంది. కొద్ది రోజులుగా జరుగుతున్న వ్యవహారం కూడా అదే స్థాయిలో వేడెక్కించింది. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీ వీడతానని స్పష్టం చేశారు. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల వల్ల కొద్ది రోజులుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. జిల్లాకు చెందిన ఓ నేత, ఎమ్మెల్సీ దండే విఠల్ ఇద్దరూ కలిసి సిర్పూరు నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. కోనేరు కోనప్పను పక్కనపెట్టి మరీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ఇలా అన్నింటిలో కోనప్ప పాత్ర నామమాత్రంగా మారింది. ఈ వ్యవహారం నచ్చని కోనప్ప కాంగ్రెస్ వీడాలని నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గానికి కేటాయించిన ఫ్లైఓవర్ రద్దు కావడం, గత ప్రభుత్వంలో ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి పనులను సైతం పక్కన పెట్టడం కోనప్పను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని అంటున్నారు. ఇలా తన పాత్ర నామమాత్రం కావడంతో వారం రోజుల కిందట సమావేశం ఏర్పాటు చేసిన కోనేరు కోనప్ప తాను ప్రజల మనిషిని అంటూ చెప్పుకొచ్చారు. పార్టీలతో సంబంధం లేదని ప్రజల మద్దతుతో గెలుస్తున్నానని స్పష్టం చేశారు. కాంగ్రెసు దొంగల గుంపుగా విమర్శించారాయన. సిర్పూర్ కాగజ్నగర్లో కొత్త బిచ్చగాళ్లు తిరుగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లా పట్టి నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే కోనప్ప పిలుపునిచ్చారు. తాను ఏ పార్టీలో చేరడం లేదని.. స్వతంత్రంగా ఉంటానని కోనప్ప ప్రకటించారు. కోనప్ప నుంచి ఇలాంటి ప్రకటన రావడంతో కాంగ్రెస్ అధిష్టానం ఉలిక్కిపడింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన పార్టీని వీడితే తీరని నష్టం జరిగే అవకాశం ఉందని గమనించిన కాంగ్రెస్ ఆయన పార్టీ వీడకుండా చర్యలు తీసుకుంది. సీఎం కార్యాలయం నుంచి కోనప్పకు ఫోన్ వచ్చింది. ముఖ్యమంత్రి కలవాలనుకుంటున్నారని శనివారం ఉదయం రావాలన్నది ఆ ఫోన్ సారంశం. సీఎంవో నుంచి ఫోన్ రావడంతో శనివారం ఉదయం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు కోనప్ప. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. అంతా కలిసి గంటపాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఓ సారి బీఎస్పీ తరపున కూడా గెలిచిన ఆయన తర్వాత బీఆర్ఎస్ లో చేరి మరోసారి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో బీజేపీ సిర్పూర్ లో విజయం సాధించింది. బీఎస్పీ తరపున ప్రవీణ్ కుమార్ పోటీ చేయడంతో భారీగా ఓట్లు చీలి ఆయన ఓడిపోయారు. ప్రవీణ్ కుమార్ కూడా పరాజయం పాలయ్యారు. తర్వాత ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ చేరడంతో అసంతృప్తికి గురైన కోనేరు కోనప్ప.. కాంగ్రెస్ లో చేరారు. అయితే కాంగ్రెస్ లో చేరినప్పటికీ.. తాను చెప్పిన పనులను మంజూరు చేయకపోవడంతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది. నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్ కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమీ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోనేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అయితే ఆయనకు టిక్కెట్ గ్యారంటీ ఉంటేనే ఆ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయి. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వస్థలం సిర్పూర్ కాకపోయినా అక్కడి నుంచే రాజకీయం చేస్తున్నారు. ఆయనను వేరే ప్రాంతానికి పంపించి తనకు సిర్పూర్ ఇస్తే బీఆర్ఎస్ లో చేరుతానని ఆయన ప్రకటించే అవకాశం ఉంది. ఈ అంశంపై బీఆర్ఎస్ నేతలు నిర్ణయం తీసుకోనున్నారు

# ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## ఎండకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గోడప్రతి ఆవిష్కరణ





కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి): రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష నిర్వహించారు.ముందుగా ప్రజలు, అధికార్లు ఎండ తీవ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గోడప్రతిని వారితో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని, పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు విద్యాశాఖాధికారు లకు ఆదేశాలు జారి చేశారు.ప్రతి ఆరోగ్య, అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని సూచించారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపివేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయకూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు. ప్రజలు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి గిరిజన సంఘాల మద్దతు: గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ బీమా సాహెబ్



కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):ఈనెల 27వ తేదీన జరగనున్న కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావేత్త అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వుట్కూరి గిరిజన సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ బీమా సాహెబ్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్ టి సెల్ జిల్లా అధ్యక్షుడు భానోత్ శ్రావణ్ నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జి.శివరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ పతి నాయక్, తెలంగాణ గిరిజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి జి. రవీందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు సింహాద్రి లతో కలిసి బీమా సాహెబ్ ప్రకటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా నాలుగు దశాబ్దాలుగా విద్య, ఉపాధి రంగాలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి నరేందర్ రెడ్డి గారిని గెలిపిస్తే ప్రభుత్వానికి తగిన సలహాలు, సూచనలు చేస్తూ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతారని అన్నారు. శాసనమండలిలో విద్యా ఉపాధి అవకాశాలపై సంపూర్ణ చర్చలలో పాల్గొనే అవకాశం ఉందని అన్నారు.మొదటి ప్రాధాన్యత ఓటు (1) నరేందర్ రెడ్డి ఊట్కూరి గారికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టబదులకు పిలుపునిచ్చారు.బిజెపి అభ్యర్థిని ఈ ఎన్నికల్లో ఓడించాలని రాష్ట్రస్థాయిలో గిరిజన సంఘాలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని అన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని మోడీ గారి హామీలు మాటలకే పరిమితమైందని అన్నారు.రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎప్పటికైనా రద్దు చేయాలని కుట్ర పన్నుతున్న బిజెపి పార్టీ అభ్యర్థులకు పట్టభద్రులు, మేధావులు ఓటుతో గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు శివ, శ్రీనివాస్, సురేష్, రమేష్, నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం





కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి, సమస్యలను గాలికివదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు , టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని , అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ప్రతినెల రూ.4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని , నేడు 14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితిలో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీ తో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల కోసం కొట్లాడింది, ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది కేవలం బిజెపి యే నని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్ , నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడికి నేతాజీ వాకర్స్ చేయూత



మణుగూరు, ఫిబ్రవరి 24 (భారతశక్తి): జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు అపక సతీష్ కు మణుగూరు నేతాజీ వాకర్స్ ఆర్థికంగా రూ.10వేలు చేయూత అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, మారాయిగూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. గత నెల జనవరి కేరళ కున్నాంకులంలో నిర్వహించిన అల్ ఇండియా సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 100, 200 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో గోల్డ్, లాంగ్ జంప్ విభాగంలో బ్రాంజ్ పతకాలు సాధించాడు. ప్రస్తుతం బెంగుళూరులో జరిగే ఏసియా జాతీయ అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నేతాజీ వాకర్స్ టీమ్ దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి మణుగూరు లోని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ లోని ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, రావులపల్లి రామూర్తి సారథ్యంలో సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి భద్రాద్రి జిల్లాకు, ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నేతాజీ వాకర్స్ ఎన్ విజయ భాస్కరరెడ్డి, రావులపల్లి రామమూర్తి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, సామ శ్రీనివాస రెడ్డి, కటకం సతీష్, వడ్డాణం రమేష్, మైత్రి శంకర్ రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొరిమిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఎం, గిరిజన సంఘాల జేఏసి సంపూర్ణ మద్దతు


## మతోన్మాద బీజేపీని ఓడించండి

## విద్యావేత్తకె మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి:గుడికందుల, బీమా సాహెబ్



కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):ఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని, బీజేపీ పార్టీకి ఓట్లు వేయవద్దని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం కోరారు.కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అద్దిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం నగరంలోని ముకుంద లాల్ మిశ్రా భవనంలో నగర కమిటీ సమావేశం అసంపెల్లి వినయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని, కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని, కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు.బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలనే ఊడగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి అధికారన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డినే అని తమ పార్టీ సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూన్నమని స్పష్టం చేశారు.నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, మేధావులను, గ్రాడ్యుయేట్లను, కలిసి విస్తృత ప్రచారం చేసి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యురాలు కోనేటి నాగమణి,నగర కమిటీ సభ్యులు గాజుల కనకరాజు, వట్టి జగదీష్,వినయ్,చేని రోజా,తదితరులు పాల్గొన్నారు.

# 27 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ,బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి :అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి




హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి24:జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు, సోమవారం రోజున కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షత జరిగింది, ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. ఫిబ్రవరి 27 నుండి మార్చి5 వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు.ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. డిఐవో డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, కజాంపురం దామోదర్, బాలరక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి,జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, డెమో వి అశోక్ రెడ్డి, డాక్టర్ ఇక్తేదార్ హమీద్ , శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ బి మాధవి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిస్టర్ జెస్సీ సిరియాక్, సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యు పి విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత పద్మశాలి మహాసభను జయప్రదం చేయండి: మాచర్ల రామచంద్రరావు



మణుగూరు, ఫిబ్రవరి 24 (భారతశక్తి): హైదరాబాదులో మార్చి 9న జరిగే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులందరూ ఐక్యతతో ఉంటూ.. మన హక్కులను కాపాడుకోవాలన్నారు. చట్ట సభలలో కూడా మనం ఉండాలని, రాజకీయంగా ఎదగాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా యువ తరం బాపూజీ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. మార్చి నెల 9న జరిగే మహాసభకు సంబంధించి భారీగా కుల బాంధవులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం పద్మశాలీలకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వర రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, చీఫ్ అడ్వైజర్ గుండ్ల వెంకటేశ్వరావు (జి వి), సందా సత్యనారాయణ, చిలకా వెంకట్రామయ్య, కొరివి బసవయ్య, ఎనగాల వెంకన్న, సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, జాగరపు కనకయ్య, ఎర్రం రత్నాకర్, కానూరి రామకృష్ణారావు, కొంగర ఏడుకొండలు, దాసరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీమయయం.. తింటే రోగాలు ఖాయం..!

**- రోడ్ల పక్కన ఇష్టారాజ్యంగా వ్యాపారాలు**

**-కుళ్ళిన మాంసం, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు**

**-కల్తీ నూనెలను వినియోగిస్తున్న డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హొటల్**

**-అధికారుల పర్యవేక్షణ కరువు**









మణుగూరు, ఫిబ్రవరి 19 (భారతశక్తి): రోడ్డు పక్కన వేడివేడిగా వేస్తున్న చికెన్ పకోడీ నోరూరిస్తుంటే.. మరోపక్క ఘుమఘుమలాడే బిర్యానీ తినాలని జిహ్వ లాగేస్తుంది. రోడ్డు పక్కన వేస్తున్న పకోడీ, బజ్జీలు, న్యూడిల్స్, పానీపూరీ తదితర ఫాస్ట్ ఫుడ్ సెంటర్లతో పాటు డాబాలు, హొటళ్ళు, తినుబండారాల దుకాణాల్లో నిబంధనలు పాటించకపోవడంతో పాటు కుళ్ళిన మాంసం నిల్వ ఉంచిన పదార్థాలు వినియోగించిన వంట నూనెలను మార్చి మార్చి వినియోగిస్తుండడం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆ ఘుమఘుమల వెనుక నాసిరకం మసాలాలు, కలర్ ఫుల్ రసాయనాలు, రంగులతో ఆకట్టుకునేలా కనిపించే తినిబండారాలు విక్రయించే వారి సంఖ్య పట్టణంలో పెరుగుతోంది. వాడిన వంట నూనెలను మళ్ళీ మళ్ళీ వాడటం, అపరిశుభ్రత నిల్వ ఉంచిన మాంసం వినియోగంతో క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

::పుట్టగొడుగుల్లా బిర్యానీ పాయింట్లు..

దినదినాభివృద్ధి చెందుతున్న మణుగూరు పట్టణంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, డాబాలు, హొటళ్ల పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా.. వాటి ఆహార ప్రమాణాలు, ఇతర పర్యవేక్షణలో మాత్రం అధికారులు శ్రద్ధచూపి తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. పౌష్టికరమైన నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని హొటళ్లను, డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను నడిపేందుకు అనుమతులు తీసుకోవాల్సిన నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా రోజుల తరబడి నిల్వ ఉంచిన పదార్థాలు, కుళ్ళిన మాంసం, ఆహార పదార్థాలతో హొటళ్లను, డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను నడుపుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. ముఖ్యంగా వాడిన నూనెను మరలా వాడుతుండడంతో వాటిని తిన్న వారు ప్రాణాంతకమైన వ్యాధులతో పాటు క్యాన్సర్ రోగాల భారీనపడుతున్నారు. దీనికి తోడు రోడ్డు పక్కనే దుమ్మూ, ధూళి వ్యాపిస్తున్న తినుబండారాలను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

::అధికారుల పర్యవేక్షణ ఎక్కడ ?

పట్టణంలో కొకొల్లులుగా వెలుస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, డాబాలు, హొటళ్లు, రోడ్డు పక్కన దుకాణాలతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుంది. పట్టణంలో అధికశాతం రోడ్ల ప్రక్కన, మురుగునీటి కాలువ సమీపాల్లో హొటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. హొటళ్లు, డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీలు చేసి ఆహార పదార్థాల నాణ్యత,మాంసం నిల్వలు, వంటనూనెలతో పాటు ఇతర వాటిని పరిశీలించాల్సిన అధికారులు పట్టించు కోకపోతుండడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలుతీసుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. నామమాత్రపు తనిఖీలు నిర్వహించి మాముళ్ల తీసుకుని వదిలేస్తున్నారన్న విమర్శలుసైతం ఉన్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి వ్యాపారులపై చర్యలు తీసుకోవడంతో పాటు డాబాలు, హొటళు ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ముమ్మరంగాతనిఖీలు చేయాలని భోజన ప్రియులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, టిజీవో కార్యదర్శులను కలిసిన జిల్లా నేతలు

## ఘనంగా సన్మానించిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం



కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన టీ జి ఓ రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జెఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టీజీఓల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ లను జిల్లా శాఖ అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, టిజీవో జిల్లా అధ్యక్షుడు మేడిపెల్లి కాళిచరన్ ల ఆధ్వర్యంలో సంఘం నాయకులతో కలిసి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు కరీంనగర్ ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లా జేఏసీ నాయకులతో అల్పాహారం. అనంతరం జగిత్యాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు వీరి వెంట టీజీవోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బుల్లెట్ శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవోల జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, టిఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు రామ్మోహన్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సమరసేన్, జగిత్యాల టీ జీ ఓ కార్యదర్శి మామిడి రమేష్ రోహిత్, నాయకులు అభినవ్ రెడ్డి, లెంకల రామచంద్రారెడ్డి,కొండల్ రెడ్డి, కర్ణాకర్, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో దేశంలో జిల్లాకు 10వ స్థానం

## జిల్లా అధ్యక్షురాలు సత్యాప్రసన్నను సన్మానించిన జాతీయ అధ్యక్షురాలు



కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):భారత దేశ వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదులో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా తెలియజేశారు. సోమవారం గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునితారవు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంభా మాట్లాడుతూ సభ్యత్వ నమోదు మహిళా కాంగ్రెస్ నాయకులు చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లను దేశంలో 10వ స్థానంలో నిలిపిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యాప్రసన్న ను జాతీయ అధ్యక్షురాలు అభినందించి సన్మానించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

## ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):ఈనెల 27న జరిగే మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# సాయి మానేరులో ఘనంగా విద్యార్థుల ఫేర్ వెల్







కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):కరీంనగర్ మంకమ్మ తోటలోని సాయి మానేరు పాఠశాలలో సోమవారం హొసియార్ 2025 పేరిట నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ కార్యక్రమం ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. సంవత్సరం పాటు పాఠశాలలో జరిగిన తీపి గుర్తులను , సన్నివేశాలను, జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పలువురు విద్యార్థులు ఫ్యాషన్ షో పేరిట చేసిన క్యాట్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతకుముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు లక్ష్య సిద్దితో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఎలాంటి ఆందోళనకు గురికాకుండా సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి ప్రిన్సిపల్ సరితా రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వాతులను అలరించాయి.

# ఏఆర్వోలు సమన్వయంతో పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి

కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి):మెదక్,నిజామాబాద్, కరీంనగర్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సహా 15 జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ఎన్నికల పరిశీలకులు బుద్ధ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ కి పంపించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా పోలైన ఓట్ల బ్యాలెట్ బాక్సులను కూడా కరీంనగర్ లోని కౌంటింగ్ కేంద్రానికి తరలిస్తామని అన్నారు. జిల్లాల వారీగా, గ్రాడ్యుయేట్, టీచర్స్ వారీగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, బ్యాలెట్ బాక్సులు సంబంధిత కౌంటర్లలో స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కి సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు



ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ ఉన్న అన్ని జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ మొదలు... తుది ఫలితాలు వెల్లడి వరకు అందుబాటులో ఉంటూ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ రోజున అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ హాజరు అయిన రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆయన దృష్టికి పలు వివరాలు తీసుకుని వచ్చారు. 15 జిల్లాల పరిధిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సుల రిసెప్షన్ కేంద్రం కరీంనగర్ లోని ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో కౌంటింగ్ సెంటర్ సిద్ధం చేశామని, సుమారు 23 టేబుల్ లలో గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ప్రత్యేక బాక్సులను తయారు చేయించామని, ఇదివరకే రెండు దఫాలుగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని అన్నారు. ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

# సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదకన పూర్తి చేయాలి: రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 24:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదకన పూర్తి చేసి పేదవారి సొంత ఇంటి కల నిజం అయ్యేలా చూడాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ సందర్శించారు. ఈ సందర్బంగా హౌజింగ్ ఎండి కాలనీనంతా తిరిగి పనులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 135 బ్లాక్ లలో 2160 సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగిందని ఇప్పటి వరకు 88 బ్లాక్ లలో 1408 ఇండ్లు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. నిర్మాణ పనులు పరిశీలించి కాలనిలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ లైన్స్, ట్యాంక్స్ (ఎస్ టి పి )లాంటి మౌళిక వసతులు త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మిగిలిన ఇండ్లు ఎక్కువ సిబ్బందిని,కూలీలను నియమించుకొని నిర్మాణాలను రెండు నెలలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విదంగా చూడాలని అధికారులను, కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ లు, హౌజింగ్ ఎస్ ఈ వెంకటదాస్ రెడ్డి,పిడి ధర్మారెడ్డి, ఎఈ సాయిరాం రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం పాటల పోటీలు నిర్వహించిన స్పందన కళా మండలి కి అభినందనలు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 24:హుజూర్ నగర్ పట్టణంలో టౌన్ హాల్ నందు స్పందన కళామండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పాటల పోటీలలో గాయని,గాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి స్పందన నాట్య కళా మండలి వారికి అభినందనలు తెలియజేస్తూ కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అందించిన పాటల రూపంలో ఎప్పటికీ సజీవంగానే ఉంటారు అని, అంతరించిపోతున్న కళ రంగాన్ని కాపాడ్డానికి నిరంతరం కృషి చేస్తున్న స్పందన నాట్యమండలి అధ్యక్షుడు కొట్టు బాబు గారికి, ప్రధాన కార్యదర్శి ధూళిపాల రామకృష్ణ గారికి, ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.స్పందన నాట్య కళామండలి అధ్వర్యంలో మహా శివరాత్రి పండగ సంధర్భంగా గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం స్తానిక ప్రజాభవన్ లో నిర్వహించిన పాటలపోటీలు ఆహుతులను అలరించాయి. ఈ పోటీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కళాకారులు గాయకులు పాల్గొని తమ ప్రావీణ్యాన్ని చాటారు. నిర్వాహకులు స్పందన నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు మాట్లాడుతూ పాటల పోటీలలో గాయకులు 90 మంది పాల్గొన్నారని ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి కె ఎమ్ నాయుడు(వైజాగ్) రూ.10000, రెండవ బహుమతి జి రాజ్ కుమార్ (చిలకలూరిపేట) రూ.8000 మూడవ బహుమతి రాజు (తణుకు)రూ.6000 నాల్గవ బహుమతి చేబ్రోలు శ్రీనివాసచారీ (నాగర్జున సాగర్) రూ.4000 ఎమ్ మాధవీ (విజయవాడ) ఐదవ బహుమతి రూ.2000, 5 గురికి జ్యూరీ, 10 మందికి కన్సోలేషన్ తోపాటు 12 ప్రత్యేక బహుమతులు విజేతలకు అందజేసినట్లు కొట్టు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన నాట్య కళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టె రామయ్య, మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పెద్దిరెడ్డి గణేష్, కీత మల్లికార్జున్, కళాకారుడు పుల్లయ్య, గోపు చలీనమ్మ ధూళిపాళ రామక్రిష్ణ ప్రసాద్, గోపనబోయిన వేంకటేశ్వర్లు, ములకలపల్లి సీతయ్య, చిమట సైదులు, రౌత్ వేంకటేశ్వర్లు, కోలశ్రీను, చిలకరాజు లింగయ్య, నలమాధ శ్రీనివాస్, యరగాని గోపాలం కళాకారులు కళాభిమానులు పాల్గొన్నారు.

# అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప, ఫిబ్రవరి,24(భారత శక్తి ) : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీరు విచారణ చేస్తూ... మమ్ముల్ని అరెస్ట్ చేయమంటారా?

## దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ సీబీఐకి అప్పగించండి

కరీంనగర్, ఫిబ్రవరి 24(భారత శక్తి): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగమంతా పచ్చి అబద్దాలు, అర్ధ సత్యాలతో నిండిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఒకే రోజు 3 జిల్లాల్లో 3 మీటింగ్ ల్లో పాల్గొంటూ అబద్దాలాడుతున్నారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

గెలిచినా ఓడినా ప్రభుత్వానికి ఢోకా లేదు. నాకేం ఫరఖ్ లేదని బుకాయిస్తున్నడు. అంత ధీమా ఉంటే ఎన్నికల ప్రచారానికి ఎందుకు వచ్చినట్లు? చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాల్లేవు. ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఎన్నికల్లో పాల్గొంటూ డబ్బు, అధికార బలంతో ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. దీనికితోడు ఓడిపోతే మీ సమస్యలను పరిష్కరించబోనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.

# ప్రతి మహిళ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప, ఫిబ్రవరి 24(భారత శక్తి ):ప్రతి మహిళ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ని సభాభవన్ నందు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు సందర్భంగా... "ఆర్థిక ప్రణాళిక, సేవింగ్ మరియు రిస్క్ మేనేజ్మెంట్, ఆర్థిక వృద్ధి కోసం రుణ సదుపాయాలు" అంశాలపై భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు ప్రచురించిన కరపత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం అనేది భారతీయ రిజర్వ్ బ్యాంకు ద్వారా ప్రతి సంవత్సరం కీలక అంశాలపై కల్పించడం జరుగుతోందని అన్నారు. ఈ నెల 24 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు.ప్రతి మహిళ బాధ్యతాయుతంగా రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్ణీత సమయానికే రుణాలు చెల్లించి మంచి క్రెడిట్ స్కోర్ పొందాలన్నారు. తెలివిగా నడుచుకుంటూ, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు. ముఖ్య అవసరాలను సరిగ్గా గుర్తించాలని అన్నారు. నెలసరి బడ్జెట్ ని ప్లాన్ చేసుకొని పొదుపు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి మహిళ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పిడి కిరణ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నా ఖాతా ఎందుకు లాకైంది..?: ఎలాన్ మస్క్‌ను ప్రశ్నించిన అనుపమ్ ఖేర్

ముంబయి: బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఎక్స్ ఖాతా కొంతసమయంపాటు లాకైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ తాజాగా ఆయన పోస్ట్ పెట్టారు. తన ఖాతా ఉన్నట్టుండి లాక్‌కు గురి కావడానికి కారణమేమిటో చెప్పమంటూ ఎలాన్ మస్క్ (ను ప్రశ్నించారు.

సోషల్‌మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు నటుడు అనుపమ్ ఖేర్. తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. కొంతసమయం పాటు తన అకౌంట్ లాకైందని పేర్కొన్నారు. లాగిన్ కావడానికి ప్రయత్నించగా.. వచ్చిన సందేశాన్ని స్క్రీన్ షాట్ రూపంలో షేర్ చేశారు. "మీ అకౌంట్ లాకైంది. ఈ ప్లాట్‌ఫామ్ వేదికగా మీరు పోస్ట్ చేసిన కంటెంట్ విషయమై డిజిటల్ మిలీనియం కాపీరైట్ చట్టం కింద ఎక్స్‌కు ఒక ఫిర్యాదు అందింది" అని అందులో రాసి ఉంది.

# రావణ్ పాత్ర పోషించడానికి కారణమదే: యశ్




౹: రామాయణాన్ని ఆధారంగా చేసుకొని బాలీవుడ్‌లో 'రామాయణ' అనే భారీ బడ్జెట్ చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో రావణ్ పాత్రలో కనిపించనున్నారు కన్నడ నటుడు యశ్ (%ఘంష్త్ర%). ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం గురించి యశ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

"ఇదొక అద్భుతమైన పాత్ర. ఈ కథలో నటించడానికి ప్రత్యేకమైన కారణాలు అంటూ ఏమీ లేవు. కేవలం ఆ పాత్రలో నటించాలనే ఉద్దేశంతోనే ఓకే చెప్పాను. రామాయణానికి సంబంధించి ఇదికాకుండా వేరే ఏదైనా పాత్ర చేస్తారా అంటే.. నేను తప్పకుండా నో అనే చెబుతా. ఒక నటుడిగా ఇది నాకు సవాలుతో కూడుకున్న పాత్ర. ఆ పాత్రలో ఎన్నో షేడ్స్ ఉంటాయి. యాక్టింగ్‌కు ఎంతో స్కోప్ ఉంటుంది'' అని యశ్ చెప్పారు.

రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. వచ్చే ఏడాదిలో ఇది విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సహ నిర్మాతగా యశ్ వ్యవహరిస్తున్నారు. ఇదే విషయం గురించి ఇటీవల ఓ చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ''డీనెగ్' సీఈవో నమిత్ మల్హోత్రాను గతంలో కలిశా. ఆయన 'రామాయణ' గురించి నాతో చెప్పారు. ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తున్నా పలు కారణాల వల్ల సాధ్యపడట్లేదని చెప్పారు. భారతీయ చిత్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న ఆయన విజన్ నన్ను ఆకర్షించింది. దాంతో, ఈ ప్రాజెక్టుకు సహ నిర్మాతలుగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నా" అని తెలిపారు.

'టాక్సిక్' టీమ్ బిగ్ ప్లాన్..!

యశ్ ప్రస్తుతం 'టాక్సిక్' (%ుశీఞఱష%) కోసం వర్క్ చేస్తున్నారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ దీనిని రూపొందిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోన్న ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికర విషయం తాజాగా బయటకు వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను అలరించేలా టీమ్ దీనిని నిర్మిస్తోంది. కన్నడతోపాటు ఇంగ్లీష్‌లోనూ ఒకేసారి షూట్ చేస్తున్నారు. అన్ని భారతీయ భాషలతోపాటు పలు విదేశీ భాషల్లోనూ ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా టీమ్ ప్లాన్ చేస్తోంది. ఆ మేరకు భారీగానే ఖర్చు పెడుతోందట.




# రివ్యూ: ది సీక్రెట్ ఆఫ్ ది శిలేదార్స్.. ఛత్రపతి శివాజీ సింహాసనం కోసం అన్వేషణ

%: వెబ్‌సిరీస్: సీక్రెట్ ఆఫ్ ది శిలేదార్స్‌బీ నటీనటులు: రాజీవ్ ఖండేల్వాల్, గౌరవ్ అమ్లానీ, సాయి తమంకర్, ఆశిష్ విద్యార్థి, దిలీవ్ ప్రభావల్కర్‌బీ దర్శకత్వం: ఆదిత్య సర్పోత్థార్‌బీ స్ట్రీమింగ్ వేదిక: జియో హాట్‌స్టార్

ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ కథతో రూపొందిన 'ఛావా' ప్రస్తుతం రికార్డులు సృష్టిస్తోంది. ఇదే సమయంలో శివాజీ సింహాసనం అన్వేషణ నేపథ్యంలో రూపొందిన 'ది సీక్రెట్ ఆఫ్ ది శిలేదార్స్' అటు జియో హాట్‌స్టార్, ఇటు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్‌లో ఉంది. మరి ఇటీవల వచ్చిన ఈ సిరీస్ ఎలా ఉంది? ప్రేక్షకులకు థ్రిల్ పంచుతుందా?


కథేంటంటే: రవిభట్(రాజీవ్ ఖండేల్వాల్) ఒక డాక్టర్. చరిత్రకు సంబంధించిన విషయాలంటే ఆసక్తి. సోదరుడు ఆదిత్య (గౌరవ్)తో కలిసి అడ్వెంచర్ ట్రిప్స్ చేస్తూ ఉంటాడు. ప్రియల్ దేశ్‌పాండే (సాయి తమంకర్) ఆహ్వానం మేరకు రవి ఒక కార్యక్రమానికి వెళ్తాడు. అక్కడ జస్టిస్ కృష్ణ దీక్షిత్ (దిలీప్ ప్రభావల్కర్) పరిచయం అతడి జీవితాన్ని మలుపు తిప్పుతుంది. ఛత్రపతి శివాజీ మరణానంతరం రాయ్‌గఢ్ కోటలోని అపార సంపద, బంగారు సింహాసనాన్ని కొంతమంది మరాఠా వీరులు రహస్యంగా దాచి ఉంచారని చెబుతాడు. రవి కూడా ఆ సంపదను కాపాడుతూ వస్తున్న శిలేదార్స్ కుటుంబానికి చెందిన వాడేనన్న అసలు నిజం చెబుతాడు. కొన్నేళ్లుగా ఆ నిధిని, సింహాసనాన్ని దక్కించుకునేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వారి నుంచి దాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా 'నీదే'నంటూ రవికి ఒక పుస్తకాన్ని ఇస్తాడు. మరి పుస్తకం ద్వారా ఒక్కో క్లూను కనిపెడుతూ రవి ఎలా ఆ నిధికి దగ్గరయ్యాడు? (%ుష్త్రవ ంవఛతీవ్ శీట్ ష్త్రవ ంష్త్రఱశ్రీవస్ఖతీం =వజఱవష%) స్వార్థపరులు దానిని దక్కించుకోకుండా ఎలా అడ్డుకున్నాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లేంటి?

ఎలా ఉందంటే: నిధి, నిక్షేపాల అన్వేషణ నేపథ్యంలో సాగే కథలు ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించడంతో పాటు, థ్రిల్‌నూ పంచుతాయి. 'ది సీక్రెట్ ఆఫ్ శిలేదార్స్' దర్శకుడు ఆదిత్య సర్పోత్థార్ కూడా ప్రేక్షకుడికి అలాంటి వినోదాన్ని పంచే ప్రయత్నం చేసి, ఫర్వాలేదనిపించారు. ఆరంభం సన్నివేశం నుంచి చివరి వరకూ ఎక్కడా కూడా కథ, కథనాలను పక్కదారి పట్టించలేదు. కథలోని పాత్రలు, వాటి లక్ష్యాలను పరిచయం చేస్తూ ప్రేక్షకుడిని కూడా నిధి అన్వేషణలో భాగం చేశాడు. ఇలాంటి కథల్లో సన్నివేశాలు, స్క్రీన్‌ప్లే ఎంత ఉత్కంఠ కలిగిస్తే, అవి అంతా బాగా పండుతాయి. ఆ విషయంలో మాత్రం ఇంకాస్త కసరత్తు చేస్తే బాగుండేదనిపిస్తుంది. ముఖ్యంగా కథానాయకుడికి ఎంత సంక్లిష్టమైన పరిస్థితులు ఎదురైతే, ప్రేక్షకుడు అంతలా కథలో లీనం అవుతాడు. కానీ, ఇందులో హీరో ఎలాంటి చిక్కుముడినైనా ఇట్టే విప్పేస్తాడు. దీంతో ప్రేక్షకుడు పెద్దగా థ్రిల్ ఫీలవ్వడు.'ఇండియానా జోన్స్', 'నేషనల్ ట్రెజర్' వంటి హాలీవుడ్ చిత్రాలైనా, 'మోసగాళ్లకు మోసగాడు', 'సాహసం' వంటి మన తెలుగు చిత్రాల్లోనైనా యాక్షన్ సీక్వెన్స్ అదిరిపోతాయి. (%ుష్త్రవ ంవఛతీవ్ శీట ష్త్రవ ంష్త్రఱశ్రీవస్ఖతీం =వజఱవష%) ఈ సిరీస్‌లో అవి లేకపోవడం కాస్త మైనస్. కథానాయకుడు యాక్షన్ కన్నా కూడా తన తెలివి తేటలతో సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తుండటంతో సన్నివేశాలు సాధారణంగా అనిపిస్తాయి.

భారతశక్తి



# ‘అర్ధరాత్రులు మీటింగ్’.. జెప్టోలో పని పరిస్థితులపై పోస్ట్ వైరల్.. స్పందించిన సీఈఓ




జెప్టోలో పని పరిస్థితులపై సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్ట్ ప్రముఖ క్విక్ కామర్స్ జెప్టోలో పని పరిస్థితులపై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఓ పోస్ట్ చర్చనీయాంశమైంది. అర్ధరాత్రులు మీటింగ్‌లు పెడతారని, వారానికి సగటున 10 మంది అక్కడ ఉద్యోగం వీడుతుంటారనేది ఆ పోస్ట్ సారాంశం. ఈ పోస్ట్ వైరల్‌గా మారడంతో జెప్టో సీఈఓ ఆదిత్ పలిచా ఎక్స్ వేదికగా స్పందించారు. తాము వర్క్, లైఫ్ బ్యాలెన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామంటూ పేర్కొన్నారు.జెప్టోలో దారుణమైన పని పరిస్థితులు అంటూ రెడిట్ యూజర్ ఒకరు సుదీర్ఘ పోస్ట్ రాసుకొచ్చారు. జెప్టోలో తాను ఏడాది పాటు పనిచేశానని అందులో పేర్కొన్నాడు. అక్కడి పని విధానంతో పాటు వ్యాపార విధానాలనూ తన పోస్ట్‌లో ప్రస్తావించాడు. కంపెనీ సీఈఓ ఆదిత్ పలిచా ఉదయం ఆలస్యంగా లేస్తాడని, అందుకే మధ్యాహ్నం 2 గంటల తర్వాతే పని ప్రారంభిస్తాడని ఆ వ్యక్తి ఆరోపించాడు. అర్ధరాత్రులు 2 గంటలకు మీటింగ్‌లు పెడుతుంటాడని, ఏ మీటింగ్ కూడా సకాలంలో జరగవని, కొన్నిసార్లు వాయిదా కూడా పడుతుంటాయని పేర్కొన్నాడు.డెబిట్ కార్డుల్లో ఎస్‌బీఐ.. క్రెడిట్ కార్డుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్!

జెప్టోలో యువకుల్నే ఉద్యోగాల్లో చేర్చుకుంటూ ఉంటారని తెలిపాడు. పెద్దవాళ్లు అలాంటి ప్రదేశాల్లో పని చేయలేరని పేర్కొన్నాడు. జెప్టోలో రోజుకు 14 గంటలు పని చేయించుకుంటారని ఆరోపించాడు. రూ.30వేలు పైబడి ధర కలిగిన స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నవారికి అధికంగా ఛార్జ్ చేస్తుంటారని, ఈవిషయంలో కంపెనీపై అనేక ఫిర్యాదులు కూడా ఉన్నాయని పేర్కొన్నాడు. అవేవీ బయటకు రాకుండా కంపెనీ మసిపూసి మారేడుకాయ చేస్తుంటుందని తెలిపాడు. ఇంత దారుణమైన పరిస్థితుల్లోనూ కొందరు అక్కడే కొనసాగడానికీ ఓ కారణం ఉందన్నాడు. త్వరలో ఐపీఓకు వస్తే సొమ్ము చేసుకోవచ్చన్నది వారి ఆలోచనగా పేర్కొన్నాడు.ఈ పోస్ట్ వైరల్‌గా మారడంతో ఆదిత్ పలిచా ఎక్స్ వేదికగా బుధవారం స్పందించాడు. వైరల్ పోస్ట్‌ను ప్రస్తావించకుండా.. తాను వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు వ్యతిరేకం కానని, తన పోటీదారులకు కూడా తాను ఈ విషయాన్ని సూచిస్తుంటానని చెప్పాడు. భారత సంతతికి చెందిన ఓ స్టార్టప్ సీఈఓ దక్ష్ గుప్తా ఇచ్చిన ఇంటర్వ్యూలోని అంశాన్ని తాను ఇక్కడ ప్రస్తావించినట్లు పేర్కొన్నాడు. ఎ

# బ్యాంకు ఖాతాకు నలుగురు నామినీలు

దిలీ: బ్యాంకు ఖాతా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇకపై నలుగురు వరకు నామినీలను ఎంపిక చేసుకోవచ్చు. ఇందుకు అనుమతినిచ్చేలా బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లు- 2024కు మంగళవారం లోక్ సభ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఒక్కరిని మాత్రమే నామినీగా ఎంపిక చేసుకునే వీలు బ్యాంక్ ఖాతాదార్లకు ఉంది. ఈ బిల్లు ప్రకారం..అన్‌క్లెయిమ్డ్ డివిడెండ్లు, షేర్లు, బాండ్లపై వడ్డీ, ఉపసంహరణ నిధులను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు బదిలీ చేయాలని నిర్ణయించారు. సహకార బ్యాంకుల డైరెక్టర్ల (ఛైర్మన్, పూర్తి కాల డైరెక్టరు మినహా) పదవీ కాలాన్ని 8 ఏళ్ల నుంచి పదేళ్లకు పెంచుతున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే.. రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులో కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టరు, సభ్యుడిగా ఉండేందుకు అనుమతి లభిస్తుంది. చట్టబద్ధ ఆడిటర్ల పారితోషికం నిర్ణయంలో బ్యాంకులకు మరింత స్వేచ్ఛ ఇవ్వనున్నారు.నియంత్రణ నిబంధనల పాటింపుపై బ్యాంకులు నివేదిక సమర్పించే రోజులను రెండో, నాలుగో శుక్రవారం నుంచి ప్రతినెలా 15వ తేదీ, నెలలో చివరి రోజుకు మార్చనున్నారు డైరెక్టర్‌షిప్స్‌కు సంబంధించి సబ్‌స్టాన్షియల్ ఇంట్రస్ట్ పరిమితిని ప్రస్తుత రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచుతారు. రూ.5 లక్షల పరిమితిని 6 దశాబ్దాల కిందట నిర్ణయించడం గమనార్హం.




దేశంలో బ్యాంక్ శాఖలు 16.55 లక్షలు: ‘ప్రభుత్వ రంగ బ్యాంకులు సురక్షితంగా, స్థిరత్వంతో, పటిష్ఠంగా ఉన్నాయి. కొన్నేళ్లుగా అద్భుత పనితీరు కనబరుస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.85,520 కోట్ల లాభాన్ని ఆర్జించాయి. వాణిజ్య బ్యాంకుల మొత్తం శాఖల సంఖ్య ఏడాది కాలంలో 3,792 పెరిగి ఈ ఏడాది సెప్టెంబరు చివరకు 16,55,001కు చేరాయి. ఇందులో 85,116 శాఖలు ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందినవి. దేశ వృద్ధికి బ్యాంకింగ్ వ్యవస్థ ఎంతో కీలకం.

# టర్మ్ బీమా ఇవన్నీ చూశాకే..




కుటుంబంలో ఆర్జించే పెద్ద దిక్కును కోల్పోతే, ఆ వ్యక్తిపై ఆధారపడిన వారికి ఒక్కసారిగా ఏం చేయాలో తోచదు. ఇలాంటప్పుడే జీవిత బీమా ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది. తక్కువ ప్రీమియంతో అధిక రక్షణ కల్పించే టర్మ్ పాలసీ తీసుకున్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. బీమా ప్రయోజనంతో పాటు, పన్ను ఆదా కోసమూ టర్మ్ పాలసీలను చాలామంది తీసుకుంటున్నారు. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు వీటిలో చాలా రకాలే వచ్చాయి. దేన్ని ఎంచుకున్నా.. చూడాల్సిన మొదటి విషయం ఆ పాలసీ కుటుంబానికి ఎంత మేరకు ధీమానిస్తుందనేది. టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన కొన్ని విషయాలను పరిశీలిస్తే..అర్థం చేసుకోండి..చాలామంది టర్మ్ పాలసీని అపార్థం చేసుకుంటారు. తాము బతికి ఉంటే ప్రీమియం వెనక్కి రాదని అనుకుంటారు. కానీ, అధిక మొత్తంలో రక్షణ ఇస్తూ, తక్కువ ప్రీమియం వసూలు చేస్తుంది ఇది. ఇందులో పెట్టుబడికి అవకాశం లేదు కాబట్టి, సంప్రదాయ పాలసీల్లాగా ప్రీమియం వెనక్కి రాదు. ఈ విషయాన్ని సరిగా అర్థం చేసుకుంటే చాలు. ఊహించని సంఘటనల వల్ల ఆర్జించే వ్యక్తి దూరమైనప్పుడు, ఆ ఆర్థిక లోటు అతనిపై ఆధారపడిన వారికి కనిపించకూడదు. ఇలా ఆలోచించి, టర్మ్ పాలసీని ఎంచుకోవాలి.

ఎంత మేరకు?టర్మ్ పాలసీని ఎంత మొత్తానికి తీసుకోవాలని చాలామంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. మీ ప్రస్తుత ఆదాయం, భవిష్యత్తులో మీరు సంపాదించబోయే మొత్తం ఆధారంగా దీన్ని నిర్ణయించుకోవాలి. మీ ప్రస్తుత నికర ఆదాయంలో నుంచి దాదాపు 10 నుంచి 20 రెట్ల వరకూ ఈ పాలసీ ద్వారా బీమా తీసుకోవాలి. కనీసం 200 నెలల వేతనానికి సమానమైన మొత్తానికి తక్కువ కాకుండా దీని విలువ ఉండాలి. క్లెయిముల చరిత్ర చూడండిపాలసీని తీసుకునేందుకు బీమా సంస్థను ఎంచుకునే విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. క్లెయిముల చెల్లింపుల చరిత్రను పరిశీలించడం మర్చిపోవద్దు. క్లెయిముల చెల్లింపుల నిష్పత్తి బీమా సంస్థ విశ్వసనీయతను చెబుతుంది. దీనికోసం ఐఆర్‌డీఏఐ వెబ్‌సైటును చూడొచ్చు.

రైడర్లు పరిశీలించండిరక్షణకే పరిమితమయ్యే టర్మ్ పాలసీకి అనుబంధంగా క్రిటికల్ ఇల్‌నెస్, డిజెబిలిటీ కవర్‌లాంటి రైడర్లను జోడించుకునేందుకు అవకాశం ఉంది. వీటికి అదనంగా కొంత ప్రీమియం ఉంటుంది. టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు అవసరం మేరకు వీటినీ ఎంచుకోవచ్చు. దీనివల్ల ఆర్థిక భరోసా పెరుగుతుంది.అన్ని వివరాలూ చెప్పండి..పాలసీని తీసుకునేటప్పుడు దరఖాస్తు పత్రంలో అన్ని వివరాలనూ స్పష్టంగా తెలియజేయండి. ముఖ్యంగా ఆహార అలవాట్లు, ఆరోగ్య, ఆర్థిక వివరాల్లో ఎలాంటి తప్పులూ ఉండకూడదు. బీమా ఒప్పందంలో ఇరు పక్షాలూ పూర్తి పారదర్శకంగా ఉండాలి. నిజాలను దాచిపెడితే.. క్లెయిము సందర్భంలో ఇబ్బందులు రావచ్చు. కాబట్టి, బీమా సంస్థ అడిగిన సమాచారాన్ని మొత్తం తెలియజేయండి. అవసరమైతే ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకూ సిద్ధంగా ఉండండి.


ప్రీమియం వెనక్కి ఇచ్చేలా..టర్మ్ పాలసీలకు చెల్లించిన ప్రీమియం వెనక్కి రాదు. పాలసీదారుడు మరణించినప్పుడు పరిహారం మాత్రమే ఇస్తుంది. దీనికి భిన్నంగా ఇప్పుడు ప్రీమియాన్ని వెనక్కి ఇచ్చే పాలసీలూ అందుబాటులోకి వచ్చాయి. వీటికి ప్రీమియం కాస్త అధికంగా ఉంటుంది.

# డెబిట్ కార్డుల్లో ఎస్‌బీఐ.. క్రెడిట్ కార్డుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్




దేశీయంగా డెబిట్‌కార్డుల మార్కెట్ వాటాలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అగ్రస్థానంలో ఉండగా, క్రెడిట్‌కార్డుల్లో ప్రైవేట్‌రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అగ్రగామిగా ఉంది. ఎటువంటి హామీ లేని రుణాల మంజూరులో అప్రమత్తంగా ఉండాలన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరికల నేపథ్యంలో, ఏడాది క్రితంతో పోలిస్తే ఈ ఏడాది అక్టోబరులో కొత్త క్రెడిట్‌కార్డుల జారీ 45% తగ్గిందని పరిశోధనా నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# క్రెడిట్ కార్డ్‌లు..సీనియర్ సిటిజన్లకు ఎలా ఉపయోగపడతాయి?



భారత్‌లోని అనేక క్రెడిట్ కార్డులు ఆకర్షణీయమైన రివార్డు ప్రోగ్రామ్‌లు, కొనుగోళ్లపై క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను అందిస్తాయి. పండుగలు/ఆఫర్ల సమయంలో కొనుగోళ్లపై రివార్డులు, తగ్గింపులను పొందొచ్చు. కిరాణా, యుటిలిటీ బిల్లులు వంటి రోజువారి ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులను సీనియర్ సిటిజన్లు ఉపయోగించుకోవచ్చు. గతంలో, సాధారణంగా వివిధ ఆర్థిక ఉత్పత్తులు..సాంకేతికతను బాగా అర్థం చేసుకునే యువకుల కోసం ఉద్దేశించిబడి ఉండేవి. అయితే, ఈ రోజుల్లో సీనియర్లు కూడా వివిధ ఆర్థిక ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగించడం ప్రారంభించారు. అన్ని వయసుల వారు క్రెడిట్ కార్డులను స్వీకరించడం ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. చాలా మంది సీనియర్ సిటిజన్లు క్రెడిట్ కార్డులతో వారి అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేస్తున్నారు. క్రెడిట్ కార్డులు..భద్రతతో పాటు, సీనియర్లు ఎప్పుడైనా నగదును యాక్సెస్ చేయడానికి అనుమతిస్తాయి. మెరుగైన క్రెడిట్ చరిత్ర నిర్మించడంలోనూ సహాయపడతాయి. తాత్కాలిక ఖర్చులుమార్కెట్‌లో అందుబాటులో ఉన్న చాలా క్రెడిట్ కార్డులు వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధిని గరిష్ఠంగా 50 రోజుల వరకు అనుమతిస్తాయి. పదవీ విరమణ ద్వారా వచ్చే స్థిర ఆదాయంపై ఆధారపడే సీనియర్ సిటిజన్లు తమ సాధారణ ఖర్చు అవసరాలను తీర్చుకోవడానికి క్రెడిట్ కార్డును ఉపయోగించవచ్చు. గడువు తేదీకి ముందే బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవచ్చు. అందువల్ల, సీనియర్లు తమ పెన్షన్ ఆలస్యం అయినా లేక ఖర్చులు పెరిగినా వారికి తాత్కాలికంగా కొన్ని రోజుల పాటు క్రెడిట్ కార్డులు ఆసరాగా నిలుస్తాయి.ఊహించని ఖర్చులుసీనియర్లు..తమ వద్ద నగదు లేనప్పుడు..వయసులో పెద్దవారు అవడం చేత ఎవరివద్దా చేతులు చాచలేరు. అటువంటి పరిస్థితుల్లో, క్రెడిట్ కార్డు ఉన్నప్పుడు.. దాని పరిమితికి లోబడి ఏ సమయంలోనైనా నగదు డ్రా చేసుకోవచ్చు. వృద్ధాప్యంలో కొన్ని ఖర్చులు అనివార్యం. వృద్ధులకు వైద్యపరమైన అవసరాలు ఏ సమయంలో వస్తాయో చెప్పలేం. అటువంటప్పుడు క్రెడిట్ కార్డు ఇన్‌స్టెంట్ మనీగా ఉపయోగపడుతుంది. ఇంటి మరమ్మత్తులు, అత్యవసర ప్రయాణాలు మొదలైన అనుకోని ఖర్చుల విషయంలోనూ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకుని తక్షణ అవసరాలు తీర్చుకోవచ్చు. అనేక క్రెడిట్ కార్డులు హెల్త్/వెల్‌నెస్ అవుట్‌లెట్లలో డిస్కౌంట్స్ అందిస్తాయి. సీనియర్ సిటిజన్లకు ఇలాంటి అవసరాలకు క్రెడిట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయి. తద్వారా అన్ని సమయాల్లో మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వీరికి సులభం అవుతుంది.క్రెడిట్ స్కోరు,రుణాలు ఎప్పుడు ఎవరికి అవసరం పడతాయో చెప్పలేము. రుణం పొందాలంటే మంచి క్రెడిట్ స్కోరు చాలా అవసరం. క్రెడిట్ కార్డు ఉన్నవారు బకాయి చెల్లింపులను సకాలంలో చేసినప్పుడు స్కోరును మెరుగ్గా నిర్వహించొచ్చు. దీనివల్ల సీనియర్లు, క్రెడిట్ కార్డుతో మెరుగైన స్కోరును సంపాదించొచ్చు. మంచి క్రెడిట్ స్కోరు..తక్కువ వడ్డీ రేటుతో రుణాలను పొందడానికి ఉపయోగపడుతుంది. ఆరోగ్యకరమైన క్రెడిట్ చరిత్రను నిర్మించడంలో క్రెడిట్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయి. సీనియర్లు పరిమిత క్రెడిట్ యాక్టివిటీని కలిగి ఉన్నప్పటికీ..వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగిస్తే, అది వారి క్రెడిట్ స్కోరును సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. ఇంటి %తీవఅశీజ్ఞఅశీఅ%(పునరుద్ధరణలు), వైద్య చికిత్సలు వంటి ప్రధాన ఖర్చుల కోసం ప్లాన్ చేసే సినియర్లు బాగా నిర్వహిస్తున్న క్రెడిట్ చరిత్ర ద్వారా మెరుగైన క్రెడిట్ ఎంపికల నుంచి ప్రయోజనం పొందొచ్చు.క్యాష్‌బ్యాక్‌లు, డిస్కౌంట్లుఅనేక యాప్‌లు, వెబ్‌సైట్లు..క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులపై క్యాష్‌బ్యాక్‌లు, తగ్గింపులను అందిస్తాయి. చాలా మంది వృద్ధులకు, పదవీ విరమణ అనేది ప్రయాణం చేయడానికి అనువైన సమయం. ఎక్కువ ప్రయాణాలు చేయాలని ప్లాన్ చేసే సీనియర్లు తమ క్రెడిట్ కార్డుల నుంచి అదనపు ప్రయోజనాలను పొందొచ్చు. విమాన టిక్కెట్ బుకింగ్స్, హోటల్ బుకింగ్స్, ఫారెక్స్ చెల్లింపులు మొదలైన వాటికి సంబంధించిన ప్రయోజనాలను అందించడానికి రూపొందించిన అనేక క్రెడిట్ కార్డులున్నాయి. సీనియర్ సిటిజన్లు అధిక రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లను పొందడంతోపాటు వారి ప్రయాణానికి సంబంధించిన డిస్కౌంట్లను పొందడానికి క్రెడిట్ కార్డులను ఉపయోగించవచ్చు. ఈ ప్రయోజనాలు..డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్ చెల్లింపులపై ఉండకపోవచ్చు. సీనియర్ సిటిజన్లు తమ రోజువారీ చెల్లింపుల కోసం క్రెడిట్ కార్డును ఉపయోగించినప్పుడు విలువైన రివార్డు పాయింట్లను కూడా సంపాదించొచ్చు.ఆన్‌లైన్ షాపింగ్‌డిజిటల్ విప్లవం..ఆన్‌లైన్ షాపింగ్, బిల్లు చెల్లింపులు, అపాయింట్‌మెంట్స్‌ను, వివిధ సేవలను సులభతరం చేసింది.

ఆన్‌లైన్ షాపింగ్ అనేది యువకుల కన్నా సీనియర్లకే చాలా అవసరం. వారు తరచూ బయటకు వెళ్లకుండానే కావలసిన వస్తువులు ఇంటి వద్ద నుంచే పొందొచ్చు. క్రెడిట్ కార్డులు సీనియర్లకు ఆన్‌లైన్ లావాదేవీలను సులభతరం చేస్తాయి. విభిన్న ఉత్పత్తులు, సేవలను కనుగొనడంలో వారికి ఎంతగానో సహాయపడతాయి. ఆన్‌లైన్ షాపింగ్ వల్ల డిస్కౌంట్లు, అనేక ఇతర ఆఫర్ల నుంచి ప్రయోజనం పొందొచ్చు.భద్రత, సౌలభ్యంక్రెడిట్ కార్డులను ఉపయోగించడం వల్ల నగదును బయటకు తీసుకెళ్లనవసరం లేదు. ముఖ్యంగా, సీనియర్లకు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, ప్రయాణాలు చేసేటప్పుడు నగదును తీసుకెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. క్రెడిట్ కార్డులు.. జేబులో డబ్బు పెట్టుకునే అవసరాన్ని తగ్గిస్తాయి. ఈ కార్డులు.. పిన్, సీవీవీ నంబర్, ఫ్రాడ్ ప్రివెన్షన్ సర్వీస్‌లు వంటి భద్రతను కలిగి ఉంటాయి. దీనివల్ల కొనుగోళ్ల సమయంలో సీనియర్లకు ఆర్థిక భద్రతనిస్తాయి. అంతేకాకుండా వారు కార్డ్ మొబైల్ యాప్‌ను ఉపయోగించి క్రెడిట్ కార్డులను ఆన్/ఆఫ్ చేయొచ్చు. ఇంకా, ప్రతి లావాదేవీ, రోజువారీ ఖర్చులపై కూడా పరిమితిని విధించవచ్చు. ప్రస్తుతం కొన్ని క్రెడిట్ కార్డులు యూపీఐ ప్లాట్‌ఫాంకు లింక్ చేయడానికి అనుమతి ఉంది. కాబట్టి, సీనియర్ సిటిజన్లు చెల్లింపులను మరింత సులభంగా చేయడానికి ఈ ఫీచర్‌ను ఉపయోగించవచ్చు.ఖర్చులు ట్రాక్ చేయొచ్చుసీనియర్ సిటిజన్లు నగదు చెల్లింపులు చేసినప్పుడల్లా వారి వయసురీత్యా ఖర్చులను గుర్తుంచుకోవడం ఇబ్బందిగా ఉంటుంది.

# గృహ పునరుద్ధరణకు ఎంత ఖర్చవుతుంది?

సొంత ఇంటిని కలిగి ఉండాలని చాలామంది కలలు కంటారు. కొంతమంది దాన్ని నిజం కూడా చేసుకుంటారు. అయితే, సొంతంగా ఇల్లు కలిగి ఉన్నప్పుడు ఆ ఇంటిపై బాధ్యతలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కొన్నిసార్లు.. చిన్న, పెద్ద మరమ్మతులు కూడా వస్తుంటాయి. ఇంటి యాజమానులు ఒక గదిని పునర్నిర్మించాలనుకున్నా లేదా మొత్తం ఇంటిని పూర్తిగా పునరుద్ధరించాలని ఆలోచిస్తున్నా, ఖర్చుల గురించి స్పష్టమైన ఆలోచన కలిగి ఉండడం చాలా మంచిది. ఇంటికి ఎలాంటి మరమ్మతులు వస్తాయి? వాటికి ఖర్చులు ఎంత అవుతాయనేది తెలుసుకోవాలి. మొత్తం ఇంటిని పునర్నిర్మించే ఖర్చును నిర్ణయించడానికి వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం.ఇంటి నిర్వహణ, పునరుద్ధరణఅనేక కారణాల వల్ల ఇంటి నిర్వహణ చాలా అవసరం. ఇది ఆస్తిని సంరక్షించడమే కాకుండా ఇంటి విలువను కూడా పెంచుతుంది. చిన్న చిన్న నిర్వహణ ఖర్చులను నిర్లక్ష్యం చేయడం వల్ల చిన్న సమస్యలు కూడా పెద్ద మరమ్మతులకు దారితీసి, భవిష్యత్తులో ఖర్చులు ఎక్కువయ్యేలా చేస్తాయి. బాగా నిర్వహణలో ఉన్న ఇల్లు జీవన నాణ్యతను పెంచుతుంది. పూర్తి ఇంటి పునర్నిర్మాణంలో నిర్మాణ మార్పులు, విద్యుత్, ప్లంబింగ్ అప్‌గ్రేడ్‌లు, ప్రతి గదిని పునరుద్ధరించడం వంటివి ఉంటాయి. ప్లంబింగ్, ఎలక్ట్రికల్ సిస్టమ్స్‌ను అప్‌గ్రేడ్ చేయడం లేదా పునర్నిర్మించడం ఇంటి పునర్నిర్మాణంలో ముఖ్యమైన భాగం. ఇంటి పునర్నిర్మాణంలో కొన్ని ముఖ్యమైన ఖర్చులు కింద తెలిపిన విధంగా ఉంటాయి.ఫ్లోరింగ్: ఇంటికి ఫ్లోరింగ్ చాలా కీలకం. లామినేట్, వినైల్, గట్టి చెక్క లేదా టైల్ వంటి మెటీరియల్ ఎంపికల ఆధారంగా ఫ్లోరింగ్ ఖర్చులలో మార్పులుంటాయి. చదరపు అడుగుకు రూ.50 నుంచి రూ.200 వరకు ఫ్లోరింగ్‌కు ఖర్చవుతుంది.పెయింటింగ్: ఇంటి పునర్నిర్మాణంలో పెయింటింగ్ కొత్త అందాలను తెస్తుంది. ఇంటీరియర్ వాల్ పెయింటింగ్ ఖర్చులు.. పెయింట్ నాణ్యత, లేబర్ ఛార్జీలపై ఆధారపడి ఉంటాయి. సగటు ధరలు చదరపు అడుగుకు రూ.30 నుంచి రూ.100 వరకు ఉంటాయి. 2-3 %దీఎఖ% ఇంటి కోసం ప్రతి 5 సంవత్సరాలకు దాదాపు రూ.50-75 వేల వరకు ఖర్చవుతుంది.ప్లంబింగ్: ప్లంబింగ్ అప్‌గ్రేడ్‌లలో పైపులు లేదా ఫిక్చర్లు మార్చడం కూడా ఉండవచ్చు. సగటు ఖర్చులు చదరపు అడుగుకు రూ.60-150 మధ్య ఉంటాయి.ఎలక్ట్రికల్ వర్క్: విద్యుత్ వైరింగ్ లేదా సరిగ్గా పనిచేయని విద్యుత్ వ్యవస్థలు భద్రతాపరంగా ప్రమాదం మాత్రమే కాకుండా అధిక విద్యుత్ బిల్లులకు దారితీయవచ్చు. ఎలక్ట్రికల్ అవుట్‌లెట్స్, వైరింగ్, ఎయిర్ ఎండిషనర్లు, వాటర్ హీటర్ల వంటి ఉపకరణాలకు రెగ్యులర్ సర్వీసింగ్ తప్పనిసరి. పాత/పాడైపోయిన వైరింగ్‌ను మార్చుకోవడమే మంచిది. ఎలక్ట్రికల్ విభాగ మార్పుల్లో కొత్త అవుట్‌లెట్స్, స్విచ్‌లను రీవైరింగ్ చేయడం లేదా ఇన్‌స్టాల్ చేయడం ఉంటుంది. చదరపు అడుగుకు రూ.40-120 వరకు ఖర్చవుతుంది.ఇంటీరియర్: ప్లాస్టరింగ్, వాల్ పేపర్ లేదా ప్యానలింగ్ వంటి ఇంటీరియర్ వాల్ పునరుద్ధరణ ఖర్చు చదరపు అడగుకు రూ.40-100 వరకు అవుతుంది.వంటగది పునరుద్ధరణప్రతి ఇంటిలో వంట గది చాలా కీలకమైంది. కుటుంబంలో ప్రతి ఒక్కరూ శుభ్రమైన ఆహారాన్ని పొందేది ఇక్కడ నుంచే. కాబట్టి, దీని గురించి ప్రతి ఇంటి యజమాని ఎక్కువ దృష్టి పెట్టాల్సిందే. వంట గదిలో మార్పులు, అప్‌గ్రేడ్ చేయడంపై దృష్టి పెట్టి సౌకర్యవంతంగా తీర్చిదిద్దవచ్చు. ఈ గది పునర్నిర్మాణంలో క్యాబినెట్‌లు, కౌంటర్ టాప్‌లు, ఉపకరణాలు, గది ఫ్లోరింగ్‌ను మార్చడం ఉండొచ్చు. ఇలాంటి మార్పులు చేయడం వల్ల గది శుభ్రతతో పాటు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి. వంటగది పునరుద్ధరణ సంబంధించి క్యాబినెట్స్, కౌంటర్‌టాప్స్, ఉపకరణాలు మొదలైన వాటి మెటీరియల్ ఎంపికల ఆధారంగా ఖర్చులు మారవచ్చు. చదరపు అడుగుకు రూ.500-1000 వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది.బాత్రూం పునరుద్ధరణబాత్రూం పునరుద్ధరణ కూడా ఇంటిలో ఉండే సభ్యులకు అదనపు సౌలభ్యాన్ని కలిగిస్తుంది. అవసరాలరీత్యా అనువైన కమోడ్‌ను అమర్చుకోవడం చాలా మేలు. బాత్రూంలో ఫ్లోరింగ్ చాలా కీలకమైంది. ప్రతి ఇంటిలో బాత్రూం ఫ్లోరింగ్‌లోనే ఎక్కువ రిపేర్లు వస్తుంటాయి. నీళ్లు లీకయ్యేది ఇక్కడ నుంచే జరుగుతుంది. ప్రతి 5-10 సంవత్సరాలకు ఒకసారి బాత్రూంలో ఫ్లోరింగ్‌లో రిపేర్లు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లో ఉండేవారు ఇలాంటి బాత్రూం ఫ్లోరింగ్ సమస్యల మీద అధికంగా దృష్టి పెట్టాలి. ఇలాంటి రిపేర్లను ఆలస్యం చేస్తే, మీ ఫ్లాట్ పాడవడంతో పాటు కింద ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ కూడా పాడవుతుంది. బాత్రూం ఫ్లోరింగ్ మైనర్ రిపేర్లను అలక్ష్యం చేస్తే స్లాబ్ కూడా దెబ్బతిని, అపార్ట్‌మెంట్ మొత్తం పాడవుతుంది. కాబట్టి, ప్రతి ఇంటి యాజమాని బాత్రూం పునరుద్ధరణ, రిపేర్ మీద ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి. బాత్‌రూంలో టైలింగ్ వర్క్, ప్లంబింగ్ అప్‌గ్రేడ్‌లు కీలకమైనవి.



# ఫామ్‌లో లేడన్నారు.. కానీ పెద్ద మ్యాచ్‌లో సత్తా చాటాడు.. కోహ్లీపై రిజ్వాన్ ప్రశంసలు

ఛాంపియన్స్ ట్రోఫీ (లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ఫలితంతో భారత్ దాదాపు సెమీస్ బెర్తు ఖరారు చేసుకోగా.. పాక్ ఇంటిముఖం పట్టినట్లే. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న విరాట్ కోహ్లీ ((100లి) మేటి ఇన్నింగ్స్ ఆడి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. కోహ్లీ చక్కని కవర్‌డ్రైవ్ షాట్లతో అలరించాడు. దీంతో విరాట్‌పై మాజీ భారత ఆటగాళ్లతోపాటు ఇతర దేశాల మాజీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత్‌తో మ్యాచ్ ముగిసిన అనంతరం పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ఈసందర్భంగా కోహ్లీ ఆడిన తీరును మెచ్చుకున్నాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి ఎంతో ప్రయత్నించామని.. కానీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను తమ నుంచి లాగేసుకున్నాడని పేర్కొన్నాడు.

'విరాట్ కోహ్లీ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం. కానీ, సునాయాసంగా పరుగులు రాబట్టి మా నుంచి మ్యాచ్‌ని లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే. కోహ్లీ ఫామ్‌లో లేడని అందరూ అన్నారు. కానీ, పెద్ద మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు' అని రిజ్వాన్ వివరించాడు.

మాకు ఆశ్చర్యంగా అనిపించలేదు: రోహిత్

'కోహ్లీ భారత్‌కు ప్రాతినిధ్యం వహించడాన్ని ఇష్టపడతాడు. ముఖ్యంగా అతను జట్టు కోసం ఆడాలని కోరుకుంటాడు. ఎప్పుడూ తన అత్యుత్తమ ఆటను ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాడు. కీలక సమయంలో తనలోని నైపుణ్యాలను మరింత మెరుగ్గా ప్రదర్శిస్తాడు. పాక్‌పై కోహ్లీ భారీ ఇన్నింగ్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నవారిలో ఒక్కరూ కూడా ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే ఎన్నో సంవత్సరాలుగా జట్టు కోసం అతడేం చేస్తున్నాడో మనందరికీ తెలుసు. కోహ్లీ తనదైన స్టైల్‌లో మ్యాచ్‌ను ముగించడం బాగుంది' అని భారత కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు.

# కట్టుదిట్టంగా న్యూజిలాండ్ బౌలింగ్.. 200 దాటిన బంగ్లా స్కోర్

రావల్పిండి: ఛాంపియన్స్ ట్రోఫీలో చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ కష్టపడుతోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా జట్టు 44 ఓవర్లు ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ 77(110) మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ పెద్దగా రాణించలేదు. ప్రస్తుతం జాకర్ అలీ 30(46), తాస్కిన్ అహ్మద్ 0(2) పరుగులతో క్రీజులో ఉన్నారు. న్యూజిలాండ్ బౌలర్లలో మైఖేల్ బ్రేస్‌వెల్ నాలుగు వికెట్లు తీయగా, విలియం రెండు, మాట్ హెన్రీ ఒక వికెట్ తీశారు.



# స్పిన్ బలహీనతను కింగ్ ఛేదించాడిలా..

విరాట్ కోహ్లీ ఇటీవల కాలంలో స్పిన్నర్లకు తరచూ వికెట్లు సమర్పించుకోవడం ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేసింది. గత ఆరు మ్యాచ్‌ల్లో ఐదుసార్లు రిస్ట్ స్పిన్నర్లకే వికెట్లు సమర్పించుకొన్నాడు. ఈ బలహీనతను అధిగమించేందుకు కింగ్ తన టెక్నిక్‌ను మెరుగుపర్చుకోవడంతో పాటు.. తీవ్రస్థాయిలో శ్రమించాడు. ఈ టోర్నమెంట్‌లో అతడి బ్యాటింగ్ శైలిలో మార్పు స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా ఫుట్‌వర్క్, స్వీప్ షాట్లలో మరింత పరిణతి కనిపిస్తోంది.

తాజాగా పాక్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా నెట్స్ సెషన్‌కు అతడు దాదాపు రెండు గంటల ముందే చేరుకొన్నాడు. ముఖ్యంగా స్థానిక స్పిన్నర్లను పిలిపించుకొని సుదీర్ఘ సమయం ప్రాక్టీస్ చేశాడు. ముఖ్యంగా స్వీప్ షాట్ కొట్టడంపై దృష్టిపెట్టాడు. దీంతోపాటు క్రీజ్ లోపలికి వెళ్లి ఆడుతూ బ్యాక్‌ఫుట్ గేమ్‌కు పదునుపెట్టాడు.

దీనిపై స్టార్‌స్పోర్ట్స్‌లో మాజీ ఆటగాడు ఆకాశ్‌చోప్రా మాట్లాడుతూ.. "కొన్ని షాట్లు ఆడటంలో, రిస్ట్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో కోహ్లీ సమస్యలను ఎదుర్కొంటున్నాడు. ఈవిషయాన్ని అతడు కూడా గ్రహించాడు. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో అబ్రార్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుందని అతడికి తెలుసు. అందుకే



స్లాగ్ స్వీప్, స్వీప్, బ్యాక్‌ఫుట్‌లో కట్స్ ఆడటంపై ఎక్కువ దృష్టిపెట్టాడు. ఇక దుబాయ్‌లో పిచ్ ఎలా స్పందిస్తోందో అతడికి తెలుసు" అని పేర్కొన్నాడు.

మ్యాచ్‌లో 14వ ఓవర్‌లో అబ్రార్ అహ్మద్ బౌలింగ్‌కు రావడంతో కోహ్లీ అప్రమత్తమయ్యాడు. సింగిల్స్‌తో మొదలుపెట్టాడు. ఆ తర్వాత కొన్ని డాట్‌బాల్స్ ఆడినా.. మంచి ఫుట్‌వర్క్‌తో మ్యాచ్ చివరివరకు అతడిని ఎదుర్కొన్నాడు. సింగిల్స్, డబుల్స్‌తో భారీ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. అవసరమైనప్పుడు సీమర్ల నుంచి బౌండరీలు రాబట్టాడు.



# వన్డేల్లో తొలి 'డబుల్'.. సచిన్ రికార్డుకు 15 ఏళ్లు

సచిన్ తెందూల్కర్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రీజులో కుదురుకున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటం లిటిల్ మాస్టర్ నైజం. గ్రౌండ్ ఏదైనా, ఏ టీమ్ అయినా సచిన్ పరుగుల వరద పారించేవాడు. సచిన్ తన సుదీర్ఘ కెరీర్‌లో అద్భుతమైన ఆటతీరుతో ఎన్నోరికార్డులు నెలకొల్పాడు. అందులో ఒక రికార్డు మాత్రం ప్రత్యేకమైనది అని చెప్పొచ్చు. అదే వన్డేల్లో డబుల్ సెంచరీ. సాధారణంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో సెంచరీ చేస్తేనే గొప్పగా భావిస్తారు. అలాంటిది సచిన్ ఏకంగా డబుల్ సెంచరీ బాదేసి క్రీడాలోకాన్ని ఆశ్చర్యానికి గురిచేశాడు. అప్పటికి సచిన్ వయసు 36 ఏళ్ల 10 నెలలు.

వన్డేల్లో తొలి 'డబుల్'

2010, ఫిబ్రవరి 24.. భారత్, సౌతాఫ్రికా మధ్య గ్వాలియర్‌లో రెండో వన్డే జరిగింది. ఈ మ్యాచ్‌లో సచిన్ (200లిబీ 147 బంతుల్లో 25 ఫోర్లు, 3 సిక్సులు) ద్వి శతకం బాదేసి అజేయంగా నిలిచాడు. ఈ మేటి ఇన్నింగ్స్‌తో వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు మాస్టర్ బ్లాస్టర్. తర్వాత చాలామంది ఈ ఫీట్‌ను సాధించినా సచిన్ డబుల్ సెంచరీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది. సచిన్ డబుల్ సెంచరీకితోడు దినేశ్ కార్తిక్ (79), ధోనీ (68) రాణించడంతో టీమ్ఇండియా 50 ఓవర్లలో 401/3 భారీ స్కోరు చేసింది. అనంతరం సఫారీలు 42.5 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటయ్యారు. డివిలియర్స్ (114) ఒక్కడే పోరాడాడు. సచిన్ 24 ఏళ్ల కెరీర్‌లో 200 టెస్టులు ఆడి 15,921 పరుగులు చేశాడు. 463 వన్డేల్లో 18,425 రన్స్ చేశాడు. వన్డేలు, టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసింది సచినే.





# కోహ్లీ సూపర్ సెంచరీ.. అనుష్క శర్మ రియాక్షన్ ఇదే..

ఛాంపియన్స్ ట్రోఫీ (లో దాయాది పాకిస్థాన్‌ను భారత్ మట్టికరిపించింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో నెగ్గి సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది. ముఖ్యంగా గత కొంతకాలంగా ఫామ్ లేమితో విమర్శలు ఎదుర్కొంటున్న స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (నిన్నటి మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో శతకం సాధించడంతో అభిమానులు జోష్‌లో ఉన్నారు. కింగ్ సెంచరీపై ఆనందం వ్యక్తంచేస్తూ అతడి సతీమణి, నటి అనుష్క శర్మ ఇన్‌స్టా స్టోరీస్‌లో ఫొటో పంచుకుంది.

ఈ మ్యాచ్‌ను ఇంటినుంచి వీక్షించిన అనుష్క.. టీవీలో విరాట్ సెంచరీ సంబరాల ఫొటో తీసి షేర్ చేసింది. దానికి లవ్, హైఫై ఎమోజీలను జత చేసి తన ఆనందాన్ని పంచుకుంది. అంతకుముందు శతకం సాధించడంతో కోహ్లీ తన మెడలోని గొలుసుకున్న వెడ్డింగ్ రింగ్‌ను ముద్దాడాడు. అనుష్కకు సందేశమిచ్చేలా కెమెరాకు విజయసంకేతం చూపించాడు. ప్రస్తుతం అనుష్క పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారిందిు.

విరాట్ కోహ్లీ జిందాబాద్.. నిన్ను చూసి వేమంతా గర్వపడుతున్నాం – ప్రముఖ రచయిత జావెద్ అక్తర్

పాకిస్థాన్‌పై బ్యాటింగ్‌ను విరాట్ ఎంతగానే ఇష్టపడుతాడు. నిజమైన హీరో – మహమ్మద్ కైఫ్

భారత్‌కు ఊహించిన విజయం. బ్యాట్‌తో, బంతితో నాణ్యమైన ప్రదర్శన చేసిన ఉన్నతమైన జట్టు మనది. కోహ్లీ, గిల్, శ్రేయస్ ఇన్నింగ్స్, మన బౌలింగ్ దళం అద్భుతం – సౌరభ్ గంగూలీ

ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన మ్యాచ్‌కు తగిన ముగింపు. గొప్ప నాకౌట్. వెల్‌డన్ టీమ్ఇండియా. కోహ్లీ, శ్రేయస్, గిల్ సూపర్ ఇన్నింగ్స్ ఆడారు. బౌలర్లు కుల్‌దీప్, హార్దిక్ అద్భుతంగా బంతులేశారు – సచిన్ తెందూల్కర్



# కివీస్.. సెమీస్ బెర్తులను తేల్చేస్తుందా?

రావల్పిండి: సెమీఫైనల్‌పై కన్నేసిన న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీలో సోమవారం బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన కివీస్.. రెట్టించిన విశ్వాసంతో ఉంది. మంచి రన్‌రేట్ (1.200) కూడా కలిగి ఉన్న ఆ జట్టు గ్రూప్–ఎలో ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. మరోవైపు బంగ్లాదేశ్‌ది చావో రేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి. తొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓడిన ఆ జట్టు, గ్రూపులో మూడో స్థానంలో ఉంది. బలంగా ఉన్న కివీస్‌ను అడ్డుకోవడం బంగ్లాదేశ్‌కు సవాలే. అయితే గత ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను బంగ్లా ఓడించింది. ఈ మ్యాచ్‌తో గ్రూప్–ఎలో సెమీస్ బెర్తులు తేలిపోయే అవకాశముంది. న్యూజిలాండ్ గెలిస్తే.. ఆ జట్టుతో పాటు భారత్ కూడా ముందంజ వేస్తుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నిష్క్రమణ ఖరారవుతుంది. కివీస్ ఓడితేనే పాక్, బంగ్లా రేసులో ఉంటాయి.

# రెండు మ్యాచ్‌ల్లో ఓడినా పాకిస్థాన్‌కు ఇంకా సెమీస్ అవకాశాలు.. ఎలాగంటే?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025)లో ఆతిథ్య పాకిస్థాన్ జట్టు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడి సెమీస్ రేసులో చాలా వెనకబడి పోయింది.

# పుచ్చకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా వీటిని వెంటనే తినొద్దు

పుచ్చకాయ ఓ సమ్మర్ ఫ్రూట్. వేసవిలో పుచ్చకాయ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశాలు ఎక్కువ కాబట్టి. నీటి శాతం ఎక్కువ ఉండే పుచ్చకాయ తినడం వల్ల హైడ్రేటెడ్ గా ఉండొచ్చు. అలాగే ఇందులోని పోషకాలు వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను నివారిస్తాయి. పుచ్చకాయ ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిందే. ఇందులోని పోషకాలు, విటమిన్లు ఆరోగ్యాన్ని కాపాడతాయి. అయితే పుచ్చకాయ తిన్న తర్వాత కొన్ని ఆహార పదార్థాలను ఎట్టిపరిస్థితుల్లో తినొద్దని పోషకాహార నిపుణులు సూచిన్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.



పాలు: పుచ్చకాయ తిన్న తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ పాలు తాగొద్దు. వాటర్‌మిలన్ తిన్నాక పాలు తాగితే ఆరోగ్య సమస్యలు వస్తాయి. పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అనంతరం పాలు తాగడం వల్ల ప్రతి చర్య జరుగుతుంది. దీని వల్ల జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత పాలు తాగొద్దని వైద్యులు సూచిస్తారు.

ప్రోటీన్ ఆహారాలు: ప్రోటీన్ ఫుడ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే పుచ్చకాయ తిన్న తర్వాత ఎప్పుడు కూడా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినొద్దు. పుచ్చకాయలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అదనంగా ప్రోటీన్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అధిక ప్రోటీన్లు జీర్ణ సమస్యలకు దారి తీస్తాయి. స్టమక్ అప్సెట్ అవుతుంది.

గుడ్డు: పుచ్చకాయ తిన్న తర్వాత కోడి గుడ్లు తినొద్దని సూచిస్తారు వైద్యులు. ఇలా తినడం వల్ల జీర్ణక్రియ ప్రభావితం అవుతుంది. గుడ్లలో ప్రోటీన్లు మాత్రమే కాకుండా ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ప్రతిచర్య వల్ల జీర్ణక్రియ సమస్యలు వస్తాయి. ఇది మలబద్ధకానికి దారి తీస్తుంది. పుచ్చకాయ తిన్న 30 నిమిషాల వరకు గుడ్లు తినొద్దు. ఇలాంటి పనుల వల్లే నిద్ర పట్టదు, అవేంటో తెలుసుకుని, చేయడం ఆపండి

# ఈ ఫైబర్, ప్రొటీన్ రిచ్ పప్పు తింటే.. త్వరగా బరువు తగ్గుతారు..!

అధిక బరువు కారణంగా చాలా మంది ఇబ్బంది పడుతూ ఉంటారు. బరువు తగ్గాలనుకునేవారు వారి డైట్‌లో ఎర్ర పప్పు చేర్చుకుంటే మంచిదని ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ అన్నారు.

అధిక బరువు ఎలా పెరుగుతారో తెలుసా

: కొంతమంది బరువు తగ్గడానికి రకరకాలుగా ప్రయత్నిస్తూ ఉంటారు. జిమ్‌లో చెమ చిందిస్తారు, డైటింగ్ ప్లాన్, యోగా, రన్నింగ్, స్విమ్మింగ్ లాంటివి ప్రయత్నిస్తూ బరువు తగ్గాలనుకుంటారు. వెయిట్ లాస్ అవ్వడానికి వ్యాయామం తప్పనిసరి అనడంలో సందేహం లేదు, దానితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా ముఖ్యం. వెయిట్ లాస్ అవ్వాలనుకునే వారికి ఎర్ర పప్పు (మసూర్ దాల్) బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు చెబుతున్నారు. ఎర్ర పప్పులో ప్రొటీన్‌తో పాటు అవసరమైన విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయని ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ అన్నారు. ఇవి బరువు తగ్గాలనుకునేవారికి మేలు చేస్తాయని అన్నారు. ఈ పప్పులో ఎక్కువ మొత్తంలో ఫైబర్, కొవ్వు, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయని అన్నారు.

బరువు తగ్గడానికి ఎర్ర పప్పు బెస్ట్ ఆప్షన్ అని శిఖా అగర్వాల్ సూచిస్తున్నారు. దీనిలో కొవ్వు, కార్బోహైడ్రేట్ల కంటెంట్ తక్కువగా ఉంటుంది. దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ కడుపును నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరస్తుంది. ఫైబర్ రక్తంలోని చక్కెర స్థాయిలు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. ఇది బరువు తగ్గాలనుకునేవారికి మంచిది.



ప్రొటీన్ మెండుగా ఉంటుంది..

బరువు తగ్గాలనుకునే వారికి ప్రొటీన్ చాలా ముఖ్యం. మీరు శాఖాహారులైతే, మసూర్ దాల్ మీకు మంచి ఎంపిక. ఒక కప్పు పప్పులో 10 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఈ పప్పు మన ఆహారంలో తీసుకోవడం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఫలితంగా ఆహార కోరికలను అదుపు చేసుకొని బరువు తగ్గుతాం.

ఫైబర్ రిచ్..

ఎర్ర పప్పు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఊబకాయం తగ్గుతుంది. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపును నిండుగా ఉంచి, అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీంతో మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

ఈ లాభాలు ఉంటాయి..

ఈ పప్పులో శరీరానికి అవసరమైన పోషకాలతో పాటు.. యాంటీఆక్సిడెంట్, యాంటీకార్సినోజెనిక్, హైపోలిపిడెమిక్, యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. ఇది తరచుగా తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది, క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చు, గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఎలా తీసుకోవాలి..?

ఎర్ర పప్పుతో కూర, కబాబ్స్, దాల్ బిర్యానీ, పప్పు-బియ్యం క్యాస్రోల్ వంటి టేస్టీ టేస్టీ వెరైటీలు చేసుకుని హ్యాపీగా బరువు తగ్గొచ్చు. ఈ పప్పు వండే ముందు కనీసం 4-5 గంటలు నానబెట్టాలని శిఖా అగర్వాల్ అన్నారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శరీరంలోని మురికిని బయటకు పంపి, పొట్టను తగ్గించే బొప్పాయి

ప్రస్తుత కాలంలో చాలా మంది సెడెంటరీ లైఫ్ స్టైల్ వల్ల బెల్లీ ఫ్యాట్ , ఒబేసిటీతో బాధపడుతున్నారు. ఈ అధిక బరువును తగ్గించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అందులోనూ డైటింగ్ అనేది శరీర బరువును తగ్గించుకోవడానికి ప్రజల్లో అనుసరిస్తున్న చర్య. బరువు తగ్గడానికి ఇంటర్నెట్‌లో చాలా డైట్‌లు అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఆశించిన ఫలితాలు ఇస్తాయని చెప్పలేం. అలాగే, ప్రతి ఒక్కరి శరీర రకం ఒక్కో విధంగా ఉంటుంది కాబట్టి, మనకు సరైన ఆహారం కోసం సరైన పోషకాహార నిపుణుడిని సంప్రదించాలి. బొప్పాయి డైట్ అనేది బరువు తగ్గడంలో సహాయపడే ఆహారం.



పుచ్చకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా వీటిని వెంటనే తినొద్దు బొప్పాయి బొప్పాయి ఏడాది పొడవునా లభించే పండు. రోజూ బొప్పాయి తినడం చాలా మంచిదని మీరు చాలా కథనాల్లో చదివారు. ఎందుకంటే బొప్పాయిలో యాంటీఆక్సిడెంట్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి మరియు కేలరీలు తక్కువగా ఉంటాయి. మరియు ఈ పండులోని ఎంజైమ్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. అందుకే బరువు తగ్గడంలో బొప్పాయి ఎంతగానో సహకరిస్తుంది. ఇలాంటి పనుల వల్లే నిద్ర పట్టదు, అవేంటో తెలుసుకుని, చేయడం ఆపండి బొప్పాయిలో పోషకాలు బొప్పాయి, నారింజ పండు, 90% నీటి కంటెంట్ కలిగి ఉంటుంది. అదే సమయంలో, ఇందులో విటమిన్ సి మరియు బీటా కెరోటిన్ కూడా ఉంటాయి. బొప్పాయిలో ఫోలిక్ యాసిడ్ మరియు విటమిన్ ఇ, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్, కరిగే ఫైబర్, ఆల్కలాయిడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. చాలా పోషకాలను కలిగి ఉన్న బొప్పాయి, వివిధ జీర్ణ సమస్యలను నయం చేస్తుంది, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది, శరీరంపై దాడి చేసే అనేక వ్యాధులను నివారిస్తుంది, ఊబకాయం మరియు నీటి నిలుపుదలతో పోరాడటానికి సహాయపడుతుంది. బొప్పాయి డైట్ అంటే ఏమిటి? బొప్పాయి యొక్క బరువు తగ్గించే ప్రయోజనాలు దాని క్లెన్సింగ్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల వల్ల జీర్ణ సమస్యలను నివారిస్తాయి. బొప్పాయి డైట్‌ని కొన్ని రోజులు పాటిస్తే, అది శరీరంలోని టాక్సిన్‌లను బయటకు పంపి, జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఈ పండ్లు, కూరగాయలు మరియు మసాలాలు తినండి మరియు మీ దగ్గరికి ఏ వ్యాధి రాకుండా చూస్తారు! కానీ బొప్పాయి డైట్ ఎక్కువ కాలం అనుసరించాల్సిన పని కాదు. ఈ ఆహారాన్ని 5 రోజుల కంటే ఎక్కువ పాటించకూడదు. ఈ డైట్ 5 రోజులు పాటిస్తే త్వరగా 2 కేజీల బరువు తగ్గడంతోపాటు కాలేయం, కిడ్నీ వంటి ముఖ్యమైన అవయవాల్లోని టాక్సిన్స్ తొలగిపోయి పొత్తికడుపులో కొవ్వు తగ్గుతుంది. మొదటి రెండు రోజులు బొప్పాయి ఆహారంలో మొదటి రెండు రోజులు కష్టతరమైనవి మరియు ముఖ్యమైనవి. ఎందుకంటే మొదటి రెండు రోజులు శరీరాన్ని శుభ్రపరచుకోవడంపై దృష్టి పెడుతుంది. ఈ రోజుల్లో మీకు కావలసినంత బొప్పాయి తినడం మరియు చాలా నీరు లేదా స్మూతీస్ త్రాగడం మాత్రమే అనుమతించబడుతుంది.

# హైపోథైరాయిడ్ పేషెంట్స్ బరువు తగ్గాలంటే.. ఈ సూప్ తాగండి..!

థైరాయిడ్ మన శరీరంలో అనేక విధులకు సహాయపడే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. థైరాక్సిన్ తక్కువగా విడుదల అయితే హైపోథైరాయిడ్‌కు దారి తీస్తుంది. దీని కారణంగా బరువు పెరగడం, అలసట, నెలసరి క్రమం తప్పడం వంటి లక్షణాలు ఎదురవుతుయి. వీటిని నయం చేయండి, బరువును కంట్రోల్‌లో ఉంచే ఎఫెక్టివ్ సూప్‌ను ప్రముఖ డైటీషియన్ మన్‌ప్రీత్ మనతో పంచుకున్నారు.

: థైరాయిడ్ అనేది గొంతులో ఉండే ఒక గ్రంథి. ఇది శరీరంలో అనేక విధులకు అవసరమైన కొన్ని హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి టి3, టి4 అనే రెండు హార్మోన్లను విడుదల చేస్తుంది. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ.. ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మన్ ఎఫెక్ట్ ఉంటుంది. థైరాయిడ్ సమస్య.. హైపోథైరాయిడ్, హైపర్ థైరాయిడ్‌గా ఉంటుంది. థైరాక్సిన్ తక్కువగా విడుదల అయితే.. హైపోథైరాయిడ్‌గా, థైరాక్సిన్ అధికంగా ఉంటే హైపర్ థైరాయిడ్ అని పిలుస్తాం. ఈ మార్పుల కారణంగా.. జీవక్రియ పనితీరు నెమ్మదిగా ఉంటుంది.. దీని కారణంగా బరువు పెరుగుతారు. శరీర ఉష్ణోగ్రత, కేలరీలను బర్న్ చేసే రేటును ప్రభావితం అవుతుంది. దీంతో హైపోథైరాయిడిజం పేషెంట్స్ త్వరగా అలసిపోతూ ఉంటారు, సులభంగా బరువు పెరుగుతారు. వీటితో పాటు.. మలబద్ధకం, పొడి చర్మం, విపరీతమైన ఒళ్లు నొప్పులు, నెలసరి క్రమం తప్పడం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. హైపోథారాయిడిజంను కంట్రోల్‌లో ఉంచడానికి, ఈ లక్షణాలు తగ్గించే మ్యాజికల్ సూప్ రెసిపీని ప్రముఖ డైటీషియన్ మన్‌ప్రీత్ మనతో పంచుకున్నారు. ఈ సూప్‌లో ఉండే.. 5 సూక్ష్మపోషకాలు.. థైరాయిడ్ లక్షణాలను తగ్గిస్తాయని అన్నారు.

ప్రకారం, విటమిన్లు, మినరల్స్ మన





శరీరానికి తక్కువ మొత్తంలో అవసరమైన సూక్ష్మపోషకాలు. ఈ పోషకాలు థైరాయిడ్ హార్మోన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఈ సూప్‌లో విటమిన్ ఎ, అయోడిన్, ఐరన్, జింక్, సెలీనియం వెంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని డైటీషియన్ మన్‌ప్రీత్ అన్నారు. ఇవి హైపోథైరాయిడిజమ్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి.

విటమిన్ ఎ, అయోడిన్, ఐరన్ లోపం కారణంగా.. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి తగ్గుతుంది. హైపోథైరాయిడిజంలో ఈ సూక్ష్మపోషకాల అధికంగా తీసుకోవడం వల్ల.. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి మెరుగుపడుతుందని అనేక పరిశోధనలు స్పష్టం చేశాయి.

జింక్, సెలీనియం..

గుమ్మడి గింజలలో జింక్, పొద్దుతిరుగుడు విత్తనాలలో సెలీనియం మెండుగా ఉంటాయి. ఈ రెండు మినరల్స్.. థైరాయిడ్ గ్రంధిని యాక్టివ్ చేస్తాయి. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిని మెరుగుపరచి.. బరువు తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి.

## దొండకాయ తింటే.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?

దొండకాయ పేరు వినగానే చాలా మంది ముఖం చిట్లించుకుంటారు. దీన్ని తినడానికి అంతగా ఇష్టపడరు. అయితే.. దొండకాయ వేపుడు, పచ్చడిని కొంతమంది చాలా ఇష్టంగా తింటూ ఉంటారు.



దొండకాయ ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే.. అసలు వదలిపెట్టరని నిపుణులు అంటున్నారు. దొండకాయలో ఫైబర్, విటమిన్--బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్--సి , క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మన ఆహారంలో దొండకాయ తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఈ స్టోరీలో చూద్దాం.

బ్లడ్ షుగర్ తగ్గిస్తుంది..

దొండకాయను ఆయుర్వేదంలో మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. దీనిలో యాంటీ-అడిపోజెనిక్ ఏజెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. దొండకాయ, దొండ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయని నిపుణులు చెబుతున్నారు. షుగర్ పేషెంట్స్ వారంలో ఒక రోజు దొండ కాయ తిన్నా, దొండ ఆకుల రసం తాగినా రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.?

జీవక్రియ మెరుగుపరుస్తుంది..

దొండకాయలో థయామిన్ ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్‌లను గ్లూకోజ్‌గా మార్చే పోషకం. ఇది శరీరంలో శక్తి స్థాయిలను ఎక్కువగా ఉంచుతుంది, జీవక్రియను నియంత్రిస్తుంది. దొండకాయలోని థయామిన్ రక్త ప్లాస్మాలోకి ప్రవేశిస్తుంది, ఇది మరింత శక్తిని ఉత్పత్తి చేస్తుంది. థయామిన్ ఎర్ర రక్త కణాల తయారీకి కూడా సహాయపడుతుంది. దొండకాయ కొన్ని జన్యుపరమైన వ్యాధులను కూడా నయం చేస్తుంది. దొండకాయలు తినడం వల్ల రక్తహీనత తగ్గుతుంది.

## డయాబెటిక్ పేషెంట్స్ రాత్రి పూట మిగిలిన చపాతీ.. బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..!

చాలా మంది రాత్రిపూట మిగిలిన చపాతీ, రోటీలను బయట పారేస్తూ ఉంటారు, లేకపోతే జుంతువులకు వేస్తూ ఉంటారు. రాత్రంతా నిల్వ ఉన్న చపాతీ, రోటీలను ఉదయం పూట తింటే ఆరోగ్యం పాడవుతుందని అనుకుంటూ ఉంటారు. కానీ రాత్రి పూట మిగిలిన రోటీ, చపాతీలను ఉదయం పూట తింటే ఆరోగ్యనికి ఎంతో మేలు జరుగుతుందని మీకు తెలుసా. రాత్రి మిగిలిన చపాతీలు ఉదయం పూట తింటే.. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

షుగర్ పేషెంట్స్ రాత్రి పూట మిగిలిన చపాతీలు ఉదయం పూట తింటే మంచిదని ఆయుర్వేద డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. ఇవి మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికీ మేలు చేస్తాయన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy